


www.voodayam.com

Estd :1999

# ఉదయం

ఆదివారం, నవంబర్ 30 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 280 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY

/VOODAYAM


Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




## భూ త్యాగాలు చేసిన

# రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం : చంద్రబాబు



### రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్ల ఏర్పాటు

- రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలి
- మీడియాతో సీఎం చంద్రబాబు ఇష్టాగోష్ఠి
- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి
- క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం
- రైతులతో త్రిసభ్య కమిటీ నిరంతరం సంప్రదింపులు

**అమరావతి, ఉదయం ప్రతినిధి**

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ''క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్రపరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది దబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయి. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించా. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.



## వందేభారత్ రైలులో వరంగల్‌కు కిషన్ రెడ్డి

**ఉదయం, వరంగల్**

వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శనివారం ఉదయం పరిశీలించారు. అందుకోసం ఆయన వందేభారత్ రైలులో హైదరాబాద్ నుంచి వరంగల్ చేరుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ క్యాంటీన్‌లో 'చాయ్ పే' చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కేంద్ర మంత్రికి పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు.

## కేసీఆర్ దీక్షా స్ఫూర్తితో పోరాటం

- తెలంగాణకు మొదటి నుంచి కాంగ్రెస్సే విలన్: కేటీఆర్



**ఉదయం, హైదరాబాద్**

కేసీఆర్ దీక్షా స్ఫూర్తితో తాము పోరాడుతున్నట్లు మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణకు మొదట్నుంచీ కాంగ్రెస్ విలన్ అని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. కేసీఆర్ పేరు లేకుండా ఒక్క ప్రసంగమైనా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావట్లేదని అంటున్నారు. గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్‌గానే ఉంటుంది. నాయకుడు ఎప్పటికైనా నాయకుడే. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే సంగతి తెలుస్తుంది. తెలంగాణ తల్లిని అవమానించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోంది. తెలంగాణ తల్లిని తీసి కాంగ్రెస్ తల్లిని పెట్టారు'' అని కేటీఆర్ మండిపడ్డారు.

## కేసులు పరిష్కారమయ్యే వరకు

# రైతులు ఓపిక పట్టాలి

- వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి 400 కేవీ లైన్లు
- కేంద్ర మంత్రి పెమ్మసాని
- జరీబు-మెట్ట భూములు, గ్రామ కంఠాలు, అసైన్డ్ లంక భూముల అంశంపై చర్చ
- 400 కేవీ, 200 కేవీ లైన్ల ఏర్పాటుకు టెండర్లకు పిలిచాం
- రైతుల హెల్త్ కార్డుల్లో మార్పులు, చేర్పులు అవకాశం కల్పిస్తాం
- అసైన్డ్ భూములపై అధ్యయనానికి రెవెన్యూ మంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీ

**ఉదయం, తుళ్లూరు**



రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం ముగిసింది. అమరావతి సీఆర్‌డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, సీఆర్‌డీఏ అధికారులు హాజరయ్యారు. జరీబు-మెట్ట భూములు, గ్రామ కంఠాలు, అసైన్డ్ లంక భూముల అంశంపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 38 వేల మందికి ఇంతకుముందు హెల్త్ కార్డులు ఇచ్చామని, 10 వేల మంది ఇప్పటికే లబ్ధి పొందారని మంత్రి పెమ్మసాని తెలిపారు. గ్రామాల్లో తిరిగి ఒక నెలలోగా పింఛన్లు, హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. 400 కేవీ, 200 కేవీ లైన్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. 400 కేవీ లైన్లు వచ్చే ఏడాది అక్టోబర్ 8 నాటికి పూర్తవుతాయన్నారు. '' ప్లాట్లకు సంబంధించి వీధి పోటు సమస్యపై రైతులు ఇబ్బంది పడుతున్నారు. అలా లేకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించాం. భూ సమీకరణకు రాని గ్రామాల్లో సేకరణ దిశగా ముందుకెళ్తున్నాం.

మిగతా 2లో

## స్వదేశానికి రప్పించేందుకు చర్యలు

- శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులు
- స్పందించిన మంత్రి లోకేశ్



**ఉదయం, అమరావతి**

దిత్వా తుపాను కారణంగా శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులను స్వదేశానికి రప్పించేందుకు మంత్రి లోకేశ్ చర్యలు తీసుకున్నారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణమే సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సాయాన్ని అందించాలన్నారు. తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ ప్రాంతాలకు చెందిన 25 మంది తెలుగు పర్యాటకులు ఏడు రోజుల పర్యటన నిమిత్తం శ్రీలంకకు వెళ్లారు. తుపాను కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. తమను భారత్‌కు తీసుకురావాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. విమానాలూ రద్దయ్యాయని వారి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు ప్రజల విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ స్పందించారు. త్వరితగతిన భారత్‌కు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈమేరకు తన కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశారు.



## కల్తీ నెయ్యి కేసు


# వేగవంతం

- మరో 11 మందిని నిందితులుగా చేర్చిన సిట్

**ఉదయం, తిరుమల**

తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

## గంటకు 7కి.మీ వేగంతో కదులుతున్న దిత్వా తుపాను




## డీకే, సిద్ధరామయ్య బ్రేక్‌ఫాస్ట్

గందరగోళానికి తెర



## సిఎస్ విజయానంద్ పదవీ కాలం మరో 3 నెలలు పొడిగింపు

**అమరావతి, ఉదయం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా 2026 ఫిబ్రవరి 28 వరకూ పొడిగించేందుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాస్తవానికి ఈనెల 30న సిఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా డిశంబరు 1నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) ఈమేరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్రప్రభుత్వానికి తెలియజేసింది.

## తుపానుపై హోం మంత్రి సమీక్ష

**ఉదయం, అమరావతి**

'దిత్వా' తుపాను హెచ్చరికల నేపథ్యంలో విపత్తుల ప్రతిస్పందన సంస్థ కార్యాలయంలో హోం మంత్రి అనిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. తుపాను తీవ్రతను అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలన్నారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి.. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. సహాయక చర్యల కోసం ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను పంపించాలని ఆదేశించారు. రేపు, ఎల్లుండి దక్షిణ కోస్తా జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్ష సూచన ఉందని అధికారులు వివరించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రజలకు తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అలర్ట్‌గా ఉండాలని సూచించారు.




## కువైట్‌లో గుండెపోటుతో వైఎస్సార్ కడప జిల్లా వాసి మృతి




వైఎస్సార్ కడప జిల్లా వాసి కువైట్‌లో గుండెపోటుతో మృతి చెందారు. పోరుమామిళ్ల మండలం పెద్ద ఎర్రసాల గ్రామానికి చెందిన సూరే సుబ్బయ్య శుక్రవారం రాత్రి గుండె పోటుతో అతడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఐదుగురిని బలి తీసుకున్న

# రోడ్డు ప్రమాదం

కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



**ఉదయం, ఎమ్మిగనూరు**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కోటేకల్ వద్ద రెండు కార్లు ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆదోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను కర్ణాటకలోని కోలార్ జిల్లా చిక్కహోసహళ్లి చెందిన వెంకటేశ్ (76), మీనాక్షి (32), సతీశ్ (34), బనిత్ (5), రుత్విక్ (4)గా గుర్తించారు. చిక్కహోసహళ్లి చెందిన ఏడుగురు.. కారులో మంత్రాలయం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి వైద్య సాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు ఘటనాస్థలికి వెళ్లారు. ప్రమాద స్థలిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా పరిశీలించారు. మృతుల వివరాలను తెలుసుకున్నారు.

## కోరుకొండ నుంచి

# వైస్ అడ్మిరల్ స్థాయికి

**ఉదయం, విశాఖపట్నం**



63 ఏళ్ల కోరుకొండ సైనిక్ స్కూల్ చరిత్రలో ఈ పాఠశాల నుంచి వైస్ అడ్మిరల్ స్థాయికి చేరుకున్న మొదటి వ్యక్తి ఎంఎస్ పవార్ కాగా.. రెండో వ్యక్తిగా కె. శ్రీనివాస్ నిలిచారు. ఈ పాఠశాల నుంచి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది త్రివిధ దళాల్లో కీలక హోదాలకు చేరుకున్నారు.

వైస్ అడ్మిరల్ కుదరవల్లి శ్రీనివాస్ ఇటీవలే విశాఖపట్నం నేవల్ ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. నౌకాదళంలో అత్యంత కీలక స్థానంలో ఉన్న ఆయన కోరుకొండ సైనిక్ స్కూల్ పూర్వ విద్యార్థి. సాంకేతిక నైపుణ్యాలతోపాటు అంకితభావం, నాయకత్వ లక్షణాలు ఆయన్ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి. నౌకాదళంలో అనేక కీలక హోదాల్లో సేవలందిస్తోన్న ఆయన తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలుస్తున్నారు. కృష్ణా జిల్లాలోని నిమ్మకూరులో 1968లో శ్రీనివాస్ జన్మించారు. చిన్నతనంలో అతడి ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు పూర్ణానంద దాస్, తల్లి రత్నకుమారి.. 1979లో కోరుకొండ సైనిక్ పాఠశాలలో ఆరో తరగతిలో చేర్పించారు. ఎనిమిదో తరగతిలో ఉన్నప్పుడే ఉత్తరకాశీలోని నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ లో బేసిక్ మౌంటినీరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తిచేశారు. 1985లో స్కూల్ కెప్టెన్ అయిన శ్రీనివాస్.. ఆ మరుసటి ఏడాది ప్రతిష్ఠాత్మక నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఖడక్వాస్లాలో క్యాడెట్‌గా చేరారు. లోనావాలాలోని ఐఎన్ఎస్ శివాజీలో ఉన్న నౌకాదళ కాలేజీ నుంచి మెరైన్ ఇంజినీరింగ్‌లో బీ.టెక్ పూర్తిచేశారు. సుదీర్ఘ అనుభవం..ఐఎన్ఎస్ విరాట్‌తో పాటు ఆఫ్‌షోర్‌లో అనేక సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో శ్రీనివాస్ సేవలందించారు. వైమానిక వాహక నౌక, ప్రొపల్షన్ సిస్టమ్‌లలో ఆయనకు విశేష అనుభవం ఉంది. ఈ క్రమంలోనే ప్రతిష్ఠాత్మక విక్రమాదిత్య ప్రాజెక్టు కోసం ఆయన్ను రష్యాకు పంపించారు. అంతేకాదు తాను ఇంజినీరింగ్ చదివిన ఐఎన్ఎస్ శివాజీ కమాండ్ బాధ్యతలు స్వీకరించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యుత్తమ పనితీరు, నౌకాదళంలో ఆయన సేవలకు గుర్తింపుగా 2022లో రియర్ అడ్మిరల్ ర్యాంక్ పొందారు. విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డ్ అడ్మిరల్ సూపరింటెండెంట్‌గా 2024లో బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్.. ఇటీవలే వైస్ అడ్మిరల్‌గా పదోన్నతి పొందారు.

## పుష్కరాలకు ముందే అభివృద్ధి పనులను

# పూర్తి చేయాలి

- శాఖల మధ్య సమన్వయంతో పని చేయడం ముఖ్యం
- మంత్రి కందుల దుర్గేష్
- ఈసారి 7–8 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం
- ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి




**రాజమహేంద్రవరం, ఉదయం ప్రతినిధి**

కలెక్టరేట్‌లోని పీజీ ఆర్ ఎస్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాలు – 2027 ఏర్పాట్ల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్న విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించబడింది. పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన అన్ని శాఖల నుంచీ పూర్తి స్థాయి హేతుబద్ధ నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు – 2027 కోసం ముందస్తు ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్ర సమీక్ష జరిపామని తెలిపారు. ఈ సమావేశం రాబోయే పుష్కరాలకు ఒక శుభారంభం అని పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా పుష్కరాలకు భారీ స్థాయిలో సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ఇప్పటికే అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనాలతో ముందుకొచ్చారని వివరించారు. పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారి వీరపాండియన్ ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించిందని, కేబినెట్ సబ్ కమిటీ కూడా ఏర్పాటుచేసినట్టు గుర్తుచేశారు. ఈసారి పుష్కరాలు గతం కన్నా మరింత ప్రత్యేకంగా ఉండబోతున్నందున ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు. అలాగే ప్రతిష్ఠాత్మక అఖండ గోదావరి ప్రాజెక్టును పుష్కరాల నాటికి పూర్తి చేసి, భక్తులకు పర్యాటక అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజా ప్రతినిధుల నుంచి సంబంధిత ప్రాంతాల పనుల వివరాలు సేకరించి, అన్ని ప్రతిపాదనల్లో చేర్చాలని కూడా మంత్రి సూచించారు. పుష్కరాలు నేపథ్యంలో రద్దీని సమర్థవంతంగా ఎదుర్కొనే క్రమంలో నిడదవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి చెయ్యాలని, స్పెషల్ ట్రైన్స్ ఆగేలా చూడాలని రైల్వే అధికారులు సూచన చేశారు. ఈ అంశంపై ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ అందుకు అనుసరించి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో శాఖలవారీగా ప్రతి అంశంపై కూలంకషంగా చర్చించినట్టు తెలిపారు. 2015 పుష్కరాలకు దాదాపు 5 కోట్ల మంది భక్తులు హాజరుకాగా, ఈసారి 7–8 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా రవాణా సదుపాయాలు, భోజనం, త్రాగునీరు, శానిటేషన్, భద్రత వంటి అంశాలలో ముందుగానే ప్రత్యేక వ్యూహాలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాఖల వారీగా అంచనా నివేదికలు సిద్ధమైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపించి.

మిగతా 2లో

## వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు మరియు మునిసిపల్ అనుబంధ విభాగాల నియామక కమిటీ సమావేశం



ప్రొద్దుటూరు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రొద్దుటూరు మునిసిపల్ పరిధిలోని 4 క్లస్టర్లలో వార్డు మరియు మునిసిపల్ అనుబంధ విభాగాల పార్టీ కమిటీల నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. వార్డు స్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి తీర్మానం వేశారు. ఈ సమావేశంలో ఆయా క్లస్టర్ల అబ్జర్వర్లు , వార్డు నాయకులు, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం

### రాష్ట్ర పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్



కర్నూలు , నవంబర్ 29 వుదయం న్యూస్ ప్రతినిధి :- కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం అని, ఆ మేరకు ఆస్పత్రిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తామని మంత్రి టి.జి.భరత్ తెలిపారు. శనివారం ఉదయం సర్వజన ఆసుపత్రిలో రూపాయలు 41 లక్షలు ఖర్చుతో ఆధునీకరించిన 4 గదుల పేయింగ్ బ్లాక్ ను పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ప్రారంభించారు. అనంతరం మంత్రి టి.జి.భరత్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ. కర్నూలు సర్వజన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం పేయింగ్ బ్లాక్ లో నాలుగు గదుల సముదాయాన్ని ఆధునికరించి ప్రారంభించామని , ఇందులో ఒకటి సూట్ రూము, మిగిలినవి మూడు ఏసీ గదులని , ఇవి కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో ఉన్నాయని, డబ్బులు చెల్లించి వినియోగించుకునే వారికి సౌకర్యంగా ఉంటాయని తెలిపారు. ఇంకా ఆస్పత్రిలో అవసరం మేరకు వివిధ విభాగాల్లో ఆధునిక పేయింగ్ బ్లాకులను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజ్ నుండి ఎంతోమంది ప్రఖ్యాత డాక్టర్లుగా దేశ విదేశాల్లో సేవలు చేస్తున్నారని తెలిపారు. వారి సలహాలు మరియు ప్రముఖ డాక్టర్లను ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో తీసుకొని వారి సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో ప్రముఖ వైద్యులు సేవలు అందిస్తూ ఉన్నందున మరియు మంచి సౌకర్యాలు ఉన్నందున ప్రక్క నున్న రాష్ట్రాల నుండి జిల్లాల నుండి వైద్య సేవలు పొందడానికి వస్తూ ఉంటారని వారికి అన్ని సేవలు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రెండు మూడు టర్మ్ లు పనిచేయగలిగితే గుజరాత్ ప్రభుత్వం లాగా ఆంధ్రప్రదేశ్ కూడా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ. నూతన పేయింగ్ బ్లాక్ మంత్రి అందించిన రూ. 41 లక్షల రూపాయల సిఎన్ఆర్ నిధులతో అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు ఉండటం వలన వీటిని ఐసీయూ లాగా కూడా వినియోగించుకోవచ్చని, డబ్బులు చెల్లించ గల వారికి అందుబాటులో ఉండే విధంగా చార్జెస్ ఉంటాయని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు... మాట్లాడుతూ ప్లేయింగ్ బ్లాక్ విషయం మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించి తమ టి.జి.వి సంస్థ నుండి సిఎస్ఆర్ ఫండ్స్ రూపంలో రూ 41 లక్షల నిధులు అందించి ప్రస్తుతం ఈ బ్లాక్ ఏర్పడడానికి మంత్రి భరత్ కారకులయ్యారని , మూడు నెలల లోపల ఈ పనులు పూర్తయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ , డిప్యూటీ సూపరిండెంట్ లక్ష్మీబాయి, సి ఎస్ ఆర్ ఎమ్ పద్మజ , ఆర్ ఎం ఓ డా.వెంకటరమణ, డి సి హెచ్ ఎస్ డా.జఫ్రుల్లా, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ , రఘునాథ్ రెడ్డి , రామాంజనేయులు, ఏపీఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## చల్లని రాత్రుల్లో మానవత్వానికి వెచ్చదనం- మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి)చల్లని డిసెంబర్ రాత్రుల్లో వణుకుతున్న నిరుపేదలు, భిక్షాటన చేసేవారికి మానవత్వపు ముద్రను మిగిల్చుతూ మరోసారి తమ సేవా కార్యక్రమంతో మనసులను హత్తుకుంది. ప్రస్తుతం పెరుగుతున్న చలి కారణంగా రోడ్డుపై నిద్రించే అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా నగరంలోని దేవాలయాలు, దర్గాలు, రైల్వే స్టేషన్‌లు, రోడ్డుపక్క వీధులు వంటి అనేక ప్రాంతాల్లో అవసరమైన వారికి దుప్పట్లు పంపిణీ చేయబడింది. ఈ మహత్తర కార్యక్రమం ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణరావు కుమార్తె మోరే హరిణి పేరుతో నిర్వహించారు. మానవతా భావాన్ని ప్రతిబింబించే స్ఫూర్తిదాయక ఆచరణగా నిలిచింది. “చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకురాగలదు” అని ఛైర్మన్ శ్రీ మోరే లక్ష్మణరావు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సుబహాన్,అహమ్మద్ హుస్సేన్, మునీంద్రా,సురేష్ మరియు ఇతర వాలంటీర్లు స్ఫూర్తిదాయక పాత్ర పోషించారు. “ఈ సేవా కార్యక్రమం ద్వారా మేం వెచ్చదనం మాత్రమే కాక, జీవనానికి నమ్మకాన్ని కూడా అందించింది. ఒక్క చిరునవ్వు కూడా మన సేవకు గొప్ప ప్రతిఫలం,” అని ఒక వాలంటీర్ హృదయపూర్వకంగా తెలిపారు. వెచ్చదనం పంచడం ద్వారా చలి మాత్రమే కాదు, మనసుల మధ్య దూరాలను కూడా కరిగించింది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్.

## అసంఘిక కార్యకలాపాలపై జల్లెడ పడుతున్న పోలీసులు



కడప, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) కడప నగరంలో గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ,డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు.

## వంట ఏజెన్సీ, పాఠశాల హెడ్మాస్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే చిన్నారులకు అస్వస్థత

### ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ

ప్రొద్దుటూరు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) వంట ఏజెన్సీ, పాఠశాల హెడ్మాస్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే చిన్నారులకు అస్వస్థత లాంటి ఘటనలు జరుగుతున్నాయని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మలదిన్నె సుధాకర్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక తహసిల్దార్ ని కలిసి వసంతపేట స్కూల్లో జరిగిన ఘటనపై ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత శుక్రవారం ప్రొద్దుటూరు పట్టణం వసంతపేట మున్సిపల్ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజనం కలుషితమై విద్యార్థులకు అస్వస్థత ఏర్పడి ఆసుపత్రి పాలైనారని తెలిపారు అయితే వంట ఏజెన్సీ మరియు పాఠశాల హెడ్మాస్టర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుందన్నారు. శాలలో ఆహారం మొండిన తర్వాత హెడ్మాస్టర్ వండిన ఆహారాన్ని పరీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ హెడ్మాస్టర్ల పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత వంట ఏజెన్సీ వారి పైన మరియు హెడ్మాస్టర్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేసేలా ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు అంతేకాకుండా ప్రతిరోజు వండిన ఆహారాన్ని సంబంధిత అధికారులు స్కూళ్లకు వెళ్లి పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం పర్యవేక్షించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ ఎంఆర్పిఎస్ డిమాండ్ చేస్తుందన్నారు అలాగే ప్రొద్దుటూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం మెనూ సక్రమంగా అమలు జరగడం లేదని వెంకటసుబ్బమ్మ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు వండిన ఆహారాన్ని కిచెన్ పరిసరాలను వాటర్ ప్లాంట్ ను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీరు కలుషితంగా ఉందని తక్షణమే వాటిని రిపేరు చేయించి మంచినీరు అందేలా చేయాలని ఆయన డిమాండ్ చేశారు పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బి సుబ్బరాయుడు ప్రతాప్ రాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

### నగరపాలక అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్
### రహదారుల విస్తరణ పనులు మరింత వేగవంతం చేయండి
### పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్ అభివృద్ధికి ప్రతిపాదనలు

కర్నూలు నవంబర్ 29 వుదయం న్యూస్ ప్రతినిధి :నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, టెండర్ల ద్వారా పనులు పొందినప్పటికీ ప్రారంభించని గుత్తేదారులపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్ అధికారులకు ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి నగరపాలక అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, సంబర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల్లో పిపిపి ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజలకు అధునాతన సౌకర్యాలు, కార్పొరేషన్‌కి ఆదాయం వచ్చేలా రూపకల్పన చేసిన ప్రతిపాదనలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ప్రతినిధులు వివరించారు. తాగునీటి సరఫరా మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, గుత్తేదారుల సమస్యలు పరిష్కరిస్తూనే ఉన్నప్పటికీ జాప్యం జరుగుతుండటంపై అసహనం వ్యక్తం చేశారు. అలసత్వం వహిస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవడంలో ఉదాసీనత తగదని హితవు పలికారు. ఇతర శాఖలతో సమన్వయం పెంచుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని, కల్లూరు దర్వాజ వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. కార్పొరేషన్ ఆదాయం పెంపునకు కృషి చేయాలని, ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలను ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, నగర అభివృద్ధి విషయంలో ఏ అవకాశాన్నీ వదలకుండా ప్రగతిని సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను ఆకర్షణీయంగా, అధునాతన సాంకేతిక అంశాలతో ఆహ్లాదకర వాతావరణంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. సంబర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల అభివృద్ధికి ఐకానిక్ టవర్, భవన సముదాయాల ఏర్పాటు వంటి అంశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జ్ సీపీ బి.వెంకటరమణ, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏపీయస్‌పిడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధిలో యుటిఎఫ్ పాత్ర కీలకం

### ఎస్ఎస్సీ మోడల్ పేపర్ ఆవిష్కరణలో డీఈవో శంషుద్దీన్




కడప, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) విద్యాభివృద్ధిలో యుటిఎఫ్ పాత్ర కీలకమైనదని కడప జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ శంషుద్దీన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కడపలోని డీఈవో కార్యాలయంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ రూపొందించిన పదవ తరగతి మోడల్ పేపర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు నిరంతరం పాటుపడుతున్నదని పేర్కొన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించిన సంఘంగా యుటిఎఫ్ రాణిస్తున్నదన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యార్థుల క్షేమం గురించి కూడా ఆలోచించడం ఒక్క యుటిఎఫ్ కు మాత్రమే సాధ్యమన్నారు. అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రతి ఏడాది మోడల్ పేపర్ ను రూపొందించి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తుండడం అభినందనీయమన్నారు. విషయ నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులచే తయారు చేయబడిన ఈ మోడల్ పేపర్ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నదన్నారు. పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రంలో 80 శాతం వరకు మోడల్ పేపర్ లోని ప్రశ్నలే వస్తున్నాయంటే మోడల్ పేపర్ ను రూపొందించే ఉపాధ్యాయుల విషయ నైపుణ్యం అద్భుతమని కొనియాడారు. ఈ మోడల్ పేపర్స్ ను విద్యార్థులు చక్కగా చదివితే పదవ తరగతిలో అద్భుత ఫలితాలు వారి సొంతమన్నారు. పదవ తరగతి లోని అన్ని గ్రేడుల వారికి ఈ మోడల్ పేపర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యుటిఎఫ్ చేస్తున్న ఈ కృషిని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రతి ఏడాది నిష్ణాతులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులచే మోడల్ ప్రశ్నాపత్రాలను రూపొందించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. మోడల్ పేపర్స్ కావలసినవారు. 9492805708, 9848021290 నెంబర్లతో పాటు ఆయా ప్రాంతాలలోని యుటిఎఫ్ నాయకత్వాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి సి.వి.రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపీనాథ్, బి.చంద్రశేఖర్, చిట్వేలు మండల విద్యాశాఖ అధికారులు షేక్ ఖాజా మొహియిద్దీన్, ఎం.ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవి వీరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ను సన్మానించారు

### సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ శ్రీయం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ .

కర్నూలు నవంబర్ 29 వుదయం న్యూస్ ప్రతినిధి :సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ శ్రీయం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ తెలిపారు. కర్నూలు పిసిఆర్ లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎమ్ . నరసింహులు శనివారం పదవి వీరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో హెడ్ కానిస్టేబుల్ ఎమ్. నరసింహులు ను శాలువ, పూలమాలతో హెూంగార్డు కమాండెంట్ , ఎఆర్ అడిషనల్ ఎస్పీ లు సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ఎమ్. నరసింహులు కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా కార్యదర్శికి అవమానం

**వెనుక వరుసలో నిలబడి ఉన్న జిల్లా కార్యదర్శి కొ్రపాటి కంబగిరి రావు (వృత్తంలోని వ్యక్తి)**



ప్రొద్దుటూరు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) శుక్రవారం, ప్రొద్దుటూరు నియోజకవర్గ టౌన్ వన్ అధ్యక్షులు వంకధార నరేంద్ర అధ్యక్షతన జరిగిన పాత్రికేయ సమావేశానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ అలాగే రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి వంగల శశి భూషణ్ రెడ్డి హాజరుకాగా, స్థానిక వై.ఎమ్.ఆర్ కాలనీలోని బిజెపి కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైయస్సార్ కడప జిల్లా బిజెపి కార్యదర్శి కొ్రపాటి కంబగిరి రావు కు ఘోర పరాభవం జరిగింది. నియోజకవర్గస్థాయి నేతలను, నాయకులను గౌరవించిన సదరు నాయకులు జిల్లాస్థాయి నాయకుడైన కంబగిరిరావును విస్మరించటం, పాత్రికేయుల సమావేశం జరుగుతున్నప్పుడు వెనక వరుసలో కండువా వేసి నిలబెట్టి చోద్యం చూశారు. కనీసం వెనుక వరుసలో ఆయనకు ఒక కుర్చీ కూడా ఏర్పాటు చేయలేదని పార్టీలోని నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. సామాజిక మాధ్యమాలు, పత్రికల ద్వారా సమావేశం తిలకించి చదివిన ప్రజలు కూడా పార్టీలో అతన్ని చిన్నచూపు చూడటం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయిలో పార్టీ తనను తన సేవలను గుర్తించి జిల్లా కార్యదర్శిగా పదవి ఇచ్చినప్పటికీ పార్టీలోని కొందరు ఇలా తనను చిన్నచూపు చూడటంపై కంబగిరి రావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో బిజెపి నాయకులు గ్రూపు తగాదాలు గ్రూపులు కట్టడం జిల్లా స్థాయి నాయకులను చిన్నచూపు చూడటం మానుకోవాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీలోని కొందరు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

# ఎంత పని చేస్తివి జగనన్న

కడప, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) శనివారం ఆయన తన ప్రతినిధుల బృందంతో ఆ ప్రాంతంలో పర్యటించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,పారిశ్రామిక వాడ పరిసర ప్రాంతాలలోని సరోజినీ నగర్, టిక్కో ఇల్లా సమీపంలో ఆచారి నగర్ పేరుతో పుట్లంపల్లి చెరువులో ఇబ్బడి ముబ్బాడిగా జగన్ ప్రభుత్వం లో పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారన్నారు. పుట్లంపల్లి చెరువును సుందరీకరణ పేరుతో నీటిని అంచుల వరకు నింపే పనిలో ప్రభుత్వ అధికారులు ప్రణాళికలు చేస్తున్నారని అలాంటి చెరువులో ఓ పక్క అలుగు దాటుకొని నడి చెరువులోకి ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో వర్షాలు వస్తే ఆ ఇల్లు మునక తప్పవని అయన హెచ్చరించారు. ఒక్కొక్కరు మూడు నాలుగు కలుపుకొని రానున్న రోజుల్లో బహుళ అంతస్తుల తరహాలో ఇళ్లను నిర్మించుకోవడానికి కావలసిన స్థలాలను సేకరించినట్టుగా కనిపిస్తున్నదని,దీనికి అప్పటీలో పనిచేసిన తాసిల్దారు, వీఆర్వో ల కను సన్నల్లోనే యదేచ్చగా అక్రమాలు జరిగాయని ఇల్లు పక్కదారి పట్టించారన్నారు. ఆచారి కాలనీ పై సంబంధిత అధికారులు పరిశీలన చేయాలని, నివాసాలకు ఆ ప్రాంతం ఏమాత్రం సాధ్యపడని



ఇల్లను పేదలకు ఇవ్వడం ఎంతవరకు న్యాయమని అయన ప్రశ్నించారు. ఈ విషయాన్ని,రానున్న రోజుల్లో, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, విజయ్ కుమార్, రవి, వినోద్, కొండయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఆకస్మిక దాడులు

**21వాహనాలను పట్టివేత**

**మైదుకూరు పోలీసులు**



మైదుకూరు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) నెంబర్ ప్లేట్లు లేని మరియు సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై మైదుకూరు అర్బన్ పోలీసుల ఆకస్మిక దాడులు, 21 వాహనాలను పట్టివేశారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు శనివారం మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ పోలీస్ వారు ఆకస్మిక దాడులు చేసి సరైన నెంబర్ ప్లేట్ లేని మరియు నంబర్ ప్లేటు లేని 21 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద ఉంచి వారందరికీ ట్రాఫిక్ నియమాల పై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా తిరగరాదని అలా తిరిగిన యెడల నేరం అవుతుందని, విధిగా హెల్మెట్ ధరించాలని తెలియజేయడం అయినది. అలాగే సరైన నంబర్ ప్లేట్ అమర్చిన తరువాత మాత్రమే ద్విచక వాహనాలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సుబ్బారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నిశ్వార్ధ సేవకు నిలువుటద్దం సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వర్రావు

**-విశాఖలో బెస్ట్ జర్నలిస్టుగా సత్కరించిన న్యూహెూప్ ఫౌండేషన్.**



(విశాఖపట్నం నవంబర్ 29 వుదయం ప్రతినిధి)సమాజ సేవకు నిలువుటద్దం.. పరోపకార సేవకు ప్రతిరూపం.. చేస్తున్నది జర్నలిజం.. నా అనేవారు లేని వారికి తోడుండంలో అతనిది తొలి స్థానం..దైవబలానికి సేవాభావం తోడై నాల్గవ మూలస్థంబంగా తనవంతు సహకారం..దానిని గుర్తించిన న్యూ హెూప్ ఫౌండేషన్ బెస్ట్ జర్నలిస్టు అవార్డుతో సత్కారం..విశాఖలో న్యూ హెూప్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవ వేడుకలు నగరంలోని పబ్లిక్ లైబ్రేరీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సమాజంలో విశేషంగా సేవలందిస్తున్న వారిని గుర్తించి వారిని చక్కగా సత్కరించారు. వైఎస్సార్సీపీ ఉత్తర నియోజకవర్గ నాయకులు కెకె.రాజు, న్యూ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ డా.ఎం.నాగ మల్లీశ్వరి, ప్రముఖ ఎముల వైద్యులు వీరగంధం కోటేశ్వరప్రసాద్, సమాజ సేవకులు సురేందర్ రెడ్డి, బీసీ జేఏసీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ నర్సు నరేంద్ర యాదవ్ లు సంయుక్తంగా పబ్లిక్ బ్యూరో చీఫ్ వై.నాగేశ్వర్రావుని ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా విశాఖలోని సహచర జర్నలిస్టులు ఆయనకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేసారు, ఇలాంటి సత్కరాలు, గౌరవాలు మరెన్నో అందుకోవాలని మీ నిశ్వార్ధ సేవలు మరింత విస్తరించాలని మనసారా కోరుకున్నారు.

# కలసపాడు నుండి విజయవాడకు వెళ్ళే ప్రయాణికులకు ఆర్టీసీ బస్సుసౌకర్యంకల్పించాలి

**ఆర్య వైశ్యసంఘ ప్రతినిధులు**



కలసపాడు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) వైఎస్ఆర్ కడప జిల్లాలోని బద్వేలు నియోజక వర్గం కలసపాడు నుండి రాష్ట్ర రాజధాని కేంద్రమైన అమరా వతి,కి బస్ సౌకర్యం కొరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కడప రీజియన్ ఆఫీసులో కలసి కడప రీజియన్ మేనేజర్ . టీ.గోపాల్ రెడ్డి ని ఆర్యవైశ్య సంఘం సభ్యులు భవనాసి యల్లయ్య, తుమ్మలపెంట శ్రీహరి, తుమ్మల పెంట శివకుమార్,తుమ్మలపెంట జనార్ధన్ లు కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్,టీ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన బస్ ను సక్రమంగా ప్రయాణికులు ఈప్రాంత ప్రజలు వినియోగించు కోలేక పోయారని, మరోసారి ప్రయాణికులకు భద్రత కల్పించండము కోసం రెండవ దఫా బస్ సౌకర్యం కల్పించడం జరుగు తుందనీ ప్రజలు ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ. యస్. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కలసపాడు నుండి విజయవాడ కు ప్రత్యేకంగా వేసిన బస్ అయితే కలెక్షన్ ల గురించి ఆలోశిస్తున్నారు వివిధ డిపోల నుంచి పోరుమామిళ్ల నుండి కొమరోలు మీదుగా ఏడు బస్ సర్వీసులలో ఒక్క బస్ ను మాత్రమే వయా కలసపాడు గిద్దలూరు మీదుగా రాకపోకలు సాగిస్తున్నామని. దీనికి కొన్ని రోజులలో పరిశీలించి చేయగలమని రీజినల్ మేనేజర్ రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కడప రీజియన్ మేనేజర్ రాజగోపాల్ ను కలసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు భవణాసి ఎల్లయ్య,తుమ్మల పెంట శివకుమార్,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లా గా ప్రకటించడంపై చింతూరు జనసేన నాయకుల హర్షం

చింతూరు, నవంబర్ 29: వుదయం న్యూస్ : పోలవరం జిల్లా గా ప్రకటించిన నేపథ్యంలో చింతూరు మండలం జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చింతూరు కేంద్రంలో జరిగిన జనసేన కీలక నాయకుల సమావేసం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంపచోడవరంను జిల్లా కేంద్రంగా 12 మండలాలతో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కోణిదల పవన్ కళ్యాణ్‌లకు గిరిజన ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని చెప్పారు. అలాగే ఈ ప్రక్రియలో ప్రముఖ పాత్ర పోషించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష కృషిని నాయకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు తీగల రవి, ప్రధాన కార్యదర్శులు బేడే సతీష్, కారం దుర్గరావు, సీనియర్ నాయకులు



నాగేశ్వరరావు, మండల నాయకురాలు మిడియం రమణమ్మ, మండల యూత్ నాయకులు మల్లిపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత గిరిజన కుటుంబానికి ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ.

చింతూరు. నవంబర్ 29. వుదయం న్యూస్ మండలంలోని పేగ పంచాయతీ లోని నర్సంగపేట గ్రామంలో శుక్రవారం సాయంత్రం మడకం దూలయ్య అనే గిరిజనుడు ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై సర్వం కాలి బూడిద అయినది. గ్రామస్తులు ఈ విషయాన్ని జెకెసి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ కు తెలియజేశారు. శనివారం ఉదయం హుటాహుటిన ఆయన నర్సింగ పేట గ్రామాన్ని సందర్శించి బాధిత మడకం దూలయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులు ఇనుప పైపులు మరియు ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా సోడి శ్రీను తల్లి మృతి చెందిన కారణంగా ఆ కుటుంబానికి 5000 రూపాయలు నగదును ఆయన అందజేయడం జరిగింది. మంటల్లో ఇంటి సామాగ్రి బట్టలు విలువైన పత్రాలు కాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది.




కుటుంబాన్ని ఓదారుస్తూ జమాల్ ఖాన్ నేను ఉన్నానంటూ అభయం ఇచ్చి ఇంటి ఖర్చుల నిమిత్తం మరియు నిర్మాణానికి కావలసిన సామాగ్రిని అందజేయటం పట్ల గ్రామస్తులు జమాల్ ఖాన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిట్టిబాబు, రఘు , సత్యం రఫీ సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్ఫూర్తితో మాక్ అసెంబ్లీ లో ప్రతిపక్ష నేత వీర ఉదయశ్రీని ఘనంగా సన్మానించిన టమోటా మర్చంట్ పోతులూరు

మైదుకూరు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) అమరావతిలో జరిగిన విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గిరిజన తండాల రహదారుల సమస్యలపై మాట్లాడి అందరి చేత మన్ననలు పొందిన శెట్టివారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పసల వీర ఉదయశ్రీని మైదుకూరు మున్సిపాలిటీలోని



ఒకటవ వార్డు కేశ లింగాయ పల్లెకు చెందిన టిడిపి నాయకుడు టమోటా మర్చంట్ పసల పోతులూరు పాఠశాలలో విద్యార్థిని ఉదయశ్రీని శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. తన సొంత గ్రామానికి చెందిన విద్యార్థిని ప్రోత్సహించడానికి కొంత నగదును అందించారు. ఈ మాట్లాడుతూ మా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్ఫూర్తితో ప్రతిభ ఉన్న వాళ్లను ప్రోత్సహించాలి అనే దృక్పథంతో జిల్లాలో ఎవరికి రాని అవకాశం మా గ్రామానికి చెందిన అమ్మాయికి రావడంతో అమ్మాయిని అభినందించే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తపరిచారు. ఉదయశ్రీని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి సామాజిక కార్యక్రమాలలో పోటీ పరీక్షలలో పాల్గొనాలని సూచించారు. అమ్మాయి ప్రతిభా పాటవాలు చూపడంలో ప్రోత్సహించిన పాఠశాల హెడ్మాస్టర్ అహల్యాబాయికి,ఉపాధ్యాయులకు అమ్మాయి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

# మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రొద్దుటూరు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) స్థానిక రాయల్ కౌంటీలో భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా శనివారం 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, ఎన్టీఆర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ శివ చంద్ర రెడ్డి, మాజీ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఒంటేరు భాస్కర్ రెడ్డి, 1వ పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర రావు, ప్రధాన కార్యదర్శులు చెన్నా మోహన్, కుమార్, ముత్యాల శ్రీశ్రీ, సెక్రెటరీ హరికృష్ణ, లక్ష్మీ ప్రసన్న, వెంకటేశ్వర స్వామి కమిటీ మెంబర్ గుద్దేటి శివనాగిరెడ్డి, శివరాం, యజ్ఞవల్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు గీతా జయంతి ఉత్సవాలు

ప్రొద్దుటూరు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి)స్థానిక లైట్ పాలెం సెంటర్ లోని కైవల్య సత్సంగ్ ఎంవిఎస్ ధ్యాన మందిరంలో నేడు గీతా జయంతి ఉత్సవాలు కైవల్య సత్సంగ్ వ్యవస్థాపకులు జగద్గురు కైవల్య తీర్థ స్వాముల వార్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని కైవల్య సత్సంగ్ శిష్య బృందం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 5:30 నుండి 8 గంటల వరకు గురువు, జ్ఞానేశ్వరమ్మ, శిష్య బృందంచే తాము గురువుల ద్వారా స్వీకరించిన భగవద్గీత అంతరార్థ జ్ఞానం పై ఉపన్యాసాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక జిజ్ఞాసువులు అందరూ పాల్గొనవచ్చుని సూచించారు.



# మాక్ అసెంబ్లీ నిర్వహణ గొప్ప నిర్ణయం

**నియోజకవర్గ స్టూడెంట్ ఎమ్మెల్యే పల్లవికి సత్కారం**

చల్లపల్లి నవంబర్29 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీ గొప్ప నిర్ణయం అని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. శనివారం చల్లపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం నుంచి స్టూడెంట్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన చల్లపల్లి గురుకుల పాఠశాల టెన్త్ విద్యార్థిని దీకుళ్ళ పల్లవిని పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ కృష్ణకుమారి, పంచాయతీ ఈవో పివి మాధవేంద్రరావు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చట్టాలు చేసే విధానం పట్ల అసెంబ్లీలో నైతిక విలువల పట్ల అవగాహన కలిగించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ అసెంబ్లీ కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని సర్పంచ్ కృష్ణకుమారి అన్నారు. మాక్ అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, మంత్రుల స్థాయిలో చర్చించి ప్రతిభ చూపిన బాల బాలికలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్, ఉపాధ్యాయులు రాణి, సునీత, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎస్‌ఐఆర్ పై నిరాసనలు

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియలో ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈమేరకు దాఖలైన పిటిషన్లపై రెండు రోజులపాటు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ నిర్వహించి తదుపరి విచారణ డిసెంబర్ 2కు వాయిదా వేసింది. బీహార్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఇప్పుడు 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సవరణ నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ పేరుతో చట్టసభల విధులను ఎన్నికల కమిషన్ తనకు తాను చేపట్టినట్లుగా ఈ కసరత్తు సాగుతోందని, రాజ్యాంగ పరిమితులను దాటి నిర్దేశకమైన నిబంధనలతో పౌరులపై తీవ్ర భారాన్ని ఎన్నికల కమిషన్ మోపుతోందన్న అభ్యంతరాలు తలెత్తుతున్నాయి. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి 11 పత్రాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించింది. ఏ చట్ట ప్రకారం ఆ నిబంధన విధించారని పిటిషనర్లు నిలదీస్తున్నారు. అటువంటి చట్టాన్ని పార్లమెంట్, లేదా అసెంబ్లీలు మాత్రమే చేయాలని, వాటికి అతీతంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజసమే.కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునేందుకు మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణ సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. బీహార్‌లో ఏ విధంగా అనేక లోపాలతో ఈ ప్రక్రియ సాగిందో ఇప్పుడు మిగతా రాష్ట్రాల్లోనే అదే తీరులో సాగుతుండటం గమనార్హం. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజసమే.కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునేందుకు మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణ సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఒ) అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు నింపిన తరువాత ఆ వివరాలను 2002 2005 ఓటర్ల జాబితాతో పోల్చిచూడడంలోనే చిక్కులు ఏర్పడుతున్నాయి. బీహార్ డేటా అక్కడి ఎన్నికల ఫలితాలను నాటకీయంగా మార్చలేకపోయినప్పటికీ ఓటర్ల లింగ నిష్పత్తిలో గణనీయమైన తగ్గుదల చూపించింది. నిజమైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాల కోసం పెనుగులాడుతూనే ఉన్నారు. ఓటర్ల వివరాల నమోదుకు డిజిటైజేషన్ ఈ 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వచ్చే నెలలోగా పూర్తి చేయవలసి ఉంది. ఎన్నికల కమిషన్ చేయవలసిన ఈ బాధ్యతలన్నీ పౌరులపైనే నెట్టేయడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ పరిస్థితి వల్ల చివరకు ఓటరు ప్రధాన హక్కులను తొలగించడమే అవుతుంది. ముఖ్యంగా వివాహితులైన మహిళలకు, వలసదారులకు ఇది అగ్నిపరీక్షే. స్థానిక నివాసిని గుర్తించడంలో కఠినంగా నిబంధనలు అమలు చేయాల్సిందేనని కోర్టు కూడా స్పష్టం చేయడంతో గుర్తింపు సమస్య జటిలంగా మారింది. దీన్ని గమనించి నిజమైన ఓటర్లను రక్షించే బాధ్యత పార్టీల ప్రతినిధులపైన, అధికారిక వాలంటీర్లపైన ఉందని కోర్టు సూచించింది. అసలు ఎన్యూమరేషన్ విధానం రాజ్యాంగ సమ్మతి పొందిందా లేదా? సవరించిన జాబితాల్లో తప్పులు సవరించారా లేక అలాగే కొనసాగుతున్నాయా అన్నది కోర్టు వరకు రావడం లేదు.

అలాగే ఎన్నికల కమిషన్ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ సహనంతో ఇంటింటికీ వెళ్లి పరిశీలించే పకడ్బందీ విధానం అనుసరిస్తే కానీ పొరపాట్లు తొలగిపోవు. అలా చేస్తేనే సార్వత్రిక వయోజన ఓటు హక్కును కాపాడగలుగుతారు. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నకిలీ ఓటర్లను కూడా గుర్తించవచ్చు. ఈ విధంగా ఓటర్ల ప్రాథమిక హక్కును కాపాడడానికి బదులు ఓటర్ల జాబితాలను శుద్ధి చేయడమే ప్రధాన బాధ్యతగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది. 'సర్' ప్రక్రియ విస్తరిస్తున్న కొద్దీ విధానపరమైన పర్యవేక్షణను మించి కోర్టు ఈ ప్రక్రియ రాజ్యాంగ బద్ధత పునాదులను పరిశీలించడం చాలా ముఖ్యం. అదే విధంగా గత కొన్నేళ్లుగా తాము ఓటర్ల జాబితాల్లో ఉన్నామని ఓటర్లే స్వయంగా నిరూపించుకోవాలన్న నిబంధన అనుసరించకుండా ఎన్నికల కమిషనే ఆ బాధ్యతను మళ్లీ తీసుకునేలా సుప్రీం కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.

# విటీ లీక్స్ ట్రంప్ దిగజారుడు!

మరో మూడు నెలలు గడిస్తే ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ఐదవ సంవత్సరంలో ప్రవేశిస్తుంది. అమెరికా,దానితో చేతులు కలిపిన ఇతర నాటో దేశాలు అనుసరిస్తున్న వైఖరి వలన ఉక్రేనియన్లు ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు పడ్డారు. రానున్న రోజుల్లో మరింతగా అక్కడి పరిస్థితి దిగజారటం తప్ప మెరుగయ్యే అవకాశాలు కనిపించటం లేదు. అమెరికా ముందుకు తెస్తున్న శాంతి చర్చల అజెండాను ఎవరూ అంగీకరించటం లేదు. ఎందుకంటే ట్రంప్ ఒక వ్యాపారిగా అమెరికా ప్రయోజనాలను చూస్తున్నాడు తప్ప పరిష్కారానికి పని చేయటం లేదు. ఇదిలా ఉండగా ట్రంప్ దూత స్టీవ్ విట్‌కాఫ్ అక్టోబరు 14వ తేదీన రష్యన్ ప్రతినిధులతో జరిపిన సంభాషణను లీక్ చేశారు. ట్రంప్ ఆగ్రహానికి గురైన బ్లూమ్‌బెర్గ్ దాన్ని ప్రచురించింది. ఈ ఉదంతాన్ని "విటీ" లీక్స్‌గా వర్ణిస్తున్నారు. ట్రంప్‌ను వ్యతిరేకించే వారి హస్తం దీని వెనుక ఉందని వేరే చెప్పనవసరం లేదు. ఎవరు అన్నది తేలక ట్రంప్ యంత్రాంగం కాళ్ల తొక్కుకుంటున్నది. చర్చలను వ్యతిరేకించే వారెవరో ఈ పనిచేశారు. సంభాషణలను ఎవరో వింటున్నారు, ఎవరో బయటపెడుతున్నారు, మేమైతే కాదు అని రష్యా ప్రతినిధులు స్పష్టం చేశారు. సాధారణంగా గూఢచార సంస్థలు ఇలాంటి ఫోన్ కాల్స్‌ను వింటుం టాయి, అవసరాన్నిబట్టి సంభాషణలను లీక్ చేస్తాయి. శాంతి ప్రతిపాదనలపట్ల సుముఖంగా లేని ఉక్రెయిన్ కూడా ఈ పని చేసి ఉండవచ్చని కూడా ఊహాగానాలు సాగుతున్నాయి. గాజా ఒప్పందంగురించి ట్రంప్‌ను పొగడాలని, అలాగే ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ అమెరికాకు శాంతి ప్రతిపాదనతో వచ్చినపుడు తమ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తేట్లుగా పుతిన్‌కు నచ్చ చెప్పాలని విట్‌కాఫ్ కోరినట్లు దానిలో ఉంది. దాన్లో తప్పే ముంది ఎదుటివారిని ఉబ్బించాలంటే అదొక ఉత్తమశ్రేణి ప్రక్రియ అని ట్రంప్ కుమారుడు సమర్ధించాడు. పొగడ్తల కోసం ట్రంప్ ఎంతకైనా దిగజారతాడన్నది ఈ ఉదంతం వెల్లడించింది. బయటకు వచ్చిన సంభాషణ అంశాలపై అధ్యక్ష భవనం మౌనందాల్చింది. ప్రతిపాదనలన్నీ రష్యాకు అనుకూలంగా ఉన్నాయని, విట్‌కాఫ్ నమ్మదగిన వ్యక్తికాదు, చర్చలకు అతగాడు నాయకత్వం వహించటాన్ని అంగీక రించం, రష్యాకు అమ్ముడు పోయిన ఏజెంట్, అతడిని పదవి నుంచి తొలగించా లంటూ రిపబ్లికన్ ఎంపీలు ధ్వజమెత్తారు. అసలే తమను పక్కన పెడుతున్నాడని ట్రంప్ మీద గుర్రుగా ఉన్న ఐరోపా దేశాల్లో ట్రంప్ ప్రతిపాదనలు, తీరు ఆగ్రహాన్ని కలిగించాయి. అవి రష్యాకు లొంగిపోవటం తప్ప వేరు కాదని మండిపడుతున్నాయి. ప్రస్తుతం ఐరోపా దేశాల్లో ఉన్న రష్యా ఆస్తులను స్తంభింప చేశారు. వాటిని అమ్మి ఉక్రెయిన్ పునరుద్ధరణకు ఖర్చు చేయాలన్న ప్రతిపాదన ఉంది. వాటి నుంచి వంద బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తే ఐరోపా దేశాలు మరోవంద బిలియన్ డాలర్లు సమకూర్చాలని, ఈ మొత్తం వ్యవహారాన్ని అమెరికా పర్యవేక్షించాలని, వచ్చే లాభంలో సగం అమెరికాకు చెందేట్లు ప్రతిపాదన ఉంది. రష్యా ఆస్తులను అమెరికా కొట్టేయటం, లాభపడటం తప్ప తమకు ఒరిగేదేముందంటూ ఐరోపా ధనిక దేశాలు గట్టిగా వ్యతిరేకించటంతో 28అంశాల నుంచి తొలగించారని చెబుతున్నారు. ట్రంప్ అల్లుడు జారెడ్ కుషనర్, విట్‌కాఫ్ కలసి రూపొందించిన ఈ అంశాలను 19కి కుదించారు. చర్చల గురించి అమెరికా, ఉక్రెయిన్ ఆశాభావం వెల్లడిస్తున్నప్పటికీ రష్యా వైపు నుంచి ఎలాంటి సానుకూల స్పందన లేదు. మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న డాన్‌బాస్ ఇతర ప్రాంతాలన్నింటినీ ఉక్రెయిన్ వదులుకోవాల్సి ఉంటుంది. నాటోలో సభ్యత్వం పొందేందుకు అవకాశం లేదు. ఉక్రెయిన్ భద్రతకు అమెరికా హామీగా ఉంటుంది, అయితే అందుకయ్యే ఖర్చును ఉక్రెయిన్ భరించాలి. ఇరుగుపొరుగు దేశాల మీద రష్యా సైనిక చర్యలకు పూనుకోకూడదు. ఉక్రెయిన్ మిలిటరీపై పరిమితి విధించాలి. లక్షకంటే ఎక్కువ ఉండకూడదని రష్యా చెబుతున్నట్లు, ఆరు లక్షలని అమెరికా, కాదు ఎనిమిది లక్షలని ఉక్రెయిన్, ఐరోపా దేశాలు చెబుతున్నట్లు వార్తలు వచ్చాయి. సంప్రదింపుల నుంచి తమను మినహాయిస్తున్నట్లు భావిస్తున్న ఐరోపా ఈ3 దేశాలుగా పిలుస్తున్న బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నాయి. నాటోలో చేరే స్వేచ్ఛఉక్రెయిన్‌కు ఉండాలని చెబుతున్నాయి. ఒప్పందానికి పుతిన్ సిద్ధంగా ఉన్నారా లేదా అన్నది సహజంగానే తలెత్తే ప్రశ్న. మిలిటరీ చర్యను కొనసాగించటం పుతిన్‌కూ ఇబ్బందే కనుక తమకు అనుకూలంగా ఉండే ఒప్పందాన్ని అంగీకరిస్తాడని వేరే చెప్పనవసరం లేదు. రష్యాకు అనుకూల అంశాలను పశ్చిమదేశాలు ఎలాగూ అంగీకరించవు గనుక తానెందుకు ముందుగా బయటపడాలని భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఉక్రెయిన్ సంక్షోభంలో పూర్తిగా దిగిన రష్యాకు కొత్తగా వేసే చలేమీ లేదు. గౌరవప్రదంగా ఎలా బయట పడాలన్నదే అమెరికా, ఐరోపా ముందున్న సమస్య. వర్తమానంలో ఇలాంటి విపత్కర పరిస్థితిలో సామ్రాజ్యవాద దేశాలు ఏ అంశంలోనూ ఇరుక్కోలేదంటే అతిశయోక్తి కాదు!

# రెండేళ్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ సాఫల్య వైఫల్యాలు



తెలంగాణ రాష్ట్ర రాజకీయం 2023 ఎన్నికలతో మరో మలుపు తిరిగింది. దశాబ్దకాలం ఒక్క పార్టీ ఆధిపత్యాన్ని ముగిస్తూ, 'ప్రజల పాలన%-%ప్రజలతోనే' అని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త శకానికి శ్రీకారం చుట్టింది. ఎన్నికల వేళ వెలువరించిన ఆరు ముఖ్య హామీలు, రాష్ట్ర పరిపాలనపై "పూర్తి పారదర్శకత" వాగ్దానం, పాత అవినీతి వ్యవస్థలను కూల్చి కొత్త పరిపాలనా సంస్కృతి నెలకొల్పుతామన్న సంకల్పంఈ అన్నింటి మధ్య ప్రజల్లో అపారమైన ఆశలు పెరిగాయి. రెండు సంవత్సరాలు గడిచిన ఈ సమయంలో ప్రభుత్వం వాగ్దానాలు ఎంతవరకు నెరవేర్చింది, ప్రజల జీవన ప్రమాణాల్లో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయి, ఆర్థిక వ్యవస్థ ఎంతవరకు నిలబడింది, పరిపాలనా యంత్రాంగం ప్రభుత్వ దిశకు ఎంతవరకు అనుగుణంగా నడిచింది, మంత్రివర్గం%-%అధికార యంత్రాంగం మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయి, రాజకీయ వాతావరణం ప్రభుత్వం పనితీరుకు ఎలా ప్రభావం చూపింది అనే ప్రశ్నలు ఇప్పుడు రాష్ట్ర ప్రజా చర్చల కేంద్రంగా మారాయి. వాస్తవానికి 2023 డిసెంబర్‌లో తెలంగాణ ప్రజలు రాజకీయ మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించగా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఆశలు%-%ఆకాంక్షల తుఫానులో అధికార బాధ్యతలు చేపట్టింది. పది ఏళ్ల తర్వాత మారిన పాలన తీరు ఎలా ఉంటుందన్న ఉత్కంఠ, అమలు చేయవలసిన హామీల భారంతో మొదటి రోజే ప్రభుత్వం తన వేగాన్ని ప్రదర్శించాల్సిన అవసరం వచ్చింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సేవలను అమలు చేయడం ప్రజల్లో విస్తృత స్పందనను తెచ్చింది. ఒకేసారి మహిళా భద్రత, ఆర్థిక స్వయం శక్తి, వృత్తి%-%విద్యావకాశాలపై ఈ పథకం ప్రభావం గురించి రాష్ట్రవ్యాప్తంగా చర్చ మొదలైంది. రాబోయే నెలల్లో ఈ పథకాన్ని మరింత మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టామని ప్రభుత్వం ప్రకటించినా, రవాణా సంస్థలపై పెరిగిన ఆర్థిక భారం బడ్జెట్‌పై ఒత్తిడిని ఉంచింది. ఇదే సమయంలో ఆరోగ్య రంగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచడం వలన వైద్య సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని ప్రజా వర్గాలు అనుకున్నా, కార్పొరేట్ హాస్పిటళ్ల వాటా పెరిగి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి వేగం తగ్గిందని నిపుణులు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది కొరత, పరికరాల నిర్వహణ సమస్యలు, దూర ప్రాంతాల్లో వైద్య సేవల లోపం ఇంకా సవాలుగా మిగిలాయి.రైతుల విషయంలో ప్రభుత్వం వ్యవసాయ రుణ మాఫీని అమలు చేస్తామని పునరుద్ఘాటించి, దశలవారీగా చర్యలు ప్రారంభించినా, మొత్తం రుణభారం, వడ్డీ పెరుగుదల, మార్కెట్ ధరల్లో అనిశ్చితి, ఇనుమడించిన వర్షాభావం వంటి అంశాలు రైతు సంక్షోభాన్ని పూర్తిగా తగ్గించలేదు. కొనుగోలు కేంద్రాల వద్ద గందరగోళం, చెల్లింపుల ఆలస్యం, ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించే విధానాలపై ప్రభుత్వం%-%రైతుల మధ్య పలు సందర్భాల్లో ఉద్రిక్తత ఏర్పడింది. విద్యా రంగంలో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. పలు పాలనా నిర్ణయాలు ఆలస్యం కావడం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడం, ప్రైవేట్ కాలేజీల్లో అకాడమిక్ కార్యకలాపాల నిలుపు, విద్యార్థుల నిరసనలు విద్యా వాతావరణాన్ని అస్థిరం చేశాయి. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా సిబ్బంది కొరత, మౌలిక వసతుల ఆలస్యం, ఉన్నత విద్యాసంస్థల్లో ఉద్యోగాల స్తోమత లేకపోవడం వల్ల యువతలో నిరాశ పెరిగింది. ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం పలు నోటిఫికేషన్లు విడుదల చేసినప్పటికీ, గ్రూప్ పరీక్షల పునరావృత సమస్యలు, ప్రశ్నాపత్రాల లీకులు, కోర్టు కేసులు, ఎంపిక ప్రక్రియల ఆలస్యం వల్ల నిరుద్యోగ యువతలో అసంతృప్తి మరింత గాఢమైంది. నిరుద్యోగ భృతిపై ఎన్నికల హామీ ఇప్పటికీ అమలు దిశలో స్పష్టతను సాధించక పోవడం కూడా ప్రభుత్వంపై విమర్శలకు కారణమైంది. ఆర్థిక రంగంలో పూర్వ ప్రభుత్వపు భారీ అప్పులు, పెద్ద ప్రాజెక్టుల నిర్వహణ భారం, కొత్త సంక్షేమ పథకాల ఖర్చులు, కౌలు రైతులకు మద్దతు చర్యలు రాష్ట్రానికి భారంగా మారాయి. ఆదాయ వనరులు పెంచడంలో ప్రభుత్వం కలిగి ఉన్న ప్రణాళికలు స్పష్టంగా ప్రకటించక పోవడం వల్ల ఆర్థిక స్థితిపై ప్రతిపక్ష విమర్శలు ఉధృతమయ్యాయి. పాలనా వ్యవస్థలో అధికారులు%-%మంత్రుల మధ్య సమన్వయం లోపించడం, ఫైళ్ల నిల్వ, అనేక విభాగాల్లో నిర్ణయాల ఆలస్యం, అకస్మాత్తుగా తీసుకునే ప్రకటనలు, అమలులో కనబడే వ్యవస్థ లోపాలు ప్రభుత్వంపై ప్రత్యేక దృష్టి ఆకర్షించాయి. ముఖ్యంగా అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం పదేపదే స్పందించినా, వివిధ శాఖల్లో నియామకాలు%-%టెండర్లపై వస్తున్న విమర్శలు అధికార ప్రతిష్ఠను దెబ్బతీసాయి. భద్రతా వ్యవస్థ, శాంతిభద్రతల నిర్వహణలో పోలీసులు నిష్పక్షపాత ధోరణిని కోల్పోయారని ప్రతిపక్షం తరచూ విమర్శించింది. మత%-%జాతి ఆధారిత ఉద్రిక్తతలు పెరిగాయని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. పట్టణాభివృద్ధి, ట్రాఫిక్ నిర్వహణ, నీటి సరఫరా, మురుగు వ్యవస్థల సంస్కరణలపై దిశా నిర్దేశం లేకపోవడం కూడా హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రజలను ఇబ్బందుల్లో ఉంచింది. అదే సమయంలో ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రశంసలు పొందాయి. పల్లె పట్టణాల్లో అభివృద్ధి పనులకు అనేక నిధులు కేటాయించడం, పాడి పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేసే చర్యలు, డిజిటల్ సేవల విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక యూనివర్సిటీలు వంటి నిర్ణయాలు ప్రభుత్వానికి పాజిటివ్‌గా మారాయి. ముఖ్యంగా సంక్షేమం అభివృద్ధి అనే ద్వంద్వ ధోరణిలో ప్రభుత్వం తన గుర్తింపును నెలకొల్పేందుకు చేసిన ప్రయత్నాలు కనిపించాయి. మొత్తంగా రెండు సంవత్సరాల పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి స్పష్టమైన విజయాలు, ప్రాముఖ్యమైన లోపాలు రెండూ కలిసిన మిశ్రమ పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు అమలు దశకు చేరక పోవడం వల్ల ప్రజలలో ఆశావహ భావనతో పాటు ఆందోళన కూడా పెరిగింది. పరిపాలనా శైలి, ఆర్థిక నిర్వహణ, వ్యవసాయ%-%విద్యా%-%ఉద్యోగ వ్యవస్థల సంస్కరణ, నగరాభివృద్ధిఇవన్నీ రాబోయే సంవత్సరంలో ఈ ప్రభుత్వానికి ప్రధాన పరీక్షలు. ప్రజల అంచనాలు మరింత పెరిగిన తరుణంలో ప్రభుత్వం తన పనితీరును బలోపేతం చేసుకోవాల్సిన అవసరం అత్యవసరమైంది.

రెండేళ్ల పాలన రాష్ట్రానికి దిశా నిర్దేశం చేసినా, ఆ దిశలో సుస్థిరమైన అడుగులు వేయాల్సిన బాధ్యత మాత్రం ఇప్పుడు మరింత భారంగా అధికారంపై నిలిచింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## రసాయన ఆయుధాలు జీవ వైవిధ్య వినాశనాలు

మొదటి ప్రపంచ యుద్ధంలో విచక్షణారహితంగా వినియోగించిన రసాయన ఆయుధాల విధ్వంసం కారణంగా లక్షకు పైగా మరణాలు, మిలియన్ల ప్రజలు గాయపడడం జరిగింది. ఇలాంటి రసాయన ఆయుధాల వినియోగాన్ని పలు దేశాలు వ్యతిరేకించడంతో రెండవ ప్రపంచ యుద్ధంలో అతి పెద్ద ముప్పు తప్పినట్లు అయ్యింది. రసాయన ఆయుధాలు వ్యక్తులను, జీవులను గుర్తించవు. అన్ని జీవజాతులపై రసాయన ఆయుధాల దుష్ప్రభావం పడడం, వాతావరణ కాలుష్యం ఎక్కువ కాలం ప్రభావితం కావడం జరుగుతుంది. 1993లో జరిగిన రసాయన ఆయుధాల సదస్సు జరగడంతో 1997లో ఒక అంగీకారానికి రావడం, మానవాళి మనుగడ కోసం ఏక పక్షంగా రసాయన ఆయుధాల ఉపయోగాన్ని వ్యతిరేకించడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు రసాయన ఆయుధాల వాడకాన్ని తగ్గించడం లేదా నిషేధించడం జరగడంతో ప్రస్తుత సంక్షోభాల్లో అపార ప్రాణనష్టం తప్పినట్లు అయ్యింది.

రసాయన యుద్ధ బాధితుల జ్ఞాపకార్థ దినం రసాయన ఆయుధాల వాడకంతో జరిగిన ప్రాణనష్టంతో పాటు జీవకోటి, పర్యావరణంపై దుష్ప్రభావం జరగడాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 29 నవంబర్ రోజు "రసాయన ఆయుధ బాధితుల (లేదా మరణించిన వారి) జ్ఞాపకార్థ దినం (డే ఆఫ్ రిమంబ్రెన్స్ ఫర్ ఆల్ ది విక్టిమ్స్ ఆఫ్ కెమికల్ వార్‌ఫేర్)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ శాంతి, భద్రత, అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించడం, వాటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. రసాయన ఆయుధాల దుష్ప్రభావాలను గమనించిన ఐరాస కూడా ఈ దినోత్సవాన్ని గుర్తించడం జరిగింది.

రసాయన ఆయుధాల వర్గీకరణ:

జీవ వ్యవస్థ పై రసాయన ఆయుధాల ప్రభావాన్ని ఆధారంగా చేసుకొని నర్వ్ ఏజెంట్లు, బ్లిస్టర్ ఏజెంట్లు, ఛోకింగ్ ఏజెంట్లు, బ్లడ్ ఏజెంట్లు లాంటివి ఉన్నాయి. అతి ముఖ్యమైన రసాయన ఆయుధాల్లో సరీన్, సోమన్, తబున్, మస్టర్డ్ గ్యాస్, లివిసైట్, నైట్రోజన్ మస్టర్డ్, ఫాస్‌జీన్, క్లోరిన్, హైడ్రోజన్ సైనైడ్, సయనొజెన్ క్లోరైడ్, అడమ్‌సైడ్ లాంటి అనేక రసాయనాలు వస్తాయి. విచక్షణాజ్ఞానం లేని రసాయన ఆయుధాలు మానవాళి సమూల వినాశనానికి హేతువులుగా మారుతున్న తరుణంలో వాటి వినియోగాన్ని నిషేధించడంతో పాటు పక్కాగా అమలు చేయడం మన కనీస కర్తవ్యం అని తెలుసుకుందాం. సంక్షోభాలకు చోటులేని ప్రపంచాన్ని నిర్మించడంతో పాటు పలు సంక్షోభాల్లో రసాయన ఆయుధాలను వాడటం నేరమని నియమాలు పెడదాం.

# భారతీయ ఒక రూపాయి నోటు చరిత్ర

భారత దేశంలో ఒక్క రూపాయి నోటు ముద్రణ ఎప్పుడు జరిగిందో తెలుసా? వందేళ్ల క్రితం బ్రిటిష్ ఇండియాలో మొదటిసారి రూపాయి నోటును ప్రవేశపెట్టారు. నవంబర్ 30, 1917న తొలి రూపాయి నోటును బ్రిటిష్ పాలకులు విడుదల చేశారని రికార్డులు చెబుతున్నాయి. 1917 నుంచి 2017 మధ్య 125 రకాల విభిన్న నోట్లను ప్రాచుర్యంలోకి వచ్చాయి. దీని డిజైన్‌ను కూడా 28సార్లు మార్చారు. సంస్కృత పదమైన రూప్యకం నుండి రూపాయి వచ్చింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూపాయిని రూపాయి, రూపీ, రుపయ్యా అని పలుకుతారు. అస్సామీ, బెంగాలీ భాషల్లో మాత్రం రూపాయిని టాకా అని పిలుస్తారు. రూపాయికి వంద పైసలు. బ్రిటిషు వారి కాలంలో రూపాయికి 16 అణాలు. 1957లో రూపాయికి 100 పైసలుగా నిర్ధారించి, ఈ పైసలను నయా (హిందీలో "కొత్త") పైసలుగా పిలిచారు. భారతీయ కరెన్సీలో తొలిసారిగా వచ్చిన నోటు ఇదే. ఇంగ్లాండ్‌లో ఈ నోటును తొలిసారిగా ముద్రించారు. వాస్తవానికి1877లో షిర్కార్ పేరిట కశ్మీర్లో రూపాయి నోటు జారీ చేశారు. తొట్ట తొలి రూపాయి నోటును 30 /11 / 1917న మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. దానిపై "%× జూతీశీఎఱంవ్ శీ జుఘఎ%" అని రాశారు. అప్పటి బ్రిటిష్ పాలకుడు ఐదో కింగ్ జార్జ్ ఫోటో నోటుపై ఒక వైపున ఉండేది. తొలి రూపాయి నోటుపై ఎంఎంఎస్ గుబ్బే, ఏసీ మాక్‌వాట్టర్స్, హెచ్ డెన్నింగ్ అనే ముగ్గురు బ్రిటన్ ఆర్థిక కార్యదర్శుల సంతకాలు ఉండేవి. తెలుగు, ఉర్దూ సహా మొత్తం 8 భాషల్లో 'ఒక రూపాయి' అని నోటుకు మరోవైపు ముద్రించేవారు. నిజాం రాజ్యంలో 1919లో రూపాయి నోటును విడుదల చేశారు. తర్వాత 1943, 1946 లోనూ వీటిని నైజాం మార్కెట్లో ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యం తర్వాత తొలి రూపాయి నోటును 1948లో జారీ చేశారు. దానిపై మలయాళం మినహా 8 భారతీయ భాషల్లో వన్ రూపీ అని రాశారు. ఈ నోటు పరిమాణం, రంగు కూడా అంతకు ముందు నోట్ల కంటే విభిన్నంగా ఉండేవి. 1956లో కేరళ రాష్ట్రం ఏర్పాటయ్యాక రూపాయి నోటు మీద మలయాళం భాషను కూడా చేర్చారు. 1948 నుంచి 60 రకాల రూపాయి నోట్లు, వేర్వేరు సీరియల్ నంబర్లతో దర్శనం ఇచ్చాయి. 1949 వరకూ పాకిస్థాన్‌లోనూ రూపాయి నోటు చలామణిలో ఉండేది. నాటి ఆర్థిక కార్యదర్శి కేఆర్కే మీనన్ సంతకం చేసిన ఈ నోటు మీద బ్లాక్ ప్రింట్ వేసి పాక్‌లో చలామణి చేసేవారు. తర్వాత 1949లో వీటిని రద్దు చేశారు. 1949లో కొత్త డిజైన్ ప్రవేశపెట్టారు. దీనిపై అశోకుడి సార్‌నాథ్ స్తూపంపై ఉన్న నాలుగు సింహాల గుర్తును ముద్రించారు. దీన్నే మరుసటి ఏడాది భారత అధికారిక చిహ్నంగా ప్రకటించారు. 1969లో గాంధీ స్మారకంగా రూపాయి నోటు మీద ఆయన చిత్రాన్ని ఉంచారు. 1970 వరకూ భారత కరెన్సీని దుబాయ్, బహ్రెయిన్, మస్కట్, ఒమన్ లాంటి పర్షియన్, గల్ఫ్ దేశాల్లో ఉపయోగించేవారు. భారతదేశంలో అధికారక మారక ద్రవ్యంగా ఉపయోగించే వివిధ ద్రవ్య నోట్లలో ఒక రూపాయి నోటుకి ఒక ప్రత్యేకత ఉంది. భారతదేశంలో ఉపయోగించే ఒక రూపాయి నోటు మీద తప్ప, మిగతా అన్ని ద్రవ్య మారక నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటే ఒక రూపాయి నోటుపై మాత్రం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటుంది. అలాగే రూపాయి నోటు మీద తప్ప, మిగతా నోట్లపై రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంతకం ఉంటే ఒక రూపాయి నోటు పై సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ సంతకం ఉంటుంది. రెండు రూపాయలు లేదా అంతకన్నా ఎక్కువ విలువగల కరెన్సీ నోట్లు భారత రిజర్వ్ బ్యాంక్ ఆధీనంలోకి రాగా ఒక రూపాయి నోట్లు భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉంటాయి. రూపాయి నోటుపై ఒక రూపాయి అని తెలియజేసేలా రూపాయి నోటుకు ఒక వైపున (వెనుకవైపున) ఒక లేబుల్ గా భారతీయ భాషలలోని ముఖ్యమైన భాషలలో "ఒక రూపాయ" అని ముద్రించబడి ఉంటుంది. రూపాయి నోటు ముద్రితమైన తొలినాళ్ళలో "ఒక రూపాయ" అని వివిధ భాషలలో తెలియజేసే ఈ లేబుల్ పై తక్కువ భాషలలో ముద్రితమవగా, 1994 లో ముద్రణ నిలిపి వేసే నాటికి 13 భాషలకు చేరుకుంది.

రూపాయి నోట్ పై 1994 నాటికి ప్రత్యేక లేబుల్ పై ఒక రూపాయ అని చూపించే భాషలు 13, అయితే ఈ లేబుల్ లో అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషు కనిపించదు, దీనిలో భారతీయ భాషలు మాత్రమే ఉంటాయి. కానీ మొత్తం మీద చూస్తే ఇంగ్లీషు అక్షరాలలో వ్రాసిన "%ూచీజు =ఖ-ూజుజు%" అనే అక్షరాలే హైలెట్ గా ఉంటాయి.

రూపాయి నోటు యొక్క భాషల పలక మీద "ఒక రూపాయ" అని వ్రాయబడిన (వ్రాయబడుతున్న) భారతీయ భాషలు - 1.అస్సామీ, 2.బెంగాలీ, 3.గుజరాతీ, 4.కన్నడ, 5.కాశ్మీరీ, 6.కొంకణి, 7.మలయాళం, 8.మరాఠీ, 9.నేపాలీ, 10.ఒరియా, 11.పంజాబీ, 12.సంస్కృతం, 13.తమిళం, 14.తెలుగు, 15.ఉర్దూ (ఈ భాషలు ఇంగ్లీషు అక్షరమాల అనుసరించి అక్షర క్రమంలో కూర్చబడినవి, వీటిలో కొంకణి, నేపాలీ భాషలు కొత్తగా చేర్చ బడ్డాయి.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించాలి.

### జిల్లా కలెక్టర్ మరియు కమిటీ చైర్‌పర్సన్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, నవంబర్ 29, వుదయంప్రతినిధి:తిరుపతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల పట్ల స్వయంగా తనిఖీ చేసి తక్షణమే పరిష్కారం చూపుతూ నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్‌పర్సన్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ గారి అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు కమిటీ చైర్మన్ దగ్గు మళ్ల ప్రసాద్ రావు , ఎస్పీ సుబ్బరాయుడు, డిఆర్ఓ నరసింహులు, సత్యవేడు మరియు సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు ఆదిమూలం, నెలవల విజయశ్రీ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తిలతో కలిసి సమావేశం జరిగింది. చిత్తూరు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రధానంగా దీర్ఘకాలిక సమస్యకు తక్షణమే పరిష్కార మార్గాలను చూపడంతో పాటు,.. అధికారులు చిత్తశుద్ధితో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించి, పేదలకు అండగా ఉండాలని తెలిపారు. అధికారులు అంకిత భావంతో పని చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టి సమీక్షించిన ప్రతి అంశానికి త్వరితగతిన పరిష్కార మార్గాలను చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపేలా న్యాయం చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా ఎస్సి, ఎస్టీ లబ్ధిదారులకు గృహాలు మంజూరు పై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి గృహాలను మంజూరు చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారి నీ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎన్నవించుకోగ ఈ సమావేశంలో వారికి గుర్తింపు కార్డులను తెలిపారు. సత్యవేడు ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గం లోని పలు ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన సమస్యలపై వివరిస్తూ త్వరితగతన సమస్యల పరిష్కారానికి సంబంధిత డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ చెందిన



భూములు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలపై వివరిస్తూ అందరికీ న్యాయం జరిగేలా పరిష్కారం చూపాలని తెలిపారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కు సంబంధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థల సేకరణ కు పనులను పూర్తి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన కింద గృహాల మంజూరు విషయాలలో గృహ నిర్మాణ శాఖ వారు అర్హతను పట్టి మంజూరు చేయాలని తెలిపారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యుల దగ్గర నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, డీఎస్పీలు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓ లు రామ్మోహన్ , భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డీవీఎంసి సభ్యులు, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ పులివెందుల కళాశాల సివిల్ డిపార్ట్మెంట్ నందు రేవిట్ స్ట్రక్చర్స్ వర్కుషాప్

పులివెందుల, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు నందు గత సోమవారం నుండి 24వ తేదీ నుండి 29వ తేదీ శనివారం వరకు అరురోజులు పాటు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు బిల్డింగ్ మోడల్స్ డిజైన్ చేసి 3%ణ% సాఫ్ట్వేరర్ ప్రోగ్రాం అయినా రేవిట్ స్ట్రక్చర్స్ ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫాకల్టీ ట్రైనర్ అయిన . ప్రవల్లిక శిక్షన ఇవ్వడం జరిగింది. ఈ వర్క్ షాప్ గురించి కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫసర్ విష్ణు వర్ధన్ మాట్లాడుతూ బిల్డింగ్ నిర్మాణం నమూనా కి సంబందించిన ఇలాంటి వర్క్ షాప్ సమాచారం తో విద్యార్థులకు మంచి జాబ్స్ వచ్చే అవకాశం ఉ ంది అని అన్నారు. అలాగే వైస్



ప్రిన్సిపాల్ ప్రొఫసర్ శేష మహేశ్వరమ్మ మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఇలాంటి వర్క్ షాప్ సాఫ్ట్వేర్ కోర్సులును నేర్చుకోవడం వలన వ విద్యార్థులు ప్రతిభని మెరుగుపరుచుకోవచ్చు అని తెలిపారు మరియు సివిల్ విభాగాధిపతి ప్రొఫసర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమస్త అయిన ఏపీ ఎస్ ఎస్ డిసి వారు కలిపించే ఇలాంటి వర్క్ షాప్ ను విద్యార్థులు అందరు చక్కగా వినియోగించుకున్నారు అని అన్నారు. అదే విదంగా ఈ కార్యక్రమం లో వర్క్ షాప్ కోఆర్డినేట్రర్ డాక్టర్ జి. శివనాథరెడ్డి,ఇంచార్జ్ బి. దిలీప్ కుమార్ రెడ్డి మరియు ఇతర ఫాకల్టీ సభ్యులు ఎన్. మురళి మోహన్ ,బి. ఎల్. నిరంజన్ రెడ్డి ,ఎన్.మాధవరెడ్డి,ఎస్.జ్యోతిర్మయి మరియు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయలసీమ జిల్లాల యంగ్ కమ్యూనిస్టు సదస్సును జయప్రదం చేయండి



కర్నూలు నవంబర్ 29 వుదయం న్యూస్ ప్రతినిధి : డిసెంబర్ 19వ తేదీన కర్నూల్ నగరంలో జరిగే రాయలసీమ జిల్లాల యంగ్ కమ్యూనిస్టు సదస్సును జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గండల సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు శనివారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ రాయలసీమ జిల్లాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం నుండి దేశానికి ప్రధానమంత్రిని రాష్ట్రపతిని, కేంద్ర మంత్రులను, ముఖ్యమంత్రులను అందించినప్పటికీ అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు ఈ జిల్లాలోని యువత ఉన్నత చదువులు చదివి ఉపాధి కోసం బెంగళూరు ముంబై చెన్నై ఢిల్లీ వంటి ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఈ ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు సాధించకపోవడం పాలకుల నిర్లక్ష్యమన్నారు, ఈ జిల్లాలో నిత్యం కరువు నిలయం అవుతున్నాయని తక్కువ ఖర్చులతో పూర్తయ్య ప్రాజెక్టుల పైన కూడా పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎడారిగా మారి ప్రమాదం ఏర్పడిందన్నారు విభజన హామీలలో భాగమైన కడప స్టీల్ ప్లాంట్ గురించి ప్రభుత్వాలు మారుతా ఉన్న శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పెట్టడం లేదని ఆయన విమర్శించారు 2024 ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు నాయుడు నూతన పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తా ఉన్న ఇప్పటివరకు ప్రకటనలకే పరిమితమయ్యారు తప్ప యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కావున రాయలసీమ యువతకు జరుగుతున్న అన్యాయాల పట్ల పాలకుల నిర్లక్ష్యం పట్ల యువతలో చైతన్యం కలిగించి ఉపాధి హక్కును సాధించడం కోసం డిసెంబర్ నెల 19 వ తేదీన యంగ్ కమ్యూనిస్టు పేరుతో కర్నూల్ లో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులు రోషన్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పాల్గొంటున్నారని ఈ సదస్సులో రాయలసీమలో నూతన పరిశ్రమల స్థాపన కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు సాగించడానికి వేదిక కానంది కావున ఈ సదస్సు కూడా రాయలసీమ జిల్లాల నుండి అధిక సంఖ్యలో ఏఐవైఎఫ్ నాయకులు కార్యకర్తలు నిరుద్యోగులు పాల్గొని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నక్కీ లెనిన్ బాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాముడు, తిరుపతి జిల్లా కార్యదర్శి రామకృష్ణ, అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ వెంకటేశు, కడప జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, నంద్యాల జిల్లా అధ్యక్షులు రణత్, కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, జిల్లా ఆఫీస్ బేరర్స్ బిసన్న, రమేష్, రాజు, రాజీవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటం ఒంటిమిట్టలను కడపలో కలపండి.

### రాయచోటి వద్దు - కడపే ముద్దు.



కడప, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడం సరికాదని, జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 80 కిలోమీటర్ల పైబడి ప్రయాణం చేయాల్సి ఉంటుంది అని, 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కడప అన్ని రకాలుగా అందుబాటులో ఉంటుందని ఈ ప్రాంతాలను కడప జిల్లాలోని కలపాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఏవో గారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఓట్ల కోసం, సీట్ల కోసం ప్రజలను నానా ఇబ్బందులు పెట్టడం సరికాదని, నాలగడుపుల దూరంలో ఉన్న జిల్లా కేంద్రం కాదని! ఎక్కడో 80, కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతానికి కలపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పరిపాలన సౌలభ్యం కోసం ఉన్న జిల్లాలో కాదని, అదనపు జిల్లాలను ఏర్పర్చిన పాలకులు ఈ దూరాన్ని ఎందుకు లెక్కించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలు తిరగబడి ప్రశ్నించక ముందే అయ పరిసర ప్రాంతాలను దగ్గరలోని జిల్లా కేంద్రానికి కలపాలని, లేని పక్షాన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని దానికి పాలకులే కారణమవుతారని ఆయన తెలిపారు కార్యక్రమంలో సిద్ధపటం ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు ముందే అభివృద్ధి పనులను పూర్తి చెయ్యాలి

### శాఖల మధ్య సమన్వయంతో పని చేయడం ముఖ్యం

### మంత్రి కందుల దుర్గేష్

### ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి

రాజమహేంద్రవరం నవంబర్ 29 వుదయం ప్రతినిధి కలెక్టరేట్‌లోని పీజీ ఆర్ ఎస్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాలు %-% 2027 ఏర్పాట్ల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్న విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించబడింది. పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన అన్ని శాఖల నుంచీ పూర్తి స్థాయి హేతుబద్ధ నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు %-% 2027 కోసం ముందస్తు ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్ర సమీక్ష జరిపామని తెలిపారు. ఈ సమావేశం రాబోయే పుష్కరాలకు ఒక శుభారంభం అని పేర్కొన్నారు. ఉభయ గోదావరి జల్లాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా పుష్కరాలకు భారీ స్థాయిలో సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ఇప్పటికే అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనాలతో ముందుకొచ్చారని వివరించారు. పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారి వీరపాండియన్ ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించిందని, కేబినెట్ సబ్ కమిటీ కూడా ఏర్పాటుచేసినట్టు గుర్తుచేశారు. ఈసారి పుష్కరాలు గతం కన్నా మరింత ప్రత్యేకంగా ఉండబోతున్నందున ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు. అలాగే ప్రతిష్టాత్మక అఖండ గోదావరి ప్రాజెక్టును పుష్కరాల నాటికి పూర్తి చేసి, భక్తులకు పర్యాటక అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజా ప్రతినిధుల నుంచి సంబంధిత ప్రాంతాల పనుల వివరాలు సేకరించి, అన్ని ప్రతిపాదనల్లో చేర్చాలని కూడా మంత్రి సూచించారు. పుష్కరాలు నేపథ్యంలో రద్దీని సమర్థవంతంగా అమలు ప్రణాళికలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా ట్రాఫిక్ మేనేజ్మెంట్ పార్కింగ్ వ్యవస్థ ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులు సూచనలు అనుసరించి ఘాట్‌ల అభివృద్ధి, మురుగునీటి పారుదల, శానిటేషన్ సిబ్బంది బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు శానిటేషన్ సిబ్బందికి గౌరవభత్యం ఇవ్వాలని, మురుగునీటి పారుదల వ్యవస్థను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. నిధులు



కేటాయింపు పై 2026- 27 రాష్ట్ర కేంద్ర బడ్జెట్ లో తగిన నిధులు ప్రతిపాదన కు మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ద్వారా చొరవ చూపాలని పేర్కొన్నారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మీడియాతో మాట్లాడుతూ%ా% పుష్కరాల ఏర్పాట్లను అత్యంత ఉన్నత స్థాయిలో నిర్వహించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి సమన్వయం చేసుకుంటున్నారని తెలిపారు. అధికారులకు రోడ్డు రవాణా, రైలు సేవలు, పారిశుద్ధ్యం, నీటి నాణ్యత, రద్దీ నియంత్రణ, పర్యాటక సదుపాయాల , రవాణా సదుపాయాలు, దేవాలయాలు అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, వంటి అంశాల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తగిన నిధులు విడుదల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి తెలియ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డి ఆర్వో టి సీతారామ మూర్తి, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, ఆర్డీవో లు రాణి సుస్మిత, ఆర్ కృష్ణ నాయక్, జిల్లా అధికారులు కె గోపినాథ్, ఎస్బివి రెడ్డి, వి శాంతామణి, కె బాలకృష్ణ, టి తిలక్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గన్నారు.


# కాటసాని వెంకట్ రెడ్డి కి నాగార్జునరెడ్డి ఘన సన్మానం.

### తనకు ఉన్నంతలో పదిమందికి సహాయం చేయాలనే తపన.



పోరుమామిళ్ల, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాలలో పోరుమామిళ్ల మండలం తోకలపల్లి గ్రామానికి చెందిన కాటసాని వెంకట్ రెడ్డికి వారు చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి హైదరాబాదు రవీంద్ర భారతిలో డాక్టర్ రేట్ ఇచ్చినందున శనివారం మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కాటసాని వెంకట్ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టి 21 సంవత్సరాలు ఆర్మీలో పని చేయడం జరిగిందన్నారు. గత 12 సంవత్సరాలుగా శ్రీరామ సేవా సమితిని స్థాపించి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పేద విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు తదితర వస్తువులు ఇవ్వడం, అలాగే దేవాలయ నిర్మాణాలకు సహాయం చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలో మందులు,నిత్యవసర వస్తువులు,కూరగాయలు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. తనకున్నంతలో పదిమందికి సహాయం చేయాలన్న తపనతో ఆయన సేవలను గుర్తించి వెంకట్ రెడ్డిని సన్మానించడం జరిగిందని తెలిపారు. ఇటువంటివారు ప్రజలకు నిస్వార్థంగా పనిచేయడం చాలా అరుదుగా ఉంటారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణ శారద డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నెల్లూరులో డ్రగ్స్,గంజాయి ముఠా పై చర్యలు తీసుకోవాలి.




కడప, నవంబర్ 29,(వుదయం ప్రతినిధి) నెల్లూరు డి వై ఎఫ్ ఐ నగర నాయకుడు పెంచలయ్యను హతమార్చిన గంజాయి ముఠాను,దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి. డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్. నెల్లూరు జిల్లాలో డివైఎఫ్ఐ నాయకుడిని హతమార్చిన గంజాయి ముఠా ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ నెల్లూరులో డివైఎఫ్ఐ నాయకులు పెంచలయ్య తాను నివాసం ఉండే ప్రాంతంలో యువకులను మత్తు పదార్థాలకు బానిసలుగా చేస్తూ గంజాయి విక్రయిస్తున్న ముఠాను అడ్డుకునేందుకు వారిపై పోలీసులకు పిర్యాదు చేసి ఆ ప్రాంతంలో యువకులకు గంజాయి అందకుండా మత్తు పదార్థాలకు బానిసవ్వకుండా గంజాయి ముఠా పై పోరాటం చేశాడని వారు తెలిపారు. దీనిని మనసులో పెట్టుకొని కక్షపూరితంగా గంజాయి ముఠా ఓర్వలేనితనంతో ఎలా అయినా సరే పెంచలయ్యను హతమార్చాలని కక్ష్యతో దారిలో కాపు కాచి హతమార్చడం జరిగిందని ఈ ఘటనని డివైఎఫ్ఐ ఖండిస్తుందని వారు తెలిపారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ ముఠా అరాచకాలు ఎక్కువయ్యాయి అన్నారు. వీటిని అరికట్టడంలో పాలకవర్గం పూర్తిగా విఫలం చెందిందన్నారు. గంజాయి ముఠా ఏ స్థాయికి వెళ్లిందంటే నిందితులను పట్టుకోవడానికి వెళ్లిన పోలీసులపై దాడులకు తెగబడే స్థాయికి గంజాయి బ్యాచ్ వెళ్లిందంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. డ్రగ్స్ గంజాయి పైన డివైఎఫ్ఐ పోరాటం కొనసాగుతుందని దాడులకు భయపడేది లేదని భవిష్యత్తులో అంతం డివైఎఫ్ఐ పంతంగా ముందుకు సాగుతామని నెల్లూరులో డివైఎఫ్ఐ నాయకులు పెంచలయ్య ను హతమార్చిన గంజాయి ముఠాను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# సిఎస్ విజయానంద్ పదవీ కాలం మరో 3 నెలలు పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం.

అమరావతి నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా 2026 ఫిబ్రవరి 28 వరకూ పొడిగించేందుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాస్తవానికి ఈనెల 30న సిఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా డిశంబరు 1నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పోడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) ఈమేరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది

వుదయం



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్



నారాయణపేట టౌన్ నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రాఘుపాల్ అన్నారు. శనివారం పట్టణానికి చెందిన పోలేమోని సతీష్ కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిజెపి నాయకులు రఘువీర్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రఘుపాల్ మాట్లాడుతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపి. సూచించారు. పేదవారికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎంపి అరుణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శీల చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ఎస్సీ మోర్చ జిల్లా నాయకులు సైద ప్ప తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే తయారీ యూనిట్ ను పరిశీలించిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

హనుమకొండ, నవంబర్ 29 (వుదయం జిల్లా ప్రతినిధి): కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్‌ను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి పరిశీలించారు. కాజీపేట లోని రైల్వే తయారీ యూనిట్‌ను నేడు, నవంబర్ 29, 2025న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ బిజయ్ కుమార్ రత్‌బీ సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్‌బీ ఆర్‌విఎన్‌ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.వి. సాయిప్రసాద్‌బీ దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్ మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. రైల్వే తయారీ యూనిట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను పరిశీలించారు. 75% పనులు పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టును వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని గౌరవనీయ కేంద్ర మంత్రి తెలియజేశారు.



ఆర్ ఎం యులో 16 కోచ్ మేము రేక్‌లను తయారు చేయాలని ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. రాబోయే రైల్వే తయారీ యూనిట్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతంలోని యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధిని కల్పిస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు అపూర్వమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని గౌరవనీయ కేంద్ర మంత్రి పేర్కొన్నారు, అవి వందే భారత్ రైళ్లు, విద్యుదీకరణ, కొత్త రైళ్లు, అమృత్ స్టేషన్లు, మొదలైనవి ముందుగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగత ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్టు ముఖ్యాంశాలను ఆర్వీనల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పివి. సాయిప్రసాద్ మీడియాకు వివరించారు. ఉదయం జి. కిషన్ రెడ్డి వరంగల్ రైల్వే స్టేషన్‌ను కూడా పరిశీలించారు, అక్కడ రైలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు ప్రయాణీకుల అనుభవాన్ని పెంచడం లక్ష్యంగా స్టేషన్‌లో అందించిన ప్రయాణీకుల సౌకర్యాలు మరియు సౌకర్యాలను ఆయన సమీక్షించారు. దక్షిణ మధ్య రైల్వే సీనియర్ అధికారులు హాజరయ్యారు.

# బిజెపి బిఆర్ఎస్ లోపకారి ఒప్పందంతోనే 42 శాతం రిజర్వేషన్లకు బ్రేక్

**- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అత్తర్**




మహబూబ్ నగర్ నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో వెనకబడిన బీసీ కులాలకు రాజకీయాలలో 42 శాతం బి రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కమిషన్ ద్వారా తీసుకొచ్చిన జీవోను టిఆర్ఎస్, బిజెపి లోపాకారి ఒప్పందంతోనే కోర్టు బ్రేక్ వేసిందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ ఆరోపించారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో బీసీ కమిషన్ ద్వారా సమగ్ర కుల సర్వే చేసి, అసెంబ్లీలో చర్చించి ,అన్ని పార్టీల ఆమోదం తోటే గవర్నర్ కు పంపినట్లు గుర్తు చేశారు. బీసీలను రాజకీయంగా అడ్డుకునే కుట్రలో భాగంగానే టిఆర్ఎస్ బిజెపి పార్టీలు లోపకారి ఒప్పందం చేసుకొని కోర్టులో కేసు వేయించి బ్రేక్ వేసినట్లు వారు వెల్లడించారు. ఈ రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు 2019లో 22.78 శాతంగా ఉంటే 2025లో 21.39 శాంతంగా రిజర్వేషన్లు ఉన్నాయని తెలిపారు. ఇటీవలి కాలంలో ఎక్కువ గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో కలవడం, కొత్తగా 223 గ్రామ పంచాయతీలు ఏర్పడడంతో 0.50 శాతం తగ్గితే, జగిత్యాల, హనుమకొండ జిల్లాలో 27 శాతం పైగా బీసీలకు లబ్ధి చేరిన విషయం ప్రతిపక్ష పార్టీలకు తెలియదా అని వారు ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికలు మొదలుకొని మొన్న జరిగిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వరకు ఓటమితో కృంగిపోతున్న కేటీఆర్ బీసీలకు 17 శాతం ఇచ్చారని ఏ రకంగా అబద్ధాల చెబుతారో ఈ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. ముందుగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు వాళ్ళ ఆస్తుల పంచాయితీ, పార్టీలో కుంపట్లు సరి చేసుకున్న తర్వాత రాష్ట్ర ప్రజల బాగోగుల గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఈ రాష్ట్రంలో గ్రామపంచాయతీల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వమిచ్చే నిధులపై ఆధారపడి ఉంటుందని అందుకోసమే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈర కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం బిజెపి ప్రభుత్వం మెడలు వంచైనా సరే 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అందుకు అందర్నీ కలుపుకొని పోరాటం చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి చెందాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా పార్టీ అధ్యక్షుడి నియామకం కోసం జాతీయ పార్టీ నియమించిన పరిశీలికలు ఆశావాహుల నుండి 14 దరఖాస్తులు తీసుకున్నారని తెలిపారు. ఢిల్లీకి పంపిన 3 పేర్లలో నా పేరు చేర్చినందుకు ప్రత్యేకంగా అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన సంజీవ్ ముదిరాజ్ తో కలిసి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రాముల యాదవ్ ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# టి ఆర్ పి పార్టీ లొ చేరిన టీడీపీ రాష్ట్ర నాయకులు




భూపాలపల్లి నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి పార్టీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఎం ఎల్ సి సమక్షంలో క్యూ న్యూస్ ఆఫీసులో తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్పీకే సాగర్ మరియు వారి బృందం జిల్లా నాయకులు పార్టీ లొ చేరడం జరిగింది తీన్మార్ మల్లన్న సగరువంగా సాగర్ ని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు పనిచేయాలని 2028 రాజ్యాధికార పార్టీ అధికారమే దెయ్యంగా పనిచేయాలని సాగర్ కి సూచన చేయడం జరిగింది రాష్ట నాయకులు ఎస్పీకే సాగర్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతానికి మరియు తీన్మార్ మల్లన్న ను సీఎం నీ చేయడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పని చేస్తానని ఎస్ పీ కే సాగర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి శ్రీకాంత్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీలత శ్రీధర్ గంధం రాకేష్ కళ్యాణ్ శ్రీధర్ రమ్య తదితరులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నాయకత్వ పట్టుదల దేశానికి చాటి చెప్పింది

**- 4 కోట్ల తెలంగాణ ప్రజల గుండె ప్రభంజనం కేసీఆర్**

**- బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి**




నారాయణపేట టౌన్ నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం భారత చరిత్రలో ఒక విశిష్టమైన ఘట్టం, కెసిఆర్ నాయకత్వ పట్టుదల దేశానికి చాటి చెప్పిందని బిఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా సింగారం చౌరస్తా లోని పార్టీ కార్యాలయంలో శనివారం దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు అయిన ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేయడంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) పోషించిన పాత్ర తిరుగులేనిది అన్నారు. 2001లో ఉద్యమాన్ని పునర్నిర్మించడం నుండి 2014లో రాష్ట్రాన్ని సాధించడం వరకు ఆయన ప్రయాణం నిరంతర పోరాటానికి, వ్యూహ చతురతకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రాంతీయ ఆకాంక్షలకు ఒక బలమైన రాజకీయ వేదికను ఏర్పాటు చేసి, ఉద్యమానికి పునరుజ్జీవం కల్పించారు. ఆ సమయంలో చాలా మంది ఆయన్ని ఒక్కడే ఉన్న పార్టీ అని ఎగతాళి చేశారు. కానీ కేసీఆర్ నేను ఒక్కడినే కానీ ఒక్కడితో 4 కోట్ల మంది తెలంగాణ తనతో ఉన్నారని సవాలు విసిరి పోరాటం కొనసాగించి నేడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ కి దక్కిందని అన్నారు. 2009లో నవంబర్ 29న తెలంగాణ వచ్చేవరకు దీక్ష విరమించను అని ప్రకటించి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమానికి అత్యంత కీలకమైన మలుపుగా నవంబర్ 29 ని దీక్ష దివాసుగా ప్రకటించి నేడు వేడుకలు జరుపుకుంటున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఈ దీక్ష ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో చర్చకు తీసుకొచ్చింది. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించడంతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ దీక్ష ఫలితంగానే కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం గారు 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు చారిత్రక ప్రకటన చేశారు. తెలంగాణ చరిత్రలో ఉద్యమ నాయకుడిగా, రాష్ట్ర సాధకుడిగా కేసీఆర్ స్థానం సుస్థిరం అని ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా మాజీ టిఆర్ఎస్ అధ్యక్షులు విటల్ రావు ఆర్య, నారాయణపేట పట్టణ అధ్యక్షులు విజయ సాగర్, చెన్నారెడ్డి, నారాయణపేట మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వివిధ గ్రామాల నుండి వచ్చిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు.

# భూపాలపల్లి జిల్లా జడ్జి ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 29(వుదయం జిల్లా ప్రతినిధి): భూపాలపల్లి జిల్లా జడ్జి సిహెచ్ రమేష్ బాబు ను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శనివారం పువ్వుల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చట్టం శాసన వ్యవస్థ సమన్వయం, శాంతి భద్రతల నిర్వహణ, కేసుల వేగవంతమైన పరిశీలన వంటి అంశాలపై పరస్పర చర్చలు జరిపారు. జిల్లాలో న్యాయ వ్యవస్థ మరియు పోలీసు వ్యవస్థ మధ్య మరింత సమన్వయం పెంపొందించేందుకు చేపడుతున్న చర్యలపై కూడా ఎస్పీ జిల్లా జడ్జి కు వివరాలు అందించారు. జిల్లాలో శాంతి భద్రతల స్థితిగతులు, నేరాల నియంత్రణ, పౌరులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. పోలీసు న్యాయ వ్యవస్థల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఇరువురు అభిప్రాయపడ్డారు.

# వేంసూర్ ఎస్ ఎస్ టి చెక్ పోస్టును సందర్శించిన ఏఎస్పీ వసుంధర యాదవ్



సత్తుపల్లి నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): కల్లూరు ఏ ఎస్ పి వసుంధర యాదవ్ శుక్రవారం డివిజన్‌లోని వేంసూరు ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్‌ను సందర్శించి, బృందం పనితీరును పరిశీలించారు. ఆమె వాహనాల తనిఖీలు, సిబ్బంది నియామకం, వీడియోగ్రఫీ మరియు ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండటాన్ని సమీక్షించారు. అన్ని తనిఖీలలో అప్రమత్తతను పాటించాలని, పారదర్శకతను నిర్ధారించాలని మరియు ఎన్నికలకు సంబంధించిన ఏవైనా ఉల్లంఘనలకు తక్షణమే స్పందించాలని ఆమె ఎస్ ఎస్ టి బృందానికి సూచించారు. కార్యక్రమంలో సిఐ ముత్తులింగం వేంసూర్ ఎస్సై కవిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ సాధించుకున్నం

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




జయశంకర్ భూపాలపల్లి(మంథని) నవంబర్ 29(వుదయం జిల్లా ప్రతినిధి): ఆనాడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటిపెట్టిన దీక్షాదివస్ చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. దీక్షాదివస్ సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలలోని రోగులకు బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంకురార్పణ, ఆవిర్భావానికి, అభివృద్ధికి దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలువడానికి దీక్షాదివస్ కారణమని, ఆనాడే బీజం పడిందన్నారు. దీక్షాదివస్‌తోనే రాష్ట్రంలోని ఉద్యమకారులు, సబ్బండవర్గాలు ఒక్కటై ముందుకు సాగామని, కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ సాధించుకున్నామని ఆయన తెలిపారు. ఆనాడు తెలంగాణాను వ్యతిరేకించినోళ్లు ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పదవులు అనుభవిస్తున్నారని, అందుకు కారణం తెలంగాణ సృష్టికర్త, తెలంగాణ గాంధీగా ఉన్న కేసీఆర్ కారణమని చెప్పుచ్చున్నారు. తెలంగాణ లేకపోతే ఈనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అనేది ఉండేది కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతి ఏటా దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మధిర మండలంలో రెండో రోజు 27 నామినేషన్లు దాఖలు.



మధిర,నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): మధిర మండలంలో వివిధ గ్రామ పంచాయతీలకు రెండో రోజు శుక్రవారం 27 నామినేషన్లు దాఖలైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి బి వెంకటేశ్వర్లు తెలిపారు. వివిధ గ్రామపంచాయతీలో దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. మల్లారం 2, సిరిపురం 3, ఆత్కూర్ 4, వెంకటాపురం 1, దెందుకూరు 2, మహాదేవపురం 1, తొండల గోపవరం 1, మాటూరు1, కాజీపురం 2, బయ్యారం 2 చిలుకూరు 2 రాయపట్నం 2, నక్కలగరుబు 1, ఖమ్మంపాడు 1, కు నాగవరప్పాడు 2 చొప్పున గ్రామపంచాయతీల సర్పంచులకు నామినేషన్ దాఖలు అయ్యాయి. మొదటిరోజు దాఖలైన 19 నామినేషన్లుతో కలిపి మధిర మండలంలో మొత్తం 46 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వార్డులకు మొత్తం 57 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ దాఖల చేసినవారిలో ఆత్కూరు నుండి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు దివంగత నేత ధారా బాలరాజ్ సతీమణి ధార సరస్వతి బాలరాజు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నామినేషన్ దాఖలు చేశారు. మల్లారం పంచాయతీ నుండి సిపిఎం మాజీ సర్పంచ్ మందరపు ఉపేంద్ర సతీమణి మందడపు లక్ష్మీ నామినేషన్ దాఖలు చేశారు. రాయపట్నం గ్రామపంచాయతీకి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మార్నీడు పుల్లారావు నామినేషన్ దాఖలు చేశారు. దెందుకూరు గ్రామపంచాయతీ నుండి పగిడిపల్లి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. నాగవరప్పాడు గ్రామపంచాయతీ నుండి భీమనబోయిన ఈశ్వరమ్మ నామినేషన్ దాఖలు చేశారు.

# హెల్మెట్లు, సీట్ బెల్టుల డ్రైవర్లకు రక్షణ కవచాలు: ఎస్సై కవిత



సత్తుపల్లి నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): హెల్మెట్లు,సీట్ బెల్టుల వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వేంసూర్ ఎస్సై కవిత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ భాగంగా వేంసూరు మండలం మర్లపాడులో వాహనాల తనిఖీలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి పట్టుబడిన పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్‌లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు. తరచుగా పరధ్యానంలో వాహనాలు నడుపుతూ.. ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఏన్కూరు పోలీస్ స్టేషన్లో అల్లర్ల నియంత్రణ డ్రిల్ కార్యక్రమం




ఏన్కూర్ నవంబర్ 29 (వుదయం ప్రతినిధి ): కల్లూరు డివిజన్‌లోని అన్ని ఎస్ హెచ్ ఓ లకు కల్లూరు ఏఎస్పి వసుంధర యాదవ్ ఐపిఎస్ సూచించిన విధంగా అల్లర్ల నియంత్రణ డ్రిల్ కార్యక్రమంను ఏన్కూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై సంధ్య శనివారం నిర్వహించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో పూర్తి సిబ్బంది భాగస్వామ్యం నిర్ధారించబడిందని. షీల్డ్ నిర్మాణాలను, అడ్వాన్స్-రిట్రీట్ కదలికలను, లాఠీని ఉపయోగించడం మరియు గుంపును చెదరగొట్టే వ్యూహాలను అభ్యసించారు. ఈ డ్రిల్ ఎల్ మరియు వో పరిస్థితులలో యూనిట్ సంసిద్ధతను, జట్టు సమన్వయాన్ని మరియు వేగవంతమైన ప్రతిస్పందనను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని ఎస్ఐ సంధ్య తెలిపారు. కార్యక్రమంలో ఏన్కూర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి నవంబర్ 29(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా పార్టీ భవన్‌లో దీక్ష దివాస్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్ గారు అధ్యక్షతవహించగా, ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హాజరయ్యారు. ముందుగా నాయకులు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు సమర్పించి, వారి అమర త్యాగాలను స్మరించారు. అనంతరం తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి గౌరవ నివాళులు అర్పించారు. తరువాత బిఆర్ఎస్ జిల్లా పార్టీ భవన్ వద్ద దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర నిర్మాణ మహాయజ్ఞ సారథి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సంద ర్భంగా మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దీక్షా దివాస్ అనేది తెలంగాణ చరిత్రలో ఒక మహోన్నత దినం. తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన కేసీఆర్ గారి దీక్షతోనే ప్రజల మనసుల్లో ఆశాకిరణం వెలిగింది. కరీంనగర్ నుంచి సిద్దిపేట వెళ్తున్న మార్గంలో అరెస్ట్ చేసి జైలుకు పంపించినా ఆయన ధైర్యం తగ్గలేదు. చచ్చుడా తెలంగాణ తెచ్చుడా అనే నినాదంతో ఆయన చేసిన పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది" అని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిన ప్రజానాయకుడు కేసీఆర్. రైతుల కష్టాలు తీర్చడానికి, వారి జీవితాల్లో వెలుగు నింపడానికి రైతు బంధు, రైతు భీమా వంటి చారిత్రక పథకాలు అందించిన నాయకుడు కేసీఆర్ గారే" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ గారు, ఓదెల మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మాజీ ఎంపీపీ సంపత్, సింగల్ విండో చైర్మన్ సందీప్ రావు, పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజకుమార్, మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, ఐరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా trsv యూత్ ప్రెసిడెంట్ కొయ్యడ సతీష్ గౌడ్, బోయిని రాజమల్లయ్య, సుర శ్యామ్,మైలారం నారాయణ, సలేంద్ర రాములు యాదవ్, తీగల సదయ్య, ముత్యాల రాజయ్య, మేడగుని శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ మోబిన్, పెంచల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, కార్తీక్, బిక్షపతి, స్వామి, సరేష్ ,బికమ్ ప్రశాంత్, శ్రీనివాస్, ఖాదర్ ఖాన్, వెన్నం రవీందర్, వడ్డపల్లి తిరుపత్, కాశీపక వాసు, లవన్, మధు, ప్రసాద్, సతీష్.

## దిక్షా-దివాస్ సందర్భంగా కేసిఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం



ధర్మపురి నవంబర్ 29(వుదయం విలేకరి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో కేసిఆర్ దిక్షా–దివాస్ నవంబర్ 29ని పురస్కరించుకుని కేసిఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం చేసి నవంబర్ 29 దీక్షా ఫలితంగా డిసెంబర్ 9 ప్రకటన,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ పోరాటాన్ని, నాటి ఉద్యమ స్మృతులను నెమరు వేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి బిసగొని శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి ఆశోక్ రావు, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మకంటి గంగారాం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బోజ్జ మహేష్, మాజి వార్డు సభ్యులు పిట్ట ప్రేమ్ సాగర్.

# డిసెంబర్ 31లోపే ఆసుపత్రి రిన్నోవేషన్ పనులు పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, రామగుండం, నవంబర్–29(వుదయం ప్రతినిధి) డిసెంబర్ 31 లోపే ఆసుపత్రి రిన్నోవేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం గోదావరిఖని (రామగుండం) ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని (రామగుండం) జనరల్ ఆసుపత్రిలో చేపట్టిన రినోవేషన్ పనులు డిసెంబర్ 31 నాటికి పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న క్రిటికల్ కేర్ భవనంలో అవసరమైన పరికరాలను త్వరగా తెప్పించుకొని సేవలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ , బ్లడ్ బ్యాంక్, సదరం బ్లాకు ను పరిశీలించారు. ఆసుపత్రి పాత భవనం వెనక సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. అనంతరం రామగుండం మండలం మల్యాలపల్లి లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. అరుణ, ఆర్.ఎం.ఓ డాక్టర్ కృపా బాయ్, ఇంచార్జ్ ఆర్.ఎం.ఓ. డాక్టర్ రాజు, టి.ఎస్.ఎం.ఐ.డి.సి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనరులపై కాంగ్రెస్ విధ్వంసం
## మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డి



పెద్దపల్లి, నవంబర్ 29(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం,కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలాల మధ్య మానేరు నదిపై రూ.24 కోట్లతో నిర్మించిన గుంపుల–శంభునిపల్లి చెక్ డ్యామ్ ధ్వంసం కావడంపై జరుగుతున్న రాజకీయ ఆరోపణలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మానుకోవాలని, దీనిపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లా దుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలైన ప్రకృతి వనరుల విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని, ముఖ్యంగా ఇసుక దోపిడీ మరింత పెరిగిందని ఆ రోపించారు. బీఆర్ఎస్ హయాంలో అక్రమ ఇసుకదందాకు వ్యతిరేకంగా ఎన్జీటీలో పోరాటంచేయగా,న్యాయస్థానం సంబంధిత అధికారులకు రూ.50 కోట్ల జరిమానా విధించిందని గుర్తు చేశారు. ఈ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెం డింగ్‌లో ఉంది. ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని, మానేరు పేరు చెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు.చెక్ డ్యామ్ కూలిపోవడంపై స్థానిక ఎన్నికల లబ్ధి కోసం నాయ కులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు తప్ప రైతులకు మేలు చేసే ఆలోచన లేదన్నారు.చెక్ డ్యామ్‌కు నష్టం జరిగిందని ఇరిగేషన్ డీఈ నవంబర్ 22న జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో రూ.3 కోట్ల ఆస్తి నష్టంపై ఫిర్యాదు చేశారని సురేష్ రెడ్డి తెలిపారు.నవంబర్ 23న తీసిన ఫోటోలలో,చెక్ డ్యామ్ పక్కన జిలెటిన్ స్టిక్స్ పెట్టి పేల్చినట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆధారాలను చూపించారు.చెక్ డ్యామ్ కూలింది పేలుడు వల్లనా లేక గత ప్రభుత్వంలో జరిగిన నాణ్యత లోపం వల్లనా అనేదానిపై ప్రభుత్వం వెంటనే నిపుణుల కమిటీని వేసి,సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.చెక్ డ్యాము పేల్చివేతపై న్యాయ విచారణ జరిపించడానికి ఎమ్మెల్యే విజయరమణారావు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. జిలెటిన్ స్టిక్స్ వినియోగించి పేల్చారని ఇరిగేషన్ అధికారులు, నాణ్యతా లోపమని ప్రస్తుత ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేతలే కూల్చారని బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.చెక్ డ్యాము పేల్చివేయడం వల్ల వాగులో చుక్కనీరు లేకుండా పోయిందని, భూగర్భ జలాలు 2–3 మీటర్ల లోతుకు వెళ్ళిపోయాయని,రబీ పంట కోసం నాటు వేసుకున్న రైతులకు నీటి భద్రతపై ఆందోళన నెలకొందని,రైతుల కంట కన్నీరు తూడిచేదెవరని నిలదీశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కట్టిన ఐదు చెక్ డ్యామ్‌లలో మూడు కొట్టుకుపోయాయని గుర్తు చేశారు.గుంపుల వద్ద చెక్ డ్యాం పేల్చివేసిన వారినెవ్వరినీ వదిలిపెట్టబోమని, న్యాయస్థానంలో దోషులుగా నిలబెడతామని సురేష్ రెడ్డి హెచ్చరించారు.ఓదెల మండలం మడక వద్ద రూ.13.5 కోట్లతో కట్టిన చెక్ డామ్‌తో సహా కూలిపోయిన చెక్ డామ్‌లను పునర్నిర్మించాలని,నిర్వహణకు మరియు నిఘా కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండాలని డిమాండ్ చేశారు.వందలకోట్లు పెట్టి నిర్మిస్తున్న చెక్ డ్యాములపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల తీవ్ర అసహనం తెలిపారు.జిల్లా స్థాయి సాండ్ కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ పూర్తి బాధ్యులు అవుతారని హెచ్చరిస్తూ,రాజకీయాలకు అతీతంగా,ప్రజా ధనం వృథా కాకుండా,ఈ ప్రాంత రైతుల పక్షాన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# పట్టణ అభివృద్ధికి శరవేగంగా అడుగులు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి నవంబర్ 29 (వుదయం విలేకరి): పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తుందని,కొన్నిఅభివృద్ధి పనులు ప్రగతి దశలో ఉన్నాయని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విద్య వైద్య రంగానికి నూతన వసతులు కలిపిస్తామని,ధర్మపురి డంపింగ్ యార్డు తరలింపునకు చర్యలు వేగవంతం చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.శనివారంధర్మపురి మండల కేంద్రంలోని గోదావరి ఒడ్డున ఉన్న డంపింగ్ యార్డు సమస్యను స్థానిక నాయకులు వివరించడంతో, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే స్పందించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో పాటు, హైదరాబాదు నుండి ప్రత్యేక రీసైక్లింగ్ నిపుణులను పిలిపించి డంపింగ్ యార్డు పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డును పూర్తిగా తరలించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆధునిక రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నియమావళి ముగిసిన వెంటనే శాఖాధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి,అమలు కార్యక్రమాలను ఖరారు చేస్తామని స్పష్టం చేశారు.రానున్న గోదావరి పుష్క రాలను దృష్టిలో ఉంచుకొని ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంద ని మంత్రి పేర్కొన్నారు.పుష్కరాల ఏర్పాట్లు హడావిడిగా కాకుండా ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్రంగా పూర్తి చేస్తాం అని తెలిపారు. అదేవిధంగా శివరేజి ప్లాంట్ ఏర్పాటు పనులు కూడా ప్రగతి దశలో ఉన్నాయని చెప్పారు.డంపింగ్ యార్డు తరలింపు, రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కోసం ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం వెనుకాడదని మంత్రి స్పష్టం చేశారు.అభివృద్ధి కార్యక్రమాలలోభాగంగాధర్మపురిలో విద్యా, వైద్య రంగాలకు నూతన వసతులు కల్పిస్తామని తెలిపారు.

ధర్మపురి లో డిగ్రీ కళాశాల మంజూరు కాగా, జూన్ నెల నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని,మండ లంలో పోస్ట్ మార్టం యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు,నైట్ కళాశాల ప్రారంభానికి కూడా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లలోని వ్యర్థాలను వర్మీ కంపోస్ట్ తయారీకి వినియోగించాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



దర్మపురి నవంబర్ 29 (వుదయం విలేకరి): ఇళ్లలోని వ్యర్థాలను వర్మీ కంపోస్ట్ తయారీకి ఉపయోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ అన్నారు. శనివారం ధర్మపురి పట్టణం లోని డంపింగ్ యార్డును సందర్శించా రు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో ఉత్పత్తి అవుతున్న చెత్తను సకాలంలో డంపింగ్ యార్డ్ కు తరలించాలని సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానాలను కచ్చితంగా అమలు చేయాలని అధికా రులను ఆదేశించారు.ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛ ఆటోల కార్మికులు తడి పొడిచెత్త తో పాటు ఇతర వ్యర్థాలను వేరు చేసి తరలించాలని ఆదేశించారు.మంగళ వారం,శుక్ర వారం రెండు రోజులు పొడిచెత్తను ఇళ్ల నుంచి సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. ప్రతి రోజు వార్డు ఆఫీసర్లు,జవాన్లు తప్పకుం డా వార్డులను పర్యవేక్షణ చేపట్టాలని శుభ్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. సమైక్య సంఘా ల లీడర్లు,ఆర్పీలు ఈ అంశాన్ని ప్రత్యేక ఏజెండాగా చేర్చి మహిళలకు అవగాహన కల్పించాలన్నారు.ఇంటి నుంచి వేరు చేసిన తడిచెత్తను వర్మీ కంపోస్టు తయారీలో వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు జీవ ఎరువుల తయారీకి దోహదం అవుతుందని సూచించా రు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు,మున్సిపల్ మేనేజర్ గంగాధర్, సానుటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వాగ్దానాల ఉల్లంఘనపై జర్నలిస్టుల ఆగ్రహం
## జర్నలిస్టుల మహాధర్నా కరపత్రాల ఆవిష్కరణ



పెద్దపల్లి, నవంబర్ 29: (వుదయం ప్రతినిధి)తెలంగాణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3న హైదరాబాదులో జరగనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే–ఐజేయూ పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.ఈ నేపథ్యంలో, శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద జర్నలిస్టులు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే–ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ దాసు అశోక్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు రాష్ట్రం ఏర్పడ్డాక తమ సమస్యల విషయంలో ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రం లోని జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా డిసెంబర్ 3న హైదరాబాదులోని మాసాబ్ ట్యాంక్ రాష్ట్ర సమాచార కమీషనర్ కార్యాలయంవద్ద ఉదయం 10గంటలకు జరిగే మహాధర్నాకు జాతీయ, రాష్ట్ర,జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతంచేయాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రభు త్వం సానుకూలంగా స్పందించకపోతే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, క్రియాశీలక పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్, టికె.శ్రీనివాస్,రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ,పెద్దపల్లి మండల అధ్యక్షుడు వీరమల్ల విద్యాసాగర్ రావు,ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్ తో పాటు జిల్లా,మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఏకగ్రీవం వల్ల ఎవరికి లాభం

గద్వాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి)జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం పుటాన్‌దొడ్డి గ్రామం సామాజిక కార్యకర్త మందజగన్నాథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఎందుకు పెడుతున్నట్టు దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి ఎందుకంటే గ్రామపంచాయతీ ఎన్నికలు అనేది గవర్నమెంట్ నిర్ణయించినప్పటికీ ప్రజలు ఏ నాయకునికి ఏ వ్యక్తికి ఓటు వేస్తే గ్రామం అభివృద్ధి చెందుతుంది అనేది ప్రజలకు తెలుసు. అలాంటి దాని గ్రామాల్లో ఉన్న బడా నాయకులు లక్షల లక్షలు వేలంపాట ద్వారా గ్రామాన్ని కొనేస్తున్నారు మరి అలాంటప్పుడు గ్రామంలో ఉన్న ప్రజలు ఎవరికి ఓటేయాలి అంటే ఇక్కడ అర్థం ఏంది? ఓటు ఆ గ్రామానికి లేదు అని అర్థం అంతే కదా వేలంపాట ద్వారా గ్రామాన్ని కొన్న తర్వాత గ్రామ ప్రజలు ఎవరికి ఓటు వేయాలి అవసరం లేదు అలాంటప్పుడు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గ్రామాలలో ఎక్కడ కూడా అవినీతి జరగకుండా వేలం పాట జరగకుండా ఏకగ్రీవం జరగకుండా సామాన్య ప్రజలు ఎన్నుకున్న వారికి ఓటు వేస్తారు అనే విధానం బట్టి ఎన్నికలు జరిగించడానికి సంసిద్ధమయింది.మరి అలాంటప్పుడు మరి గవర్నమెంట్ ను కూడా ధిక్కరిస్తున్నట్టనే కదా. మరి అలాంటప్పుడు అధికారులు ఏం చేస్తున్నట్టు ఇప్పుడు డబ్బున్న బడా నాయకులు వేలం పాటలు పాడి గ్రామం కొనేస్తారు ఆడబ్బు ఎక్కడ చెల్లుతుంది ఆ డబ్బు ఎవరికి చెందుతుంది ఆ డబ్బు ద్వారా ఏంపని చేస్తారు ఆ డబ్బు ద్వారా ఏం అభివృద్ధి చెందుతుంది అనేది కూడా స్పష్టంగా గ్రామ ప్రజలకు తెలియాలి. డైరెక్ట్ గా ప్రభుత్వమే మీ గ్రామంలో ఎలాంటి ఓటు జరగదు ఏకాగ్రం ఫలాని వ్యక్తిని మేమే ఎన్నుకున్నామని చెప్పండి.మీరే ఎన్నుకొని ఆ డబ్బు గ్రామపంచాయతీకి ఇచ్చి ఆ గ్రామ పంచాయతీకి ఏం పనులు చేస్తారో మీ ద్వారానే చెప్పండి. డబ్బున్న నాయకులు వేలం పాటలు పాడి ఈ విధంగా చేస్తూ ఉంటే సామాన్య ప్రజలు సామాన్య అణగారిన వ్యక్తులు ఎవరు కూడా సర్పంచులకు దిగకూడదా డబ్బున్న నాయకుడే దిగితే మరి లేనోడిని పరిస్థితి ఏంది అంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని అట్టడుగుతున్నట్టునే కదా అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగంలో ప్రతి వ్యక్తికి ఓటు అనే ఆయుధాన్ని ప్రజలకు ఇచ్చాడు ఆ ఆయుధాన్ని బడా నాయకులు దొరునియోగం చేస్తూ డబ్బు ఆశ చూపించి కొందరిని బడా నాయకులను వెంటబెట్టుకొని ఆ వ్యక్తుల ద్వారా గ్రామాన్ని ప్రజలను మభ్యపెడుతూ డబ్బు చూపించి ఆశ చూపించి వారిని ఏదోవిధంగా చేస్తూ గ్రామాన్ని దుర్వినియోగం చేయడానికి పునుకుంటున్నారు.గ్రామం కొరకు గ్రామ అభివృద్ధి కొరకు సర్పంచ్ చేయాలని ఆశ కలిగిన ఆశ భావనులు వారి ఆశయ ములను తొక్కేస్తున్నారు డబ్బున్నవారే సర్పంచ్లు అయితే మిగతావారు గ్రామానికి అవసరం లేదా ఒకసారి ప్రభుత్వం కూడా ఆలోచన చేయాలి. ఇలా డబ్బున్న వ్యక్తులే గ్రామాల్లో బరిలోకి దిగితే మరి మిగతావారు ఎందుకు సామాన్య ప్రజల యొక్క పరిస్థితి ఏమిటి? నాయకులే డబ్బున్న వారిని గ్రామాల్లో పెడితే మరి డబ్బు లేని పరిస్థితి ఏంటి? అంటే దీనిబట్టు చూస్తే ఉన్నవాడు ఉన్నట్టుగానే ఉండాలా లేని వాడు లేనట్టుగానే ఉండాలా అనే అర్థమవుతుంది ప్రభుత్వ అధికారులు కూడా ఇంత దుర్యోగమైనటువంటి గ్రామాలలో జరుగుతుంటే చూస్తూ చూడనట్టుగా వెళ్ళిపోతున్నారు.అంతే కదా గ్రామాన్ని అభివృద్ధి చేయండి గ్రామాన్ని చేయండి. జరగనై ఉండగా గ్రామాల్లో కొందరు బడా నాయకులు డబ్బు ఉన్నవారు కొందరు పెద్దలను వారికి అనుకూలతగా చేసుకొని గ్రామాల్లో ప్రజలను మభ్యపెడుతూ ఏకగ్రీవం చేసుకునే విధంగా వస్తున్నారు.కాని కెవలం గ్రామ స్థాయిలోనే ఉందాఎక గ్రీవలు లేక ఎంపీటీసీ ఎంపీల దాక ప్రభుత్వం ఎన్నికల అధికారులు ఎకమై వేలంపాటల ద్వారా వచ్చే ఆధాయం ప్రభుత్వలు అభివృద్ధి పనులకు వాడుకోవచ్చుకదా ప్రజల ప్రణలు కాపాడుకోవచ్చు అల్కాహల్ మందు అనే మహామ్మ రిని పూర్తిగా నీషేదించవచ్చు కదా ప్రభుత్వ అధికారులు ఎన్నికల అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు మేదవీ వర్గలు ఆలోచించండి మహాప్రభోఉమ్మడి రాష్ట్రంలో తాగు సాగు కరెంటుకు ఇబ్బంది ఉండేవి.

# డిసెంబరు 3న హుస్నాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
## సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ ( వుదయం) నవంబర్ 29 హుస్నాబాద్: డిసెంబరు 3వ తేదీన హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమం శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సభ ఏర్పాట్లను పరిశీలించారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి అక్కన్నపేట రోడ్డు వద్ద ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ స్థలానికి చేరుకుని పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సభకు హాజరయ్యే వేలాది మంది ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.వాహనాల పార్కింగ్ కోసం తగినంత స్థలం కేటాయించి, పార్కింగ్ సౌకర్యాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సభ ఏర్పాట్లను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు... ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో చేయబోయే పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ సభలో ప్రజలకు వివరిస్తారని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు.ఈ పర్యటన హుస్నాబాద్ ప్రాంత ప్రజల ఆకాంక్షలు, ఇతర సమస్యలను నెరవేర్చే దిశగా ఉంటాయని అన్నారు. హుస్నాబాద్ ప్రాంతం నాలుగు జిల్లాలకు కేంద్రంగా ఉందని... ఈ ప్రాంతాన్ని విద్య, వైద్యం, పారిశ్రామికీకరణ, ఉపాధి కల్పన, సాగునీటి రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని మంత్రి వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు కేబినెట్ మంత్రులంతా హాజరవుతారని, నియోజకవర్గ ప్రజలంతా పెద్ద సంఖ్యలో సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.




# బిజినెస్



## అమెజాన్‌లో 30వేల ఇ-కామర్స్ దిగ్గజం




అమెజాన్ మరోసారి భారీ స్థాయి లో ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమవుతోంది. కంపెనీలో సుమారు 30,000 మంది కార్పొరేట్ ఉద్యోగుల కోత ఉండొచ్చ ని సమాచారం. ఇది మొత్తం 3.5 లక్షల కార్పొరేట్ సిబ్బందిలో దాదాపు 10%వాటాను కల్గి ఉంటుంది. 2022 ఈ చర్య హెచ్‌ఆర్ (పీపుల్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ), డివైసెస్ అండ్ సర్వీసెస్, ఆపరేషన్స్ విభాగాలపై కరోనా మహమ్మారి సమయంలో అధిక నియామకాలు జరిగాయని, దీంతో ఇప్పుడు వాటిని సమతుల్యం చేసే పనిలో ఉన్నామని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం అమెజాన్‌లో మొత్తం 15.5 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. మరిన్ని కనుగొనండి ఆధ్యాత్మిక కంటెంట్ వ్యాపార వార్తల సేవలు రాజకీయ నాయకుల ఆత్మకథలు జిల్లా వార్తలు సేవ కెరీర్ గైడెన్స్ రాజకీయ విశ్లేషణ పుస్తకాలు రాష్ట్ర వార్తలు సేవ స్థానిక ఎన్నికల సమాచారం సేవలు తెలంగాణ వార్తలు స్థానిక ఈవెంట్ టిక్కెట్లు ఉద్యోగుల తొలగింపు ప్రభావం ఉండే గ్రూప్ మేనేజర్ల కు తెలియజేయగా, మంగళవారం నుండి ఉద్యోగులకు ఇమెయి ల్ నోటీసులు పంపడం ప్రారంభించారు. కంపెనీ సిఇఒ ఆండీ జాస్సీ మాట్లాడుతూ, ఎఐ సాధనాల వినియోగం పెరుగుతుండటంతో పునరావృత పనుల్లో మరిన్ని ఉద్యోగాల కోతలు సంభవించే అవకాశం ఉందని అన్నారు. అదే సమయంలో అమెజాన్ తక్కువ మంది కార్మికులతో గిడ్డంగులను నిర్మించాలనే ప్రణాళికలో ఉంది. 2027 నాటికి 75 శాతం కార్యకలాపాలను ఆటోమేట్ చేయాలని సంస్థ లక్ష్యంగా చేసుకుంది. రోబోలు ప్రతి ఉత్పత్తిపై సుమారు రూ.2.5 వరకు ఆదా చేయగలవని అంచనా. దీంతో కంపెనీ 2025–2027 మధ్య రూ. 1 లక్ష కోట్లు వరకు ఆదా చేసేందుకు అవకాశముందని నివేదికలు చెబుతున్నాయి.

## మళ్లీ భారీగా పెరుగుతున్న వెండి, బంగారం ధరలు..



బంగారం కొనుగోలుదారులకు బ్యాడ్ న్యూస్.. ఇటీవల వెండి, పసిడి ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్నాయి.తాజాగా బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. దీంతో తులం గోల్డ్ ధర లక్ష 30 వేల రూపాయలకు చేరుకోగా.. వెండి రెండు లక్షల రూపాయలకు చేరువైంది. శనివారం హైదరాబాద్ మార్కెట్ లో 24 క్యారెట్ల 10 గ్రాములు బంగారం ధరపై రూ.1,360 పెరగగా.. 22 క్యారెట్ల 10 గ్రాములు గోల్డ్ ధరపై రూ.1,250 పెరిగింది. ఇక, వెండి ధరపై ఏకంగా 9 వేల రూపాయలు పెరిగింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల 10 గ్రాములు బంగారం ధర రూ.1,29,820కి చేరుకోగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,19,000కు పెరిగింది. ఇక, కేజీ వెండి ధర రూ.1,92000కు దూసుకెళ్లింది. విజయవాడలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## అమెరికా, ఈయూలతో చురుగ్గా చర్చలు వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్



దిల్లీ: అమెరికా, ఐరోపా సమాఖ్య (ఈయూ) వంటి పలు వాణిజ్య భాగస్వాములతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టీఏ)పై భారత్ చురుగ్గా చర్చలు జరుపుతోందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ తెలిపారు. 'భారత్ తన విశ్వసనీయ వాణిజ్య భాగస్వాములతో ఈ ఒప్పందాల కోసం పనిచేస్తోంది. తద్వారా ఆర్థిక బంధాలను బలోపేతం చేసుకుంటుంద'ని అన్నారు. సుమారు 50 దేశాలు, దేశ బృందాలతో ఎఫ్‌టీఏ కోసం భారత్ చర్చలు జరుపుతోందని అన్నారు. డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం భారత వస్తువులపై 50% దిగుమతి సుంకాన్ని విధించిన సంగతి తెలిసిందే. గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్(జీసీసీ) కూడా మనదేశంతో వాణిజ్య ఒప్పంద చర్చలపై ఆసక్తిగా ఉందని మంత్రి అన్నారు. యూఏఈతో ఇప్పటికే ఒక విస్తృత స్థాయి వాణిజ్య ఒప్పందాన్ని భారత్ అమలు చేస్తుండగా, ఒమన్‌తో చర్చలు పూర్తి కావొస్తున్నాయి. బహ్రెయిన్, ఖతర్‌తో చర్చల్లోకి అడుగుపెట్టాం. 'ఆరు దేశాల గ్రూపు (జీసీసీ) కూడా చర్చల్లో ఉంది. న్యూజిలాండ్‌తోనూ మాట్లాడుతున్నాం. అమెరికా, 27 దేశాల ఈయూతోనూ చురుగ్గా చర్చల్లో పాల్గొంటున్నామ'ని ఫిక్కీ వార్షిక సాధారణ సమావేశంలో మంత్రి చెప్పారు.డిసెంబరు చివరకు అమెరికా–భారత్ ఒప్పందంవాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్భారత్–అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని (బీటీఏ) ఈ ఏడాది చివరిలోగా ఖరారు చేసుకోగలమని భారత్ భావిస్తోంది. ఇందుకు సంబంధించిన చర్చలు ముందస్తు దశలో ఉన్నాయని వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఫిక్కీ సమావేశంలో తెలిపారు. 'చర్చలు ముందుకెళుతున్నాయి. ఈ క్యాలెండర్ సంవత్సరంలోనే ఒక పరిష్కారానికి రావొచ్చని ఇరు దేశాలు చాలా ఆశావహంగా ఉన్నాయ'ని అన్నారు. చివరి నిమిషంలో అడ్డంకులు ఏర్పడొచ్చనీ హెచ్చరించారు. 'ఏ వాణిజ్య చర్చలూ తుది గడువులోగా జరిగినట్లు దాఖలాలు లేవు. ఏదో ఒక అంశంపై పరిష్కారం కుదరకపోవడమే అందుకు కారణమవుతుంద'ని అన్నారు.

## సూచీలకు అతిస్వల్ప నష్టాలు





తీవ్ర ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో సూచీలు అతిస్వల్ప నష్టాలతో ముగిశాయి. జులై– సెప్టెంబరు త్రైమాసిక జీడీపీ గణాంకాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తతతో వ్యవహరించడం ఇందుకు కారణం. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగడం, విదేశీ మార్కెట్ల నుంచి మద్దతునిచ్చే సంకేతాలు లేకపోవడమూ ప్రభావాన్ని చూపింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 9 పైసలు తగ్గి 89.45 వద్ద స్థిరపడింది. బ్రెంట్ ముడి చమురు 0.27% నష్టంతో 63.17 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, హాంకాంగ్ మినహా మిగతా దేశాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఐరోపా మార్కెట్లు లాభాల్లోనే ఆరంభమయ్యాయి. బీఎస్‌ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.2000 కోట్లు పెరిగి, రూ.474.35 లక్షల కోట్ల (5.30 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. తీవ్ర ఒడుదొడుకులు.. బీఎస్‌ఈ సెన్సెక్స్ (క్రితం ముగింపు 85,720.38) స్వల్ప లాభాలతో 85,791.55 పాయింట్ల వద్ద ఆరంభమైంది. వెంటనే నష్టాల్లోకి జారుకున్నా, మళ్లీ లాభాల్లోకి వచ్చింది. అక్కడ నుంచి ఒడుదొడుకుల మధ్య చలిస్తూ 85,969.89 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 13.71 పాయింట్ల నష్టంతో 85,706.67 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 12.60 పాయింట్లు కోల్పోయి 26,202.95 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 26,280.75 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని, 26,172.40 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. వారం మొత్తం మీద సెన్సెక్స్ 475 పాయింట్లు, నిఫ్టీ 135 పాయింట్లు పెరిగాయి. 12 లాభాల్లో.. 18 నష్టాల్లో.. సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 12 లాభాల్లో, 18 నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ 1.39%, ఎటర్నల్ 0.83%, భారతీ ఎయిర్‌టెల్ 0.7%, యాక్సిస్ బ్యాంక్ 0.55%%, బజాజ్ ఫిన్‌సర్వ్ 0.42%, ఇన్ఫోసిస్ 0.41%, ట్రెంట్ 0.41% చొప్పున తగ్గాయి. మహీంద్రా అండ్ మహీంద్రా 2.07%, సన్‌ఫార్మా 1.2%, ఎస్‌బీఐ 0.69%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 0.68%, హిందుస్థాన్ యునిలీవర్ 0.65% పెరిగాయి. బీఎస్‌ఈ రంగాల సూచీల్లో చమురు– గ్యాస్, టెలి కమ్యూనికేషన్, ఇంధనం, విద్యుత్, యుటిలిటీస్ డీలాపడ్డాయి. ఆరోగ్య సంరక్షణ, లోహ, సేవల రంగాల సూచీలు రాణించాయి. అదరగొట్టిన సుదీప్ ఫార్మాసుదీప్ ఫార్మా షేర్లు నమోదైన రోజే అదరగొట్టాయి. ఇష్యూ ధర రూ.593తో పోలిస్తే, బీఎస్‌ఈలో 23.76% అధికంగా రూ.733.95 వద్ద ఈ షేర్లు నమోదయ్యాయి. తదుపరి 34.19% దూసుకెళ్లి రూ.795.80 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరినా, చివరకు 30.47% లాభంతో రూ.773.70 వద్ద ముగిశాయి. ఎన్‌ఎస్‌ఈలోనూ ఈ షేరు 30.54% పెరిగి రూ.774.15 వద్ద స్థిరపడింది. తొలి రోజు కంపెనీ మార్కెట్ విలువ రూ.8,738.84 కోట్లుగా నమోదైంది. 60,000 పాయింట్ల చేరువకు బ్యాంక్ నిఫ్టీబ్యాంక్ నిఫ్టీ 60,000 పాయింట్ల మైలురాయికి చేరువయ్యింది. శుక్రవారం కూడా లాభాల్లో ముగిసిన ఈ సూచీ 59,897.50 పాయింట్ల వద్ద తాజా జీవన కాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ ఏడాది మార్చిలో నమోదైన 52 వారాల కనిష్ఠమైన 47,702.90 పాయింట్లతో పోలిస్తే ఇప్పటికి 25% పెరగడం గమనార్హం.

## మరింత సురక్షితంగా డిజిటల్ బ్యాంకింగ్



డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను మరింత సురక్షితం, సులభతరం చేయడంతో పాటు, ప్రమాణీకరించేందుకు రిజర్వ్‌బ్యాంక్ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సిద్ధమయ్యింది. ఇందుకోసం 'డిజిటల్ బ్యాంకింగ్ ఛానల్స్ ఆథరైజేషన్ డైరెక్షన్స్–2025' పేరుతో కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది. 2026 జనవరి 1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సహా, అన్ని వాణిజ్య బ్యాంకులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, పేమెంట్స్ బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకులకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఉంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలను అందించడంలో ఏకరూపత, కఠిన నిబంధనలను తీసుకురావడమే ఈ మార్గదర్శకాల లక్ష్యం. భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థకు ఇది ఒక కొత్త అధ్యాయంగా, ఖాతాదారులకు మరింత భద్రత, సౌకర్యం లభిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆన్‌లైన్ ఛానల్స్ నియంత్రణతో పాటు లావాదేవీల భద్రత మెరుగుపర్చేందుకు ఆర్‌బీఐ ఈ చర్యలు తీసుకుంటోంది. వెబ్‌సైట్లు, మొబైల్ బ్యాంకింగ్ తదితరాలన్నీ ఈ మార్గదర్శకాల పరిధిలోకి వస్తాయి. 2025 చివరికి డిజిటల్ బ్యాంకింగ్ వినియోగదారులు 80 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని ఆర్‌బీఐ అంచనా వేసింది.రెండు రకాలుగా...ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను జనవరి 1 నుంచి రెండు రకాలుగా పరిగణించనున్నారు. చూడటానికే: ఖాతాదారుకు పరిమిత సేవలు మాత్రమే అందుబాటులో ఉండటం. అంటే, తన ఖాతాలో ఉన్న నగదు నిల్వ చూసుకోవడం, ఖాతా స్టేట్‌మెంట్లు తీసుకోవడం లాంటివి. ఈ సౌకర్యం ఎంచుకున్నప్పుడు నిధుల బదిలీకి సంబంధించిన ఏ సేవలకూ ఖాతాదారుడిని బ్యాంకులు బాధ్యత చేయలేవు.లావాదేవీల సౌకర్యం: నిధుల బదిలీ, ఇతర బ్యాంకింగ్ సేవలన్నీ అందుబాటులో ఉండేలా అవకాశం ఉంటుంది.

## ఆ వార్తలకు ఎమోజీతో చెక్ పెట్టిన స్మృతి-పలాశ్



భారత మహిళల జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడిన విషయం తెలిసిందే. దీంతో వారు వివాహాన్ని పూర్తిగా రద్దు చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్తలకు స్మృతి–పలాశ్ దిష్టి రక్ష ఎమోజీతో చెక్ పెట్టారు. వారిరువురూ తాజాగా తమ ఇన్‌స్టాగ్రామ్ బయోలో దిష్టి రక్ష ఎమోజీ ని చేర్చుకున్నారు. దీంతో వారిరువురి మధ్య ఎటువంటి సమస్యలు లేవనే విషయంపై స్పష్టతనిచ్చినట్లైంది. ఇటీవల ఆమె ఇన్‌స్టా ఖాతాలో పెళ్లికి సంబంధించిన పోస్టులు కన్పించకపోవడం నెట్టింట చర్చనీయాంశంగా మారింది. పలాశ్‌తో ఎంగేజ్‌మెంట్‌ను ధ్రువీకరిస్తూ.. ఎంగేజ్‌మెంట్ రింగ్‌ను చూపిస్తూ స్మృతి పోస్టు చేసిన వీడియో ఆమె ఇన్‌స్టాలో కనిపించలేదు. ఇదే వీడియోను స్మృతి స్నేహితురాళ్లు జెమీమా, శ్రేయాంక కూడా సోషల్ మీడియా ఖాతాల నుంచి తొలగించడంతో పలాశ్‌కు, ఆమెకు మధ్య మనస్పర్థలు వచ్చాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అదే సమయంలో పలాశ్ ముచ్చల్ మరో మహిళతో మంధానను కించపరుస్తూ చాట్ చేసినట్లు ఆరోపిస్తున్న స్క్రీన్‌షాట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దీంతో పలు వదంతులు వ్యాపించాయి. పెళ్లంటే నిప్పుతో చెలగాటమే..: ధోనీ వ్యాఖ్యలు వైరల్శుక్రవారం పలాశ్ తల్లి అమిత, ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ.. ఇప్పుడు అంతా బాగానే ఉందని, త్వరలో వారిద్దరి వివాహం జరుగుతుందని వివరించారు. స్మృతి మంధాన, పలాశ్ ముచ్చల్ ఇద్దరూ ప్రస్తుతం కష్టాల్లో ఉన్నారు. పలాశ్.. స్మృతిని అర్ధాంగిగా ఇంటికి తీసుకురావాలని కలలు కన్నాడు. నేను కూడా వారికి ప్రత్యేకంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకున్నా. ఇప్పుడంతా బాగానే ఉంది. వారిద్దరి వివాహం అతిత్వరలో జరుగుతుందిఅని ఆమె అన్నారు. ఈ సమయంలో స్మృతి–పలాశ్ ఇన్‌స్టాలో తమ బయోను అప్‌డేట్ చేయడం గమనార్హం.


## పెళ్లంటే నిప్పుతో చెలగాటమే..: ధోనీ వ్యాఖ్యలు వైరల్

టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోని బ్యాట్, వికెట్ కీపింగ్ విన్యాసాలతోనే కాదు.. తన హాస్య చతురతతోనూ అందరినీ ఆకట్టుకుంటాడు. ముఖ్యంగా పెళ్లి గురించి ఆయన పలు సందర్భాల్లో చేసిన సరదా వ్యాఖ్యలు అభిమానుల మోముల్లో నవ్వులు పూయించాయి. ప్రస్తుతం.. ఓ వివాహ వేడుకలో ధోని చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అలాగే అతడు వధూవరులకు కొన్ని సలహాలు, సూచనలు కూడా చేశాడు. పెళ్లి మంచిదే. ప్రస్తుతం మీరు వివాహం చేసుకునే హడావుడిలో ఉన్నారు. కొంతమంది




నిప్పుతో చెలగాటమాడాలనుకుంటారు. ఉత్కర్ష్ (పెళ్లి కొడుకు) కూడా వారిలో ఒకరుణ అని ధోని అన్నాడు. దీంతో అక్కడున్నవారంతా ఒక్కసారిగా నవ్వుల జల్లులు కురిపించారు! అయితే నాకు ఈ విషయంలో మినహాయింపు ఉందని అనుకోకండి. నా భార్య కూడా ఇంతే. ఇక్కడ ఉన్న భర్తల అందరి పరిస్థితి కూడా ఇంతే. నువ్వు వరల్డ్ కప్ గెలిచావా? లేదా? అనేది ఇక్కడ అసలు విషయమే కాదుణ అని ధోని అన్నాడు. దీంతో అక్కడున్నవారంతా మరోసారి నవ్వులు చిందించారు. ధోని–కోహ్లి ఓ షికారుణతర్వాత ధోని.. వధువుకు కొన్ని సలహాలిచ్చాడు. ాభర్త కోపంగా ఉన్నప్పుడు, మీరు ఏమీ అనకండి. భర్తల కోపం అయిదు నిమిషాల్లో చల్లారిపోతుంది. మీకు నా శుభాకాంక్షలుణ అని తెలిపాడు. అయితే ఈ వివాహ వేడుక ఎప్పుడు జరిగిందో మాత్రం తెలియలేదు. కానీ సోషల్‌మీడియాలో మాత్రం ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

## అప్పటివరకు రో-కో ఆడొచ్చు



దిల్లీ: ఫిట్‌గా ఉన్నంతకాలం జట్టులో కొనసాగేందుకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలకు ఎలాంటి అడ్డంకి లేదని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ అన్నాడు. 2027 ప్రపంచకప్‌లో స్టార్ ఆటగాళ్లు ఆడటంపై ఎదురైన ప్రశ్నకు అతడు బదులిస్తూ.. రోహిత్, కోహ్లి నాణ్యమైన ఆటగాళ్లు. అనుభవంపై నాకు నమ్మకం ఎక్కువ. ఎందుకంటే అది ఎక్కడా దొరకదు. రోహిత్, కోహ్లి ఎన్నో విజయాల్లో కీలక పాత్ర పోషించారు. వాళ్లకు పెద్ద టోర్నీల్లో ఎలా ఆడాలో తెలుసు. ప్రత్యర్థిగా రో–కోను ఎదుర్కొన్నా. ఎలా బౌలింగ్ చేయాలో తెలియక నిద్ర కూడా పట్టేది కాదు. 2027 ప్రపంచ కప్‌నకు ఇంకా చాలా సమయం ఉంది. వారి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుంటే కచ్చితంగా ఈ కప్‌లో ఆడే జట్టులో ఉంటారు. ఫిట్‌గా ఉన్నంతవరకు వారు ఆడొచ్చ్ణు అని మోర్నీ తెలిపాడు. టెస్టు క్రికెట్లో ఓటమిని మరిచిపోయి వన్డేలపై దృష్టి పెడితేనే జోరు మీదున్న దక్షిణాఫ్రికాను అడ్డుకోవచ్చని మోర్నీ పేర్కొన్నాడు.

## కెప్టెన్‌గా ఆయుష్ మాత్రే



దిల్లీ: అండర్–19 ఆసియా కప్‌లో పాల్గొనే భారత యువ జట్టుకు ఆయుష్ మాత్రె సారథ్యం వహించనున్నాడు. డిసెంబరు 12 నుంచి 21 వరకు దుబాయ్‌లో ఈ టోర్నీ (వన్డేలు) జరగనుంది. విహాన్ మల్హోత్రా వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. భారత్ తరఫున యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాడు. వచ్చే ఏడాది జనవరి– ఫిబ్రవరిలో జింబాబ్వే, నమీబియాలలో జరిగే అండర్–19 ప్రపంచకప్‌కు ఈ టోర్నీ సన్నాహకంగా పనికొస్తుందని బీసీసీఐ భావిస్తోంది. సెప్టెంబరు– అక్టోబరులో ఆస్ట్రేలియాలో జరిగిన అండర్–19 టోర్నీలోనూ ఆయుష్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారత అండర్–19 జట్టు: ఆయుష్ మాత్రె (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్‌వంశ్ సింగ్ (వికెట్ కీపర్), యువరాజ్ గోహిల్, కనిష్క్ చౌహాన్, ఖిలన్ పటేల్, నమన్ పుష్పక్, దీపేశ్, హెనిల్ పటేల్, కిషన్‌కుమార్ సింగ్, ఉద్ధవ్ మోహన్, ఆరోన్ జార్జ్, స్టాండ్‌బై: రాహుల్ కుమార్, హేమ్‌చుదేశన్, బి.కె.కిషోర్, ఆదిత్య రావత్.

# చక్కని ఆరోగ్యం

# పనీర్‌తో ప్రయోజనం



మనం వాడే ప్రతీ ఆహార పదార్థానికీ రకరకాల ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. వాటిలో భారతీయులు ఎక్కువగా వాడేది పనీర్. ఎంతో టేస్టీగా ఉండే పనీరుతో ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకుందాం. ఇది గుండెకు ఎంతో మంచిది, రక్తంలోని షుగర్ లెవెల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ఉండే మెగ్నీషియం క్యాటలిస్టులా పనిచేస్తుంది, జీవ రసాయనిక చర్యల్ని ప్రోత్సహిస్తుంది. పన్నీర్‌లో ఉండే జింక్ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికీ, జీర్ణక్రియకు, షుగర్‌ని కంట్రోల్ చెయ్యడానికీ, టెన్షన్లను తట్టుకోవడానికీ ఉపయోగపడుతుంది. ఇది ఎముకలకు బలాన్ని ఇస్తుంది. మనకు రోజూ అవసరమయ్యే కాల్షియం దీని ద్వారా లభిస్తుంది. ఇది పిల్లలు, పెద్దల్లో ఎముకలు పటిష్టంగా ఉండేలా చేస్తుంది. గర్భవతులు అత్యుత్తమైన ఆహారం పన్నీరు.పనీర్‌లో ఎక్కువగా ఉండే ప్రోటీన్‌లు శాఖాహారులకు శక్తినిస్తాయి. ఇందులో ఫాస్పరస్, ఫాస్పేట్‌లు జీర్ణక్రియను మెరుగుపరచి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. క్షణాల్లో శక్తిని ఉత్పత్తి చేసి, వాటిని వెలికి తీయడానికి సహాయపడతాయి. పనీర్ ఎక్కువగా ఉండే వే ప్రోటీన్.. ఎంతో ఆరోగ్యవంతమైనది. ప్లేయర్లు, ఎక్సర్‌సైజ్‌లు చేసేవారికి ఇది మేలు చేస్తుంది. ఇది చాలా నెమ్మదిగా జీర్ణం అవుతూ, నెమ్మదిగా శక్తిని ఇస్తుంది. అందువల్ల అథ్లెటిక్స్, బాడీ బిల్డర్‌లు, స్ప్రింటర్‌లు, ఆటలు ఆడే వారికి ఇది ఎంతో మేలైన ప్రోటీన్. రేచీకటిని నిరోధిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆకలి లేకపోవడాన్ని నిరోధిస్తుంది. అలాగే ప్రొస్టేట్ రుగ్మతలను పోగొట్టి, వివిధ రకాల అంటువ్యాధులకు విరుద్ధంగా పోరాడుతుంది. సెలీనియం ఎక్కువగా ఉండే వంటల్లో వేసుకొని తినడం వల్ల మన శరీరంలోకి విష వ్యర్థాలు రాకుండా ఉంటాయి. అలాగే రకరకాల వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చు.

# తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలు

రోజూ వాకింగ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గడమే కాకుండా నిద్ర మెరుగుపడి మనసును తాజాగా ఉంచుతుంది. అందుకే మంచి ఆరోగ్యానికి వాకింగ్ చాలా అవసరమని చెబుతారు. అంతేకాకుండా, ప్రతిరోజూ వాకింగ్ చేయడం వల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. కాబట్టి ప్రతిరోజూ కొంత సమయం వాకింగ్‌కు సమయం కేటాయించడం చాలా ముఖ్యం. అందరికీ సులభమైన వ్యాయామం ఏదైనా ఉందంటే అది వాకింగ్. కానీ తక్కువ టైంలో మనం ఎక్కువ కేలరీలు బర్న్ చేయాలంటే ఎలానో చాలా మందికి తెలియదు. కానీ ఇది చాలా సులభం, అదెలాగంటే మీరు నడిచే నడకలో కొన్ని మార్పులు చేయడం ద్వారా ఈజీగా తక్కువ టైంలో ఎక్కువ కేలరీస్ బర్న్ చేయొచ్చు. ఉదాహరణకు నడక వేగాన్ని పెంచడం ద్వారా ఎక్కువ కేలరీస్ బర్న్ చేయవచ్చు. ఇది మీ గుండె ఆరోగ్యానికి కూడా మంచిది.వేగంగా నడిచినప్పుడు, హార్ట్‌బీట్ పెరుగుతుంది. అలాగే కండరాలు మరింత కష్టపడి పనిచేస్తాయి. ఇది ఒక మోస్తరు వ్యాయామంలా అనిపించినప్పటికీ, ఇది ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది.వంపుతిరిగిన ప్రదేశాలలో నడవడం వల్ల కండరాలపై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. కొండలపై, మెట్లపై లేదా ట్రెడ్‌మిల్‌పై లేదా వంపుతిరిగిన ప్రదేశాలపై నడిచినప్పుడు కోర్, గ్లూట్స్, హామ్ స్ట్రింగ్స్‌పై ఎక్కువగా ప్రభావం పడుతుంది. ఇది ఎక్కువ కేలరీలను బర్న్ చేయ



దానికి, కండరాల బలాన్ని పెంచడానికి సహాయపడుతుంది. పవర్ వాకింగ్ అంటే శక్తివంతమైన అడుగులు వేయడం.మోచేతులను 90-డిగ్రీల కోణంలో ఊపుతూ నడవడం, ఇలా నడవడం ద్వారా హార్ట్‌బీట్ పెరుగుతుంది. అలాగే శరీర కండరాలను సక్రియం చేస్తుంది, ఇది కూడా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది. ఇంటర్వెల్ వాకింగ్ అంటే ఒక నిమిషం వేగంగా నడవండి, ఆపై రెండు నిమిషాలు నెమ్మదిగా నడవండి. ఇంటర్వెల్ వాకింగ్ వల్ల హృదయ ఆరోగ్యం మెరుగుపడుతుంది, తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. వాకింగ్ చేసేప్పుడు చేతిలో తేలికైన ఏదైనా వస్తువులను పట్టుకోండి. మీ చేతిలో ఉండే ఈ అదనపు బరువు కేలరీల బర్నింగ్‌ను పెంచుతుంది. అయితే ముఖ్యమైన విషయం ఏమిటంటే కండరాలను అతిగా శ్రమించకుండా ఉండటానికి తేలికపాటి బరువులతో ప్రారంభించడం ముఖ్యం..

# ఈ విత్తనాలు బోలెడంతా లాభాలు


పుచ్చకాయ గింజల్లో ఉండే మెగ్నీషియం, మంచి కొవ్వులు ఒమేగా-3, ఒమేగా-6 గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పుచ్చకాయ గింజల్లోని యాంటీ-ఆక్సిడెంట్లు, కొవ్వు ఆమ్లాలు చర్మాన్ని మెరిసేలా చేయడంలో సహాయపడతాయి. పుచ్చకాయ గింజల్లో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ గింజలలో ఉండే మెగ్నీషియం, ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ గింజలు శక్తిని పెంచుతాయి. ఇవి రోజంతా మిమ్మల్ని చురుకుగా ఉంచడంలో సహాయపడ



తాయి. వీటిలో ఉండే జింక్, మెగ్నీషియం శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. బలమైన రోగనిరోధక శక్తి శరీరాన్ని అనేక ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ గింజల్లో కేలరీలు చాలా తక్కువ. బరువు తగ్గడానికి చాలా సహాయపడుతుంది. మరోవైపు, శరీరానికి అవసరమైన రాగి, జింక్, పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి ఖనిజాలు , పోషకాలు ఉన్నాయి. దీంతో శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ గింజల్లోఅధిక స్థాయి మెగ్నీషియం ఉంటుంది. ఇది అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడబడుతుంది. ఇందులో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, జింక్, ఫోలేట్, పొటాషియం, రాగి సహజ మల్టీవిటమిన్‌గా పనిచేస్తాయి.

# తస్మాత్ జాగ్రత్త..!

చాలా మంది జలుబును కొన్ని రోజుల్లో తగ్గిపోయే తేలికపాటి, హానిచేయని అనారోగ్యంగా భావిస్తారు. అయితే, జలుబు లేదా ఫ్లూ వంటి సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్ కూడా కొన్నిసార్లు మీ గుండెపై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తుందని, ఒక్కోసారి అది గుండెపోటుకు కూడా దారితీయవచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మారుతున్న వాతావరణంతో వైరల్ ఇన్ఫెక్షన్ల కేసులు పెరుగుతున్నందున, మీ శరీరం ముఖ్యంగా మీ గుండె అనారోగ్య సమయంలో ఎలా స్పందిస్తుందో అర్థం చేసుకోవడం తప్పనిసరి. జలుబు మీ గుండె ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, సురక్షితంగా ఉండటానికి మీరు ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవచ్చో తెలుసుకుందాం. జలుబు గుండెను ఎలా ప్రభావితం చేస్తుంది?: సాధారణ జలుబు మీ శరీరంలోకి ప్రవేశించి మీ శ్వాసనాళంలో వాపును కలిగించే వైరస్‌ల వల్ల వస్తుంది. జలుబు రోగనిరోధక వ్యవస్థ సంక్రమణతో పోరాడటానికి రసాయనాలను విడుదల చేస్తుంది. అయితే, ఇది మీ గొంతు లేదా ఊపిరితిత్తులకే పరిమితం కాదు. ఇది మీ రక్త నాళాలు, గుండెను కూడా ప్రభావితం చేస్తుంది. వాపు వల్ల ధమనులు ఇరుకుగా మారతాయి. దీనివల్ల రక్తం ప్రవహించడం కష్టమవుతుంది. ఇప్పటికే ధమనులలోని ప్లాక్‌లు పేరుకుపోవడం లేదా ధమనులు బలహీనపడటం, ఇది అడ్డంకుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది గుండెపోటుకు దారితీస్తుంది. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ వచ్చిన వారంలోనే, గుండెపోటు ప్రమాదం దాదాపు ఆరు రెట్లు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇప్పటికే గుండె సమస్యలు ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.శీతాకాలంలో ప్రమాదం ఎందుకు ఎక్కువగా ఉంటుంది?:శీతాకాలం జలుబు, గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. చల్లని ఉష్ణోగ్రతలు రక్త నాళాలను సంకోచిస్తాయి. రక్తపోటును పెంచుతాయి. గుండెను మరింత కష్టపడి పనిచేసేలా చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్లు, అదనపు వాపు, ఒత్తిడితో పాటు ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారిలో గుండెపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తాయి. చల్లని వాతావరణం వల్ల ప్రజలు ఇంటి లోపలే ఉండి తక్కువ వ్యాయామం చేస్తారు. దీనివల్ల గుండె పనితీరు మరింత తగ్గుతుంది. ధూమపానం లేదా సరైన ఆహారం తీసుకోకపోవడం కూడా ఈ పరిస్థితిని మరింత దిగజార్చుతుంది.ముందుగా తెలుసుకోవాల్సిన లక్షణాలు: చాలా మంది గుండెపోటు లక్షణాలను జలుబు వల్ల కలిగే బలహీనత లేదా అలసటగా అనుకుంటారు. కానీ, కొన్ని హెచ్చరిక సంకేతాలను ఎప్పుడూ విస్మరించకూడదు. మీరు ఈ లక్షణాలను అనుభవిస్తే జాగ్రత్తగా ఉండండి. వాటిలో నిరంతర ఛాతీ నొప్పి, ఒత్తిడి, తేలికపాటి శ్రమకు కూడా శ్వాస ఆడకపోవడం, ఆకస్మిక అలసట లేదా తలతిరగడం, చేతులు, మెడ లేదా దవడ వరకు ప్రసరించే నొప్పి, సక్రమంగా లేని హృదయ స్పందన, గుండె దడ వంటివి ఉన్నాయి. జలుబు లేదా ఫ్లూ సమయంలో లేదా తర్వాత ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంటుంది?:ఎవరైనా దీని బారిన పడవచ్చు, అయితే, 40 ఏళ్లు పైబడిన వ్యక్తులు, మధుమేహం, అధిక రక్తపోటు లేదా కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు, కుటుంబపరంగా గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు, ధూమపానం చేసేవారు, నిశ్చల జీవనశైలి ఉన్నవారు, ఫ్లూ లేదా -19 వంటి వైరల్ ఇన్ఫెక్షన్ నుండి కోలుకుంటున్న వ్యక్తులు, తేలికపాటి ఇన్ఫెక్షన్ కూడా గుండెపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. క్రమం తప్పకుండా టెస్ట్‌లు చేసుకోవడం, సకాలంలో చికిత్స అవసరం.జలుబు, ఫ్లూ కాలంలో మీ గుండెను ఎలా కాపాడుకోవాలి?:మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి: సిట్రస్ పండ్లు, ఆమ్లా, అల్లం, వెల్లుల్లి, పసుపు వంటి విటమిన్లు అధికంగా ఉండే ఆహారాలను తినండి. ఇవి సహజంగా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.హైడ్రేటెడ్ గా ఉండండి: మీ శరీరం నుండి విషాన్ని బయటకు పంపడానికి గోరువెచ్చని నీరు, హెర్బల్ టీ తాగండి.తగినంత విశ్రాంతి తీసుకోండి: అలసటను నిర్లక్ష్యం చేయకండి. కఠినమైన, అధిక శ్రమతో కూడి పనులు చేసే ముందు మీ శరీరం పూర్తిగా కోలుకునేలా చేయండి.ఎక్కువ చలిలో ఉండకూడదు: శీతాకాలంలో మిమ్మల్ని వెచ్చగా ఉంచుకోండి. గుండెపై ఒత్తిడి తెచ్చే ఆకస్మిక ఉష్ణోగ్రత మార్పులను నివారించండి.ఉప్పు, కొవ్వు పదార్థాలు తీసుకోవడం తగ్గించాలి: అధిక సోడియం, అనారోగ్యకరమైన కొవ్వులు రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇది గుండెపై ఒత్తిడిని పెంచుతుంది.తగినంత వ్యాయామం చేయండి: చలికాలంలో కూడా తప్పనిసరిగా వాకింగ్, యోగా వంటి తేలికపాటి వ్యాయమాలు చేయటం అలవాటు చేసుకోండి.లక్షణాలను విస్మరించవద్దు: జలుబు తర్వాత ఛాతీలో అసౌకర్యం లేదా అసాధారణ అలసట కొనసాగితే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని



సంప్రదిం చండి. వైరల్ ఇన్ఫెక్షన్లు కొన్నిసార్లు మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) కు దారితీయవచ్చు. దీనికి చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి, ఎప్పుడూ సొంత వైద్యం కాకుండా నిపుణులను సంప్రదించటం ఉత్తమం.

# రాత్రి పడుకునే ముందే..

అశ్వగంధ పాలు తాగితే అద్భుతమైన ఆరోగ్యం ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. అశ్వగంధను అడాప్టోజెన్‌గా పరిగణిస్తారు. ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. పాలతో కలిపి దీన్ని తీసుకోవడం వల్ల కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు నియంత్రించబడతాయి.ఇది మానసిక ప్రశాంతతకు దారితీస్తుంది. ఆందోళన తగ్గుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. మీకు నిద్ర పట్టడంలో ఇబ్బంది ఉంటే అశ్వగంధ పాలు ఒక అద్భుతమైన నివారణగా పనిచేస్తాయి. ఇది మనస్సును ప్రశాంతపరుస్తుంది. గాఢ నిద్రను ప్రోత్సహిస్తుంది. పడుకునే ముందు అశ్వగంధతో ఒక గ్లాసు గోరువెచ్చని పాలు తాగడం వల్ల నిద్రలేమి నుండి ఉపశమనం పొందవచ్చు. మధుమేహ సమస్యల్నీ అశ్వగంధ నిరోధిస్తుంది. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న పీసీఓడీ, ఇతరత్రా నెలసరి సమస్యలతో బాధపడేవాళ్లకి ఇది ఎంతో మేలు చేస్తుంది. మెనోపాజ్ సమయంలో తలెత్తే అనేక సమస్యలకు ఇది మందులా పనిచేస్తుంది. అలాగే ఎముకలను బలంగా ఉంచడంలో పాలు కీలకపాత్ర పోషిస్తాయి. అందులో అశ్వగంధను తీసుటే ఎముకలు మరింత ధృఢంగా మారుతాయి. అశ్వగంధ, పాలు కలిపి తీసుకోవటం వల్ల బలహీనమైన రోగనిరోధక శక్తి వల్ల లేదా అనారోగ్యం తర్వాత కలిగే అలసటను తగ్గించడానికి ఉత్తమమైన



దిగా పనిచేస్తుంది. నిద్రపోయే ముందు పాలతో అశ్వగంధను తీసుకోవడం వల్ల ఆకలి మెరుగుపడుతుంది. జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది. రాత్రి పడుకునే ముందు అశ్వగంధ పొడిని పాలతో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కండరాల అలసటను తగ్గిస్తుంది. శక్తిని పెంచుతుంది. ఆయుర్వేదంలో, అశ్వగంధను వృష్యం అంటే వీర్యాన్ని పెంచేదిగా పరిగణిస్తారు.

# నారింజ ఉసిరి.. బరువు తగ్గడానికి ఏది బెస్ట్..?

బరువు తగ్గాలని ప్రయత్నించేటప్పుడు, మనం తినే ఆహారంలో చిన్న మార్పులు కూడా చాలా పెద్ద ప్రభావాన్ని చూపిస్తాయి. నారింజ, ఉసిరి రెండూ మన ఆరోగ్యానికి చాలా మంచివి.ఒకటి పుల్లగా, తీయగా ఉంటే, మరొకటి ఘాటుగా ఉంటుంది. అయితే, బరువు తగ్గడానికి ఈ రెండింటిలో ఏది ఉత్తమమైనదో తెలుసుకుందాం. ఈ రెండు పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, కానీ పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఈ రెండు పండ్ల ప్రత్యేక ప్రయోజనాలను, బరువు తగ్గడానికి ఏది ఉత్తమ ఎంపికో నిశితంగా పరిశీలిద్దాం:నారింజ ప్రయోజనాలునారింజలో విటమిన్ సి చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది జబ్బులు రాకుండా కాపాడుతుంది, బరువు తగ్గేటప్పుడు మీకు శక్తిని ఇస్తుంది. నారింజలో ఉండే కొన్ని పదార్థాలు శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇది ఆరోగ్యకరమైన జీవక్రియ ప్రక్రియకు సహాయపడుతుంది. నారింజలో ఉండే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటే, శరీరం కేలరీలను సమర్థవంతంగా ఖర్చు చేయగలుగుతుంది. నారింజలో నీరు మరియు ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కడుపు త్వరగా నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ తినకుండా బరువు అదుపులో ఉంటుంది. ఉసిరి ప్రయోజనాలు ఉసిరిని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్, చెడు కొవ్వులు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వారు కొవ్వు జీవక్రియ మెరుగుపరుచుకోవడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. ఉసిరిలో ఉండే కొన్ని పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి చాలా అవసరం. ఉసిరిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, శరీరంలోని విష పదార్థాలను తొలగించడానికి సహాయపడుతుంది. దీనివల్ల పొట్ట ఉబ్బరం తగ్గుతుంది. ఉసిరిలో విటమిన్ సి చాలా ఎక్కువగా ఉంటుంది. ఒక్క ఉసిరికాయలో దాదాపు 445%ఎస్ విటమిన్ సి ఉంటుంది. ఇది నారింజ కంటే చాలా రెట్లు ఎక్కువ. ఈ యాంటీఆక్సిడెంట్లు జీవక్రియను వేగవంతం చేస్తాయి.బరువు తగ్గడానికి ఏది బెస్ట్? నారింజ మంచిదే అయినప్పటికీ.. బరువు తగ్గాలనుకునే వారికి ఉసిరి బెస్ట్ అని నిపుణులు చెబుతున్నారు. అధిక విటమిన్ సి: ఉసిరిలో విటమిన్ సి నారింజ కంటే చాలా ఎక్కువ. కొవ్వు షుగర్ నియంత్రణ: ఉసిరి కొవ్వు స్థాయిలను తగ్గించి, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది.జీవక్రియను వేగవంతం: జీర్ణక్రియను మెరుగుపరిచి, మీ జీవక్రియను చురుకుగా ఉంచడంలో సహాయపడుతుంది.మీరు నారింజ లేదా ఉసిరి లేదా రెండింటినీ మీ ఆహారంలో చేర్చుకున్నా, ఈ పండ్లు మీ బరువు తగ్గించే ప్రయాణంలో ఆరోగ్యకరమైన, శక్తివంతమైనవిగా పనిచేస్తాయి.



# సినిమా

## నిద్రలేకుండా పని చేయాలి..



ఇండస్ట్రీలో హీరోయిన్ల వర్కింగ్ అవర్స్ పెద్ద చర్చ మొదలైంది. 8 గంటల పనిదినాలు పెట్టాలని గత కొద్ది రోజులుగా దీపికా పదుకొణె పోరాటం చేస్తోంది. ఈ సమయంలోనే ఆమెను దర్శకనిర్మాతలు భారీ ప్రాజెక్టస్ నుంచి తొలగించేశారు. దీంతో ఈ చర్చ ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. ఈ పని గంటల కారణంగానే తప్పుకుందని వార్తలు వచ్చాయి. ఇక ఈ విషయంపై ఇప్పటికే ఎంతోమంది హీరోయిన్స్ ఈ విషయంపై స్పందించి దీపికాకు సపోర్ట్‌గానిలిచారు. తాజాగా, ఈ లిస్ట్‌లోకి కీర్తి సురేష్ కూడా చేరిపోయింది. 'రివాల్వర్ రీటా'ప్రమోషన్స్‌లో భాగంగా వర్కింగ్ అవర్స్‌పై స్పందించింది. నేను ఏ షెడ్యూల్‌కైనా అలవాటు పడగలను. మహానటి సినిమా సమయంలో ఒకే రోజులో మూడు వేర్వేరు షూటింగ్స్‌లో పాల్గొన్నాను. ఉదయం ఒక సినిమా, మధ్యాహ్నం మరొకటి, సాయంత్రం మూడో చిత్రం.. ఇలా అన్నింటికి న్యాయం చేశాను. కానీ ఇలా ప్రతి నటుడు చేయలేడు. వాళ్ల పరిస్థితులు సామర్థ్యాలు వేరు. 9 గంటలకు షూట్ ఉంటే హీరోయిన్లు మాత్రం 7:30వరకి సెట్లో ఉం డాలి. అంటే 5:30కి నిద్ర లేవాల్సి వస్తుంది. సాయంత్రం 6:30 గంటలకి షూట్ అయిపోయినప్పటికీ మేకప్ తీయడం, కాస్ట్యూమ్ మార్చడం, ఇంటికి చేరడం.. ఇవన్నీ కలిపితే రాత్రి 10:30 గంటలకు అవుతుంది. తర్వాత జిమ్‌కు కూడా వెళ్లాలి. ఇలా చూస్తే హీరోయిన్లు రోజులు 6 గంటలు కూడా నిద్రపోరు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇంకా మా పరిస్థితి ఇలా ఉంటే.. ఇంకా టెక్నీషియన్స్ మాకంటే ముందే వచ్చి చివర్లో ఇంటికి వెళతారు. వారి పని గంటలు మరింత కఠినంగా ఉంటాయి. లైన్‌మ్యాన్‌లకు రోజులు కేవలం 3-4గంటల నిద్రే దొరకుతుంది. ఈ పరిస్థితిలో మార్పులు వస్తేనే బాగుంటుంది. అందరికీ అనుకూలమైన పనిగంటలను తీసుకురావాలి'' అని చెప్పింది. కాగా.. కీర్తి సురేష్ 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్‌లో భాగం అయినట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి.

## నా శరీరం నా ఇష్టం..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ గత కొద్ది కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. కానీ పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ నిత్యం వార్తల్లో నిలుస్తోంది. తాజాగా, ఓ లోరియల్ పారిస్ స్టాండ్ అప్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఐశ్వర్య మహిళపై చేస్తున్న వేధింపుల గురించి మాట్లాడింది. వీధుల్లో వేధింపులను మీరు ఎలా ఎదుర్కొంటారు అని యాంకర్ ప్రశ్నించగా..''కళ్లలోకి చూడకుండా ఉండొద్దు. నేరుగా కళ్ళలోకి చూడండి. మీ తల ఎత్తుకొని తిరగండి. ఫెమినైన్, ఫెమినిస్ట్. నా శరీరం, నా విలువ. మీ విలువను ఎప్పుడూ తగ్గించుకోవద్దు. మీపై మీరు సందేహపడొద్దు. మీ విలువ కోసం నిలబడండి. మీ దుస్తులు లేదా మీ లిప్‌స్టిక్ తప్పు కాదు. వీధుల్లో వేధింపులు ఎప్పుడూ మీ తప్పు కాదు'' అని చెప్పుకొచ్చింది. అంతేకాకుండా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్ట్‌ను కూడా షేర్ చేసింది. ఇక అది చూసిన నెటిజన్లు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. యువతులకు, మహిళలందరికీ ఇది శక్తివంతమైన సందేశం అని అభిప్రాయపడుతున్నారు. ఇక ఐశ్వర్య రాయ్ చివరగా.. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన చారిత్రక యాక్షన్ డ్రామా 'పొన్నియన్ సెల్వన్-2' చిత్రంలో కనిపించింది. విక్రమ్, రవి మోహన్, కార్తీ, త్రిష కృష్ణన్ వంటి నటులు కూడా నటించిన మంచి హిట్ అందుకుంది. అయినప్పటికీ ఐశ్వర్య మాత్రం ఇండస్ట్రీకి మొత్తానికి దూరం అయింది. ఇక ఆమె పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. అభిషేక్ బచ్చన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఐశ్వర్య ఇటీవల విడాకులు తీసుకున్నట్లు పలు పుకార్లు సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తమ కూతురు ఆరాధ్యను మాత్రం ఐశ్వర్య తన దగ్గరే ఉంచుకున్నట్లు టాక్. పలు మనస్పర్థలు తలెత్తడంతోనే విడాకులు తీసుకున్నారని ప్రచారం జరిగింది.



## కోరుకున్న 'భాగ్యం' దొరికినట్టు ఉంది

మిస్టర్ బచ్చన్ తో తెరంగేట్రం చేసిన భాగ్యశ్రీ బోర్సేకు మంచి అవకాశాలు దొరుకుతున్నాయి కానీ సరైన హిట్ లేక ఎదురు చూపులు కొనసాగుతూనే వచ్చాయి. విజయ్ దేవరకొండ ప్యాన్ ఇండియా మూవీ కింగ్డమ్ తీవ్రంగా నిరాశపరచగా దుల్కర్ సల్మాన్ కాంత తమిళంలో యావరేజ్ అనిపించుకుంటే తెలుగులో డిజాస్టర్ అయ్యింది. అందుకే ఆంధ్రకింగ్ తాలూకా మీద బోలెడు నమ్మకం పెట్టుకుంది. ఇందులో కూడా పెర్ఫార్మన్స్ కు స్కోప్ ఉన్న క్యారెక్టరే దక్కింది. కోరుకున్నట్టుగా సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చింది. రివ్యూలు అధిక శాతం ఒకసారి చూడచ్చని రికమండ్ చేశాయి. ఆక్యుపెన్సీలు సాయంత్రం నుంచి పెరిగాయి. ఏ స్థాయిలో హిట్ అనిపించుకుంటుందనేది ఇప్పుడే చెప్పలేం కానీ రామ్ అభిమానులు మాత్రం హ్యాపీగా ఉన్నారు. లెన్త్, క్లైమాక్స్ పరంగా కొన్ని ఇష్యూస్ ఉన్నప్పటికీ కంటెంట్ లో ఉన్న సోల్ జనాలకు కనెక్ట్ అయిపోవడంతో బాగా లేదనే మాట ఎవరు అనడం లేదు. ఈ మాత్రం రెస్పాన్స్ చాలు వసూళ్లు పెరగడానికి. భాగ్యశ్రీ బోర్సేతో దర్శకుడు మహేష్ బాబు ఇంచు కూడా గ్లామర్ షో చేయనివ్వలేదు. పద్ధతి గల పెద్ద కుటుంబంలో అమ్మాయి ఎలా ఉంటుందో అలాగే ప్రెజెంట్ చేశారు. రామ్ లిప్ లాక్ మినహాయించి ఇబ్బంది అనిపించే సీన్స్ సాంగ్ ఏవీ లేవు. అధరచుంబనం కూడా సన్నివేశం డిమాండ్ మేరకే. ఈ మూవీ ఆమెకు స్పెషల్ అని చెప్పడానికి కారణం లేకపోలేదు. టాలీవుడ్ లో హీరోయిన్ల కొరత కనిపిస్తూనే ఉంది. శ్రీలీల ఎక్కువగా బాలీవుడ్ మీద ఫోకస్ పెడుతోంది. తెలుగులో చేసినవి సూపర్ ఫ్లాప్ అవుతున్నాయి. రష్మిక మందన్న అన్ని భాషలను బ్యాలన్స్ చేసే ప్రయత్నంలో ఉండటంతో కేవలం తెలుగుకే పరిమితం కావడం లేదు.



## మంచు మనోజ్ ఆసక్తికర కామెంట్స్

అవినాశ్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా 'వానర'. ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. 'వానర' చిత్రాన్ని శంతను పత్తి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్ పై అవినాశ్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న 'వానర' సినిమా మైథలాజికల్ రూరల్ డ్రామా కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు రాబోతోంది. వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతోంది. తాజాగా, 'వానర' మూవీ టీజర్‌ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ – 'వానర' చిత్రం టీజర్ లాంచ్‌కి గెస్ట్‌గా రావడం హ్యాపీగా ఉంది. అవినాశ్ గురించి నాకు తెలుసు. చాలా కష్టపడే తత్వం ఉన్నవాడు. ఫస్ట్ సినిమాకే హీరోగా నటించడంతో పాటు డైరెక్షన్ కూడా చేశాడు. అది అంత సులువు కాదు. ఈ రోజు చిన్న సినిమా పెద్ద చిత్రం లేదు. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. బాగున్న ప్రతి మూవీ భాషలకు అతీతంగా ఇండియన్ సినిమా అయ్యింది. అవినాశ్ ఆయన టీమ్ కష్టపడి చేసిన ఈ మూవీ సక్సెస్ కావాలి. అవినాశ్, ఆయన టీమ్‌కు మంచి పేరు తీసుకురావాలి. అవినాశ్ ఫాదర్ హనుమంతరావు గారు హీరో కావాలని అనుకున్నారు కానీ పోలీస్ డిపార్ట్ మెంట్ లోకి వెళ్లారు. ఆయన తన కలను కొడుకు అవినాశ్ ద్వారా నిజం చేసుకున్నారు. ఈ రోజు అవినాశ్‌ను చూసి హనుమంతరావు గారు గర్వపడుతున్నారు. సాయిమాధవ్ బుర్రా గారితో అహం బ్రహ్మాస్మి సినిమా చేయాలి.



## గాయకుడిగా అదరగొట్టిన నవీన్ పొలిశెట్టి..



వరుసగా మూడు ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి' అనగనగా ఒక రాజు' తో అలరించనున్నారు. ప్రచార చిత్రాలలో వైవిధ్యం చూపిస్తూ, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా, మొదటి పాట విడుదలైంది. 'భీమవరం బల్మా' పేరుతో వచ్చిన ఈ పాట, కాస్త ముందుగానే పండుగ వాతావరణాన్ని తీసుకొని వచ్చింది. మాస్ ప్రేక్షకులతో పాటు, యువత మెచ్చేలా 'భీమవరం బల్మా' సాంగ్ ఉంది. ఈ పాటతో మొదటిసారి గాయకుడిగా మారిన నవీన్ పొలిశెట్టి, తొలి ప్రయత్నంలోనే ఆకట్టుకున్నారు. వినోదాన్ని పంచడంలోనే కాదు, పాటను ఆలపించడంలోనూ దిట్ట అనిపించుకున్నారు. ఇక కథానాయిక మీనాక్షి చౌదరితో కలిసి ఈ పాటలో ఆయన చేసిన నృత్య ప్రదర్శన కట్టిపడేసింది. ఇద్దరి జోడి చక్కగా కుదిరి, పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. మిక్కీ జె మేయర్ సంగీతం ఈ పాటకు ప్రధాన బలంగా నిలిచింది. విన్న వెంటనే శ్రోతల మనసు దోచుకొని, వారిచే కాలు కదిపించేలా.. ఆయన స్వరపరిచిన తీరు మెప్పించింది. చంద్రబోస్ అందించిన సాహిత్యం కూడా ఆకట్టుకునేలా ఉంది. నవీన్ పొలిశెట్టితో కలిసి గాయని నూతన మోహన్ అద్భుతంగా ఆలపించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.'అనగనగా ఒక రాజు' చిత్రానికి నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తుండగా.. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా 2026, జనవరి 14న భారీ స్థాయిలో విడుదల కానుంది.

## బేవర్స్ మాటలకు సమయం లేదు..

గత కొన్నేళ్లుగా సినీ ఇండస్ట్రీలోని కపుల్స్ అనుకోని విధంగా విడాకులు తీసుకుని విడిపోతున్నారు. చిన్న చిన్న మనస్పర్థలకే పెళ్లైన ఏడాదికే పచ్చని కాపురాలను ముక్కలు చేసుకుంటున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నప్పటికీ తమ బంధాన్ని కొనసాగించలేకపోతున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ బ్యూటిఫుల్ జంటల్లో సింగర్స్ శ్రావణ భార్గవి, హేమచంద్ర కూడా ఉన్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరికి ఓ పాప కూడా ఉంది. కానీ మనస్పర్థలు తలెత్తడంతో గత కొద్ది కాలంగా దూరంగా ఉంటున్నారు. విడాకులు తీసుకుని మూడేళ్ల క్రితమే విడిపోయినప్పటికీ డైవర్స్‌పై అధికారిక ప్రకటన చేయలేదు. కానీ వారు సోషల్ మీడియాలో పెట్టే పోస్టులతోనే వీరిద్దరు విడిపోయారని నెటిజన్లు కనిపెట్టేశారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హేమచంద్ర విడాకులపై స్పందించాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో యాంకర్ విడాకులపై ప్రశ్నించగా.. వార్తలు ఏదైనా సరే అది నిజమా కాదా పక్కన పెడితే దానివల్ల నీకు ఏమైనా పనికొస్తదా, అది తెలుసుకోవడం వల్ల నీకేమైనా ఉపయోగం ఉందా అంటే చెప్పు చెప్తా. నా పై వచ్చే కామెంట్స్ ని నేను కేర్ చెయ్యను, అవి నన్ను ఎఫెక్ట్ చెయ్యవు. అవి నిజమా కదా అనేది నేనెందుకు చెప్పాలి. నేను సింగర్‌గా తెలుసు.. దాని గురించి అడుగు. చాలా మంది ఏదో ఒక రకంగా వార్తల్లో ఉండాలి అని అనుకుంటారు.. కానీ నేను ఆ టైప్ కాదు. నేను మాట్లాడితే కనీసం ఒకరైనా ఇన్ స్పైర్ అవ్వాలి. బేవర్స్ మాటలకు సమయం లేదు. ఎవరైనా దాని గురించి తెలుసుకోవాలనుకుంటే ఒక సెషన్ పెడదాం. వాళ్ళను ఒకటే ప్రశ్న అడుగుతాను. ఈ విషయం నీకు ఎందుకు ఉపయోగపడుతుంది అని. వాళ్ళు చెప్పిన ఆన్సర్ నాకు నచ్చితే అప్పుడు సమాధానం చెప్తాను.



# మంచి నాయకత్వంతోనే నగరం అభివృద్ధి



కర్నూలు నవంబర్ 29 వుదయం న్యూస్ ప్రతినిధి: మంచి నాయకత్వం తోనే నగరం అభివృద్ధి సాధ్యపడుతుందని, ఇప్పుడు రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కేజీ భరత్ తో ప్రజల కల సహకారం అవుతుందని 8 వ వార్డు కార్పొరేటర్ పి.పరమేష్ తెలిపారు. శనివారం 8వ వార్డులోని పెద్ద పడఖానలో దండేరిలో రూ 22 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్లు కాలువల నిర్మాణ పనులకు, పెద్దపడఖాన కమ్యూనిటీ హాల్ వద్ద 40 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి టీజీ భరత్ భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ కె.పరమేష్ మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ నియోజక వర్గంలోని ప్రతి వీధిలో సమస్యలు తెలుసుకుని ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూన్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చేవారు కాదని, కూటమి ప్రభుత్వంలో ఉత్సాహంగా టెండర్లలో పాల్గొని అభివృద్ధి పనులు చేస్తున్నారని చెప్పారు. కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు మంత్రి కృషి చేస్తున్నారని, గతంలో టీజీ వెంకటేష్ కూడా నగర అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేశారన్నారు. మరో రెండేళ్లలో నగరం స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందడం ఖాయమని కార్పొరేటర్ ధీమా వ్యక్తం చేశారు. మంచి నాయకత్వాన్ని కోరుకుంటూ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదం పై తీవ్రంగా దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు నవంబర్ 29 వుదయం న్యూస్ ప్రతినిధి : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన పై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..రోడ్డు ప్రమాదం పై అధికారుల తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ఆయన

ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.రెండు కార్లు ఢీ కొన్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులతో సహా ఐదుగురు మృతి చెందడం తనను తీవ్రంగా కలచి వేసిందని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్న ఎంపీ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# 29, 30 తేదీలలో డివిఆర్ మెన్షన్ లో ప్రేయా డైమండ్, జ్యువెలరీ ఎగ్జిబిషన్



కర్నూలు నవంబర్ 29 వుదయం న్యూస్ ప్రతినిధి :కర్నూల్ నగరంలోని ఎస్బిఐ సర్కిల్ నందు గల హెూటల్ డివిఆర్ మెన్షన్ లో ఒప్రేయా జ్యువెలరీ ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ నవంబర్ 29, 30 వరకు నగర ప్రజలకు అందుబాటులో ఉంటుందనీ కర్నూలు బ్రాంచ్ మేనేజర్ గౌతమ్ ధనంజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్రేయా డైమండ్ జ్యువలరీ నందు అద్భుతమైన బెల్జియం ప్రీమియం కలెక్షన్స్ ఉన్నాయన్నారు. ప్రజలకు అనువైన రీతిలో కొత్త కొత్త డిజైన్ కలెక్షన్స్ ఉన్నాయన్నారు. మా సమస్త యూఎస్ఏ నందు తొమ్మిది బ్రాంచ్లు ఉన్నాయని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో హైదరాబాదులో నెంబర్ వన్ బ్రాంచ్ గా కొనసాగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని అన్ని సిటీలలో ఎగ్జిబిషన్ సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఓప్రేయా డైమండ్స్ నందు హ్యాండీక్రాఫ్ట్ ,వెడ్డింగ్ డైమండ్,జువెలరీ ప్రీమియం కలెక్షన్స్ లభిస్తున్నాయన్నారు. జువెలరీ వేస్టేజ్ పై 25 శాతం డిస్కౌంట్ ఉందని, పోల్కి పై 20శాతం డిస్కౌంట్ ఎక్సిబిషన్ సందర్భంగా కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ ఒప్రేయా డైమండ్స్ జ్యువెలరీ నందు వివాహ వేడుకల కు గోల్డ్ డైమండ్ ఎక్స్ క్లూజివ్ ప్రీమియం కలెక్షన్స్ ఉన్నాయన్నారు. పోల్ కీ జువెలరీ పై వేస్టేజ్ మేకింగ్ చార్జీలలో 25 శాతం తగ్గింపు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ షేక్ రిజ్వాన్, మార్కెటింగ్ మేనేజర్ బాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిలింగ్ సమావేశం రసాభస



ప్రొద్దుటూరు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) కడప జిల్లా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ కౌన్సెలింగ్ సమావేశంలో ప్రొద్దుటూరు పురపాలక సంఘం సమావేశం నుండి బాయ్ కాట్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ చిత్తా రవిచంద్రారెడ్డి బయటకు వెళ్లిపోయారు శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ వేములపల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. అనంతరం వైసిపి కౌన్సిలర్లు చైర్పర్సన్ కు తెలియకుండా చైర్పర్సన్ సీసీని ఎందుకు మార్చారని మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు అందుకు మున్సిపల్ కమిషనర్ చైర్పర్సన్ కు జరిగిన విషయాన్ని వివరించేందుకు ప్రయత్నం చేయగా వైసిపి కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తనకు తెలియకుండా మున్సిపల్ అజెండాలో పొందుపరచిన అంశాలు తన అనుమతి లేకపోయినా పొందుపరిచిన అజెండాను సమావేశంలో తీసుకురావడంపైప్లైంచాలని ఆదేశాలు అందినట్లు తెలిపారు. తక్షణమే సంబంధిత విభాగాల కు చెందిన అంశాలను తయారుచేసి అజెండాలో పొందుపరచాలని అధికారులను ఆదేశించామన్నారు. కానీ తనకు తెలియకుండా అజెండాలో కొన్ని అంశాలను పొందుపరుస్తూ తన సంతకం లేకుండానే అజెండాను కౌన్సిల్ సభ్యులకు పంపిణీ చేశారన్నారు ఈ విషయమై చైర్ పర్సన్ సిసిని ప్రశ్నించగా నాకు తెలిసిన సమాచారం మేరకు అజెండాను అందరికీ పంపించామని తన దృష్టికి తెచ్చారన్నారు. తనకు తెలియకుండా తన సంతకం లేకుండా అజెండాను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించినట్లు తెలిపారు. తనకు తెలియకుండా అజెండాను పంపిణీ చేసిన సీసీపై చర్యలు తీసుకునే నిమిత్తం ఆర్డీకి పంపినట్లు తెలిపారు. మున్సిపల్ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ సెక్రటరీగా పనిచేస్తారని మున్సిపల్ చట్టాల పరిధిలో మున్సిపాలిటీ కి బాధ్యత వహిస్తారని కమిషనర్ తెలిపారు. అలాంటి కమిషనర్ కు అజెండా లోని అంశాలపై అనుమతి తప్పనిసరి అని అన్నారు కానీ తనకు తెలియకుండా ప్రిన్సిపల్ అజెండా తయారు కావడం దురదృష్టకరమన్నారు. మున్సిపల్ సమావేశాన్ని కొనసాగించాం. ౦- చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవికాగా ఈ విషయమై మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి మాట్లాడుతూ మున్సిపల్ సమావేశాన్ని కొనసాగించామని తెలిపారు. తనకు తెలియకుండా మున్సిపల్ కమిషనర్ తన సిసిని ఎందుకు మార్చారని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా అర్ధాంతరంగా సమావేశం నుండి వెళ్లిపోవడం సరికాదన్నారు. ప్రతి నెల అందరికీ సాధారణ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఇలాగే వ్యవహరిస్తున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సమావేశాన్ని బాయ్ కాట్ చేసిన నేపథ్యంలో తిరిగి సమావేశాన్ని కొనసాగిస్తూ మున్సిపల్ అజెండాలో పొందుపరిచిన 22 అంశాలలో మూడింటిని వాయిదా వేస్తూ మిగతా అంశాలను కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు.

# ఐవైఎం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై అవగాహన కార్యక్రమం




ప్రొద్దుటూరు, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) స్థానిక వినాయక నగర్ 4 రోడ్ల వద్ద ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ (ఐవైఎం) ఆధ్వర్యంలో ట్రాఫిక్ వైలేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు రహదారి భద్రతపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ షఫీ, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, ఐవైఎం కడప జిల్లా అధ్యక్షుడు ఎస్. అబ్దుల్ రెహమాన్, యూనిట్ అధ్యక్షుడు ఇస్మాయిల్ జబీఉల్లా, జమా అతే ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు షఫివుల్లా పాల్గొన్నారు. ట్రాఫిక్ సిఐ రాజ గోపాల్ మాట్లాడుతూ అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణం అని, యువత అధిక వేగాన్ని దూరం పెట్టాలని సూచించారు.సిగ్నల్ జంపింగ్, వ్రాంగ్ రూట్స్‌లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయడం చట్టపరంగా నేరమని వివరించారు.సైలెన్సర్లలో మార్పులు, లౌడ్ ఎగ్జాస్టలు, అనవసర హారన్ వినియోగం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తాయని తెలిపారు.

# రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది.



రేపల్లె నవంబర్ 29 వుదయం ప్రతినిధి వరి పండించిన రైతులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు లేకుండా రైతులు నుండి వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం రేపల్లె నియోజకవర్గం,చెరుకుపల్లె మండలం, నడింపల్లి గ్రామం,రైతు సేవ కేంద్రం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యం పండించిన ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గింజ ప్రతి బస్తా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల పడ్డ కష్టానికి తగిన గుర్తింపు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం వరి ధాన్యం కొనుగోలులో ఒక చరిత్ర సృష్టిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిందని,రూ.2300 కోట్లు రైతులకు బ్యాంక్ ఖాతాలకు జమచేయడం జరిగిందని తెలిపారు. 24 గంటల్లోనే రైతుల బ్యాంక్ ఖాతా డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.రైతులు దళారులను నమ్మకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు ధాన్యం అమ్మకాలు చేసుకోవాలని, కొద్దిమంది నేతలు అన్యాయంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, రైతులు అలాంటి వారి ఆటలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు, మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ వాతవరణంలో వచ్చిన మార్పులతో రైతుల ఆందోళనను గుర్తించి ముందే ధాన్యం సేకరిస్తున్నామన్నారు..ప్రభుత్వం చాలా వేగంగా స్పందించి చర్యలు తీసుకుంటున్న విషయం రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేసేలా వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 75 కిలోల బస్తాకు రూ. 1792 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. వర్షాల నుంచి రైతులను ఆదుకునేందుకు టార్పాలిన్ పట్టాలు రైతు సేవ కేంద్రాల ద్వారా అందజేస్తున్నామని తెలిపారు. దళారీల అబద్దాలు నమ్మి రైతులు తక్కువ రేటుకు ధాన్యం అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రైతులను తప్పుదోవ పట్టించేలా కొంతమంది అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు రైతులు జాగ్రత్త ఉండాలన్నారు.రాజకీయంగా అసత్యాలు ప్రచారం చేస్తున్న వారికి రైతులే సమాధానం చెప్పాలన్నారు.సివిల్ సప్లయిస్ శాఖ అధికారులు రైతుల కోసం ఎంతో చిత్తశుద్దితో పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కొంత మంది రైతులకు మంత్రి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతులమీదుగా టార్పాల్స్ పట్టాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్ డి ఓ.యన్. రామలక్ష్మి, జిల్లా పౌర సరాఫరాల శాఖ, డి యం.వి.శ్రీలక్ష్మి, డి ఎస్ ఓ.బాషా, ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, మండల తహశీల్దార్ చి. హెచ్. పద్మావతి, యం పి డి ఓ.మహబూబ్ సుబాని,ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫేర్ లో ప్రత్యేక ఆకర్షణగా నిర్మలా విద్యార్థుల ప్రతిభ



విజయవాడ నవంబర్ 29 వుదయం ప్రతినిధివిజయవాడలోని నిర్మల హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ అందరినీ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమానికి పటమట సీఐ పావన కిషోర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా రెవరెండ్ సిస్టర్ బ్లాంచ్ డి'మెల్లో పాల్గొనగా, ప్రిన్సిపాల్ సిస్టర్ గిబి ఆంటోని విద్యార్థుల సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా శక్తిని అభినందించారు. సైన్స్, గణితం, సోషల్ స్టడీస్, కంప్యూటర్, ఆర్ట్ , క్రాఫ్ట్ విభాగాల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని, ప్రతి విభాగం నుంచి విద్యార్థులు అనేక వర్కింగ్ మోడల్స్‌ను సిద్ధం చేశారు. ఆర్ట్ గ్యాలరీలో విద్యార్థుల కళాత్మక ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఫేర్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు కరస్పాండెంట్ సిస్టర్ రోబిల్ మాథ్యూ అభినందించారు. విద్యార్థుల తల్లి దండ్రులు పెద్దయెత్తున కార్యక్రమానికి హాజరయ్యారు.

# నగరాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

**రూ.1.61 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన**

**ఏ, బి, సి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో నగరాభివృద్ధికి నాంది**



కర్నూలు నవంబర్ 29 వుదయం న్యూస్ ప్రతినిధి :కర్నూలు నగరాభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం, స్థానికంగా తాము చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తున్నామని, ఇటువంటి సమయంలో కొందరు తమపై చేస్తున్న దుష్ప్రచారం తగదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు 18, 8, 45వ వార్డుల్లో రూ.1.61 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి, చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి భూమిపూజలు నిర్వహించారు. 18వ వార్డు జొహరపురం కేసీ కెనాల్ ప్రక్కనున్న క్రైస్తవుల స్మశాన వాటికలో రూ.18 లక్షలతో మౌలిక వసతుల కల్పనకు, 8వ వార్డు పెద్ద పడఖాన కమ్యూనిటీ హాల్ వెనుక దండేగేరి ప్రాంతాల్లో రూ.62 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణానికి, 45వ వార్డు వెంకటరమణ కాలనీ%-%ప్రేమ్‌నగర్ కాలనీల్లో రూ.49 లక్షలతో సీసీ రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "పండ్లు కాసే చెట్టుపైనే రాళ్లు పడతాయి" అనే సామెతను ఉదాహరించారు. పనిచేస్తున్న తమపైనే అవాస్తవాలు, దుష్ప్రచారం జరుగుతోందని మండిపడ్డారు. నగరాభివృద్ధి పరంగా హైకోర్టు బెంచ్ నగర నడిబొడ్డున ఏర్పడటం ఎంతో ముఖ్యమని, ఏ%-%బి%-%సి క్యాంపుల్లో ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా కర్నూలు అభివృద్ధి గురించే ఆలోచన మొదటుంటుందని, గతంలో కర్నూలు కోసం కేంద్ర మంత్రులను కలిసి వచ్చిన దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమని, ప్రజల ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని పత్రికలు ప్రచారం చేస్తున్న అవాస్తవ కథనాలను న్యాయస్థానాల్లో పోరాడతామని స్పష్టం చేశారు. ఓర్వకల్లులో వేల కోట్ల పెట్టుబడులు, వేలాది యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్న సమయంలో కొందరు దీన్ని కూడా ఓర్వలేక విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా అభివృద్ధికి చంద్రబాబు పూర్తిగా కట్టుబడి ఉన్నారని మంత్రి తెలిపారు. నగరంలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని, గత పాలకులు పూర్తి మౌలిక సదుపాయాల కల్పనను విస్మరించారని పేర్కొన్నారు. క్రైస్తవ స్మశాన వాటికను గతంలో తమ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చేశామని, ఇప్పుడు మళ్ళీ తామే అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు పరమేష్, మాణిక్యమ్మ, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సందడి వీర ప్రతాప్ రెడ్డి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



చింతకొమ్మదిన్నె, నవంబర్ 29, (వుదయం ప్రతినిధి) చింతకొమ్మదిన్నె మండలం, నరసన్న గారి పల్లి గ్రామానికి చెందిన సందడి వీర ప్రతాప్ రెడ్డి (58 సంవత్సరాలు) మరణించడం తో ఆయన భార్య రత్నకుమారి, కుమారుడు జనార్దన్ రెడ్డి,కోడలు రామసాయి అఖిల,కూతురు మీనాక్షి,అల్లుడు శివశంకర్ రెడ్డి, మనవరాలు వర్ణిక లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహ సేవాసమితి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం జరిగింది. టెక్నీషియన్ ప్రశాంత్, ఎల్ వి ప్రసాద్ నేత్రాలయం మేనేజర్ రెడ్డిబాబు లు మృతుని స్వగృహం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసిపోయే నేత్రాలు దానం చేయదలచుకున్న వారు 9966509364 లేదా 9885339306 లకు సమాచారం ఇచ్చి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కర్యానికి ప్రతి కుటుంబం ముందుకు రావాలన్నారు.



## కేసులు పరిష్కారమయ్యే వరకు రైతులు ఓపిక పట్టాలి

మొదటి పేజీ తరువాత..

కోర్టులో కేసులు వేసిన వారితో మంత్రి నారాయణ మాట్లాడారు. కొందరు రైతులు కేసులు వెనక్కి తీసుకున్నారు. ప్లాట్ల కేటాయింపు విషయంలో కొందరికి సమస్యలు వచ్చాయి. కేసులు పరిష్కారమయ్యే వరకు రైతులు ఓపిక పట్టాలి. రైతుల హెల్త్ కార్డుల్లో మార్పులు, చేర్పులు అవకాశం కల్పిస్తాం. నెల రోజుల్లో హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించాం. వెంకటపాలెంలో హైటెన్షన్ లైన్ల భూ సేకరణ సమస్య ఉంది. పూలింగ్ కంటే ముందే తీసుకున్న భూమిని ఇప్పుడు పూలింగ్‌లో కలపాలని రైతులు కోరుతున్నారు. దీనిపై సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నాం. గ్రామ కంఠాలు, జరీబు భూముల సమస్యపై క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తాం. నిబంధనలు ఉల్లంఘించి గ్రామకంఠాలు పొందిన వారి నుంచి భూములు వెనక్కి తీసుకుంటాం. కలెక్టర్, ఉన్నతాధికారులు దీనిపై కార్యాచరణ రూపొందించారు. లంక భూములు, అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాంశ'' అని పెమ్మసాని తెలిపారు. రాజధానిలో రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. సమస్యలు తమ దృష్టికి రాగానే అధికారులకు ఆదేశాలిస్తున్నట్లు చెప్పారు. గ్రామకంఠాల్లో అన్యాయం జరిగినట్లు కొందరు చెబుతున్నారని.. ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అసైన్డ్ భూములపై అధ్యయనానికి రెవెన్యూ మంత్రి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసినట్లు చెప్పిన ఆయన.. తాను కూడా అందులో సభ్యుడిగా ఉన్నట్లు తెలిపారు. రాజధాని గ్రామాల్లో రోడ్ల కోసం ఇళ్లు, స్థలాలు తొలగిస్తే యజమానులకు సీఆర్‌డీఏ తరఫున టీడీఆర్ బాండ్లు జారీ చేస్తామన్నారు.

## కువైట్‌లో గుండెపోటుతో వైఎస్సార్ కడప జిల్లా వాసి మృతి

వుదయం, పోరుమామిళ్ల



వైఎస్సార్ కడప జిల్లా వాసి కువైట్‌లో గుండెపోటుతో మృతి చెందారు. పోరుమామిళ్ల మండలం పెద్ద ఎర్రసాల గ్రామానికి చెందిన సూరే సుబ్బయ్య (40) ఉపాధి నిమిత్తం కువైట్‌కు వెళ్లాడు. శుక్రవారం రాత్రి గుండెపోటుతో అతడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుబ్బయ్య 2017లో ఎంబీఏ పూర్తి చేసి ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్లాడు. ఓ ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ విధులు నిర్వహిస్తున్నారు. మృతుడి భార్య కోమల బీటెక్ చేసి అదే ప్రాంతంలో అకౌంట్ సెక్షన్‌లో పనిచేస్తున్నారు. మృతుడి తమ్ముడు ప్రసాద్ కూడా అక్కడే ఉపాధి పనులు చేసుకుంటూ వీరితో పాటు ఉంటున్నాడు. సుబ్బయ్య మృతి వార్తతో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు కుటుంబసభ్యులు చెప్పారు. ఇందుకోసం కువైట్‌లోని ఏపీఎన్ఆర్టీఎ వ్యవస్థాపకులు కోన వెంకట్ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు

## గంటకు 7కి.మీ వేగంతో కదులుతున్న దిత్వా తుపాను

వుదయం, విశాఖపట్నం



దిత్వా తుపాను నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక తీరాన్ని ఆనుకొని కొనసాగుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 300 కి.మీ, చెన్నైకి 400 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటలుగా 7 కి.మీ వేగంతో కదులుతోంది. ఆదివారం తెల్లవారుజామున తీవ్రవాయుగుండంగా తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఇవాళ చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల ప్రతిస్పందన సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మంగళవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పుష్కరాలకు ముందే అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాత..

అవసరమైన నిధులు పొందేందుకు కృషి చేస్తామని తెలిపారు. భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో, ఘాట్ల అభివృద్ధి, రద్దీ నిర్వహణ, తాత్కాలిక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తామని స్పష్టం చేశారు. విభాగాల వారీగా ప్రతిపాదనలు, అంచనా ఖర్చులు, ఫేజ్–1 / ఫేజ్–2 అమలు ప్రణాళికలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా ట్రాఫిక్ మేనేజ్మెంట్ పార్కింగ్ వ్యవస్థ ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులు సూచనలు అనుసరించి ఘాట్‌ల అభివృద్ధి, మురుగునీటి పారుదల, శానిటేషన్ సిబ్బంది బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు – శానిటేషన్ సిబ్బందికి గౌరవభత్యం ఇవ్వాలని, మురుగునీటి పారుదల



వ్యవస్థను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. నిధులు కేటాయింపు పై 2026-27 రాష్ట్ర కేంద్ర బడ్జెట్ లో తగిన నిధులు ప్రతిపాదనకు మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ద్వారా చొరవ చూపాలని పేర్కొన్నారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మీడియాతో మాట్లాడుతూ... పుష్కరాల ఏర్పాట్లను అత్యంత ఉన్నత స్థాయిలో నిర్వహించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి సమన్వయం చేసుకుంటున్నారని తెలిపారు. అధికారులకు రోడ్డు రవాణా, రైలు సేవలు, పారిశుధ్యం, నీటి నాణ్యత, రద్దీ నియంత్రణ, పర్యాటక సదుపాయాల , రవాణా సదుపాయాలు, దేవాలయాలు అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, వంటి అంశాల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తగిన నిధులు విడుదల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి తెలియ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డి ఆర్వో టి సీతారామ మూర్తి, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, ఆర్డీవో లు రాణి సుస్మిత, ఆర్ కృష్ణ నాయక్, జిల్లా అధికారులు కె గోపీనాథ్, ఎస్వివి రెడ్డి, వి శాంతామణి, కె బాలకృష్ణ, టి తిలక్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీకే, సిద్ధరామయ్య బ్రేక్‌ఫాస్ట్

- గందరగోళానికి తెర
- రేపటినుంచి ఎలాంటి గందరగోళం ఉండదు
- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

వుదయం, బెంగళూరు



కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంత కాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు.

### కలిసి పనిచేస్తాం: డీకే శివకుమార్

కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు.

### కుర్చీ సమరం వేళ.. సిద్ధూ, డీకే బ్రేక్‌ఫాస్ట్ మీట్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

## పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో దీక్షా దివస్‌లో చెప్పాలి

- బిఆర్ఎస్ డ్రామాలను ప్రజలు విశ్వసించరు: మంత్రి సీతక్క

వుదయం, హైదరాబాద్

బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ చేసేవాళ్లని.. అధికారం పోయిన తర్వాత ఇప్పుడు పది రోజుల పాటు దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. ప్రజలకు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో ఈ దీక్షా దివస్‌లో చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందన్నారు. ఈ విజయాలను ప్రజలకు వివరించేందుకు తాము 10 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. వీటిని అడ్డుకునే కుట్రతోనే దీక్షా దివస్ పేరుతో బిఆర్ఎస్ నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ''తెలంగాణ వచ్చాక పందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమే. ఆ పార్టీ దగ్గర అధికారం మాత్రమే లేదు. కోట్లాది రూపాయలు ఉన్నాయి. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటాం.. లేకపోతే బయటకే రావొద్దని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీక్షా దివస్ పేరుతో BRS చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరు'' అని మంత్రి అన్నారు. కోవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో ఆమెపై అప్పటి ప్రభుత్వం కేసు నమోదు చేసింది. కేసు విచారణలో భాగంగా నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరయ్యారు.

## తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్

- మాజీ మంత్రి హరీశ్‌రావు
- తెలంగాణ వచ్చుడో-కేసీఆర్ సచ్చుడో' నినాదంతో ఉద్యమం చేపట్టాం
- దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది

వుదయం, హైదరాబాద్

కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష తెలంగాణ ఉద్యమగతిని మలుపుతిప్పిందని ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నాటి ఆమరణ దీక్ష తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందన్నారు. '' 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టారు. 'తెలంగాణ వచ్చుడో -కేసీఆర్ సచ్చుడో' నినాదంతో ఉద్యమం చేపట్టారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేశారు. రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసేందుకూ సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్'' 'నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రం లేదు. దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది. తప్ప పాలకుల దయా దాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యం'' అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు తన గుండెలో పదిలంగా ఉన్నాయంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## వేలం పాటలో సర్పంచులు వార్డు మెంబర్లు దొరుకును

- పంచాయతీ ఎన్నికలు వీడి ఏకగ్రీవం పేరిట కొత్తరకం వ్యాపార దోపిడి
- మళ్ళీ మొదలయిన రాచరిక రెడ్డి నాటి సంస్కృతి
- ఎక్కువ శాతం సీడ్ ఆర్గనైజర్లే పోటీ ధారులు
- యువత రాజకీయ పునాదులు కూలినట్లే
- ఎటూ తోచక దిక్కులు చూస్తున్న ఓటర్లు
- ఓటు హక్కుని తొక్కేస్తున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

గద్వాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోగ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో పలు గ్రామాల సర్పంచ్ పదవులకు వేలం వేసి బజార్లో సరుకులు అమ్మినట్లు అమ్ముతున్నా ఏ అధికారికి చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదు. ఎక్కువ శాతం గ్రామాలల్లో సీడ్ ఆర్గనైజర్లు,సబ్ ఆర్గనైజర్లు,భూస్వాములు,పెత్తందార్లు ఏకగ్రీవం పేరిట ఎన్నికల వ్యవస్థను ఖూనీ చేస్తున్నారు ఒకప్పుడు ఎన్నికలంటే ఊరికి మంచి చేసి అందరికీ అందుబాటులో ఉండి వ్యక్తిత్వమున్న పెద్ద మనిషిని ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజలను తమ కుటుంబములో ఒకరిగా చూసే సమానత్వము గల వ్యక్తిని ఏకగ్రీవంగా పదిమంది గ్రామ పెద్దల సమక్షములో నిస్వార్థంగా ఎన్నుకునే వారని ప్రస్తుత మున్న నడవడికలో ఏకగ్రీవమనే పదానికే మచ్చతెచ్చే విధంగా ఎన్నికలు జరుగుతు న్నాయని ఏకగ్రీవాల పేరిట ప్రజాస్వామ్య వ్యవస్థ మంటకలుస్తుందని, రాజకీయం చెయ్యాలంటే ఒక కల్ప వృక్షము ఉంటే తప్ప రాజకీయం చెయ్యలేమని సామాన్య ప్రజలకు సాధ్యం కాదని కొందరు చిన్నపాటి నాయకులు అంటున్నారు. ఏ గ్రామానికి వెళ్లినా కనీస మౌలిక వసతులకు నిధులు కేటాయించకుండా గుడి, మసీదు, చర్చిల పేరిట లక్షల్లో వెలము పాట వేసి తమ పదవులను దక్కించుకుంటున్నారని అంటున్నారు.పిల్లల చదువుల అభివృద్ధి కై పాఠశాలలు , గ్రంథాలయాలు, ఆసుపత్రి, వీధి లైట్లు వీటి గురించి ఆలోచించే నాయకులు ఎవ్వరూ లేరు. కేవలం అయిదు సంవత్సరాలలో ఎంత సంపాదిస్తాము అన్న ముందు ఆలోచన తప్ప వేరొక ఆలోచన లేక ఏకగ్రీవమే శరణ్యమని గ్రామాల గుత్తాధిపత్యంతో మా లక్ష్యమన్న వ్యవహార శైలిలో వేలంపాటలో లక్షలు, కోట్లు పెట్టి కొంటున్నట్లున్నట్లు ప్రజలు భావిస్తారు.

## వరల్డ్ రికార్డుల డ్రోన్ షో

వుదయం, హైదరాబాద్

భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 9న జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ముగింపు సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పేలా డ్రోన్ షోను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఒకేసారి మూడు వేల డ్రోన్లతో ఆకాశంలో.. తెలంగాణ రైజింగ్, కమ్, జాయిన్ ద రైజ్ అనే అక్షరాల సమాహారం ఆవిష్కరించేలా డ్రోన్ షో నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు డ్రోన్లతో ఆకాశంలో అత్యంత పొడవైన వాక్యాన్ని ప్రదర్శించిన రికార్డు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అబుదాబీ పేరిట ఉంది. 2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 2,131 డ్రోన్లతో హ్యాపీ న్యూ ఇయర్ అనే వాక్యాన్ని ప్రదర్శించి ఈ రికార్డును అందుకుంది. అంతకు మించిన సంఖ్యలో డ్రోన్లను ఉపయోగించి గ్లోబల్ సమ్మిట్ ముగింపు వేడుకల్లో అద్భుతమైన డ్రోన్ షో నిర్వహించనుంది. డ్రోన్ షోతో తెలంగాణ రైజింగ్ నినాదాన్ని గగనతలంలో ప్రదర్శించి ప్రపంచ రికార్డు అధిగమించేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది.

# ఉమ్మడి రాష్ట్రంలో తాగు సాగు కరెంటుకు ఇబ్బంది ఉండేవి

- కెసిఆర్ నాయకత్వంలో అనేక మార్పులు వచ్చాయి
- దీక్ష దివాస్ లో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ నవంబర్ 29 (వుదయం ప్రతినిధి)



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాగు, సాగు నీటితో పాటు కరెంటు కష్టాలు తీవ్రంగా ఉండేవనీ,తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో అనేక మార్పులు వచ్చాయనీబిఆర్ఎస్ మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి లు అన్నారు.నవంబర్ 29 దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా ఆర్ అండ్ బీ అతిథి గృహం లో అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళ్లు అర్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ మంత్రులు మాట్లాడుతూ మాజీ సీఎం కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష తో తెలంగాణలో స్వరాష్ట్రం కావాలని డిమాండ్ పెరిగిందనీ పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యమాన్ని అనగ తొక్కాలని బయపెట్టిన..బెదిరించిన కెసిఆర్ వెంట ఉండి ఉద్యమంలో పాల్గొన్నామనీ ఆయన అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో గ్రామాలలో వలసలు ఎక్కువ ఉండేవనీ,ఇక్కడినుండి ముంబయికి ప్రత్యేక బస్సులు ఉండేవనీ,తెలంగాణ వచ్చిన తరువాత అన్ని రకాలుగా అభివృద్ధిలో అనేక మార్పులు వచ్చాయన్నారు.నాడు రాష్ట్రం కోసం పదవులకు రాజీనామా లతో పాటు ప్రాణాలు కూడా కెసిఆర్ లెక్క చేయలేదనీ గుర్తు చేశారు.నాడు14 ఎఫ్ పేరుతో హైదరాబాద్ ఫ్రీ జోన్ చేయడం తో అసలు ఉద్యమం ప్రారంభం అయిందనీ, కేసీఆర్ సిద్దిపేట సభలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారనీ చెప్పారు.తెలంగాణ సాధన అనంతరం కెసిఆర్ నేతృత్వం లో అన్ని రంగాల్లో తెలంగాణ ను ముందుకు తీసుకువెళ్ళామనీ అన్నారు.కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందనీ ఎద్దేవా చేశారు.రానున్న రోజుల్లో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని కెసిఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని మాట్లాడారు.అనంతరంస్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలనీ,ఉద్యమం నుంచి పార్టీలో ఉన్న నాయకులు,కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటామనీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు ఆల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి, వాల్య నాయక్, ఇంతియాజ్ ఇసాక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కేసి నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజు, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య, సీనియర్ నాయకులు ప్రణీల్ చందర్, నరేందర్, బాలరాజ్ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను అడ్డుకోండి

వుదయం, హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకోవాలని పలు కార్మిక సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. ఈ మేరకు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శనివారం హైదరాబాద్ లో ఆయా సంఘాల నేతలు కలిసి వినతిపత్రం సమర్పించారు. లేబర్ కోడ్‌లను తెలంగాణలో అమలు చేయబోమంటూ రాష్ట్ర శాసనసభలో తీర్మానించి, కేంద్రానికి పంపాలంటూ వారు ఈ సందర్భంగా మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## డిసెంబర్ 21 కి కురుమల దసరా, దీపావళి సమ్మేళనం వాయిదా

తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం

వుదయం, గోషామహల్

గ్రామ పంచాయితీ ఎన్నికల వలన ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఆదివారం నిర్వహించాల్సిన కురుమల దసరా, దీపావళి సమ్మేళనాన్ని డిసెంబర్ 21వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం పేర్కొన్నారు. ముషీరాబాద్ వంతెన వద్ద గల కురుమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర నాయకులతో కలిసి మాట్లాడుతూ మొదట 30వ తేదీన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసరాలలో కురుమల దసరా, దీపావళి సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐతే గ్రామ పంచాయితీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో దసరా, దీపావళి సమ్మేళనం నిర్వహించరాదని అక్కడి జిల్లా కలెక్టర్తో డీసీపీతో మాట్లాడగా ఎన్నికల కోడ్‌ఉన్నందున ఎన్నికలు నిర్వహించరాదన్నట్లు తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని సమ్మేళనం కార్యక్రమాన్ని డిసెంబర్ 21వ తేదీన ముందుగా అనుకున్న ప్రకారం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసరాలలో నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, కట్ట మల్లేషం, కొలుపుల నరసింహ, రెక్కాల కొండల్ రాజు, చిట్టెం శైలేందర్, డాక్టర్ ప్రేమ్ రాజ్, చెన్న శ్యాంరావు, చిందం మధుసూదన్, కె సదానందం, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాసిక్యూషన్ కమిటీ సమావేశంలో ప్రజా పక్ష న్యాయవాదులకు సన్మానం

గద్వాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రాసి క్యూషన్ కమిటీ సమావేశంలో కేసులలో (కన్విక్షన్ రేటును) శిక్షా శాతం పెంచి, (అక్విటల్ రేటును) విముక్తి శాతంను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో చేపట్టిన చర్యలు విస్తృతంగా సమీక్షించడమైంది ఈ సందర్భంగా హైకోర్టు జిల్లా కోర్టుల్లో డ్యూటీలు నిర్వర్తిస్తూ కేసుల పురోగతికి మద్ద తుగా నిలుస్తున్న ఎస్సైలు చంద్రశేఖర్ జిక్కి బాబులను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు ఇటీవలి పక్షం రోజుల క్రితం జిల్లాలో రెండు పోక్సో కేసుల్లో స్పెషల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు వారు నిందితులకు వరుసగా కఠిన శిక్షలు విధించడం గద్వాల పోలీసుల నిష్ఠ, నిబద్ధతను మరింత స్పష్టంగా ప్రతిబింబింపచేసింది కఠిన శిక్షలు విధించిన రెండు కేసులు 1. కోదండాపూర్ పోలీస్ స్టేషన్ కేసు పోక్సో నిందితుడికి 35 ఏళ్ల జైలు శిక్ష రూ 50,000 జరిమానా బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం. 2. శాంతినగర్ పోలీస్ స్టేషన్ కేసు పోక్సో నిందితుడికి 25 ఏళ్ల జైలు శిక్ష రూ.40,000 జరిమానా ఈ రెండు కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా దృఢంగా వ్యవ హరించిన ఇన్వెస్టిగేషన్ బృందం అప్పటి డి.ఎస్పీ యాదగిరి, ప్రస్తుత డి.ఎస్పీ మొగిలయ్య, ఎస్ఐ మురళి నాగశేఖర్ రెడ్డి లను సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసిన అదనపు ప్రజా పక్ష న్యాయవాదులు శ్రీనివాస్ విజయకుమార్, కోర్టు డ్యూటీ అధికారులు ఎస్సై జిక్కిబాబు ఏ.ఎస్సై ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా కానిస్టేబుల్ ప్రదీప్ సేవలను జిల్లా ఎస్పీ ప్రశంసించి సన్మానించారు ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె.శంకర్, డి.ఎస్పీ మొగి లయ్య, ప్రజాపక్ష న్యాయవాదులు వినోదాచారి త్రిపాఠి విజయ్ కుమార్, అలంపూర్, గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు కోదండాపూర్ ఎస్ఐ, డిసిఆర్బి& ఐ.టి సెల్ ఎస్సై, కోర్టు డ్యూటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా దివ్యాంగుల ఆటల పోటీలు నారాయణపేట నవంబర్ 29 (వుదయం ప్రతినిధి)అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లా మహిళా,శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు,ట్రాన్స్ జెండర్ల సాధికారత సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల క్రీడా పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూదివ్యాంగులకు ఉల్లాసం, ఆత్మస్థైర్యం కల్పించడం కోసమే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని. దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా స్థాయిలో నైపుణ్యం చూపాలని ఆకాంక్షించారు. జిల్లాలో ప్రతిభ చూపిన వారిని హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జిల్లా తరఫున పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.